
289




సర్వవిషయములను చర్చించు సచిత్రాంధ్ర మాసపత్రిక

OFFICE OF THE REGISTRAR ...
14 OCT 1933



సంపాదకుడు, ప్రకాశకుడు: ఆండ్ర శేషగిరిరావు బి. ఏ.

సంపుటము : ౨. — సెప్టెంబరు, ౧౯౩౩. — సంచిక : ౧.

ఆంధ్రభూమి ముద్రణాలయము—వేపేరి, మదరాసు.

ఆంధ్రులచే స్థాపింపబడిన

# ది డెక్కన్ అస్యూరెన్సు కంపెనీ

(లిమిటెడ్)

ను ప్రోత్సాహించుడు.

స్వల్ప ప్రీమియములు ! నవీన పద్ధతులు !

**ప్రత్యేక సౌకర్యములు**

1. స్త్రీపురుషులకు సమానమైన ప్రీమియము రేట్లు.
2. రు 250, రు 500, రు 750 లకు కూడ పత్రాలు జారీచేయబడును.
3. ఆటోమాటిక్ నాన్‌ఫార్ఫీచరు.
4. [illegible] [illegible] [illegible] ఇయ్యబడును.
5. అంగవైకల్యపరిహారము.
6. [illegible] [illegible] [illegible] కార్యములు.
7. ఆకస్మికమరణములకు రెట్టింపుభీమా మొత్తం.
8. ప్రత్యేక భవిష్యనిధి పద్ధతులు.
9. రు 10,000లకు మించిన భీమాలకు [illegible].
10. [illegible] భీమాలకు ప్రత్యేక [illegible].
11. [illegible] [illegible] [illegible] [illegible] పద్ధతిలో [illegible].

ఉత్తరప్రత్యుత్తరములు తెలుగుననుకూడ జరుపబడును.

ప్రతి పట్టణమునందు పలుకుబడికలిగిన ఏజంట్లు కావలెను.

ధారాళమైన కమీషను రేట్లు.

హెడ్డాఫీసు : **బెజవాడ.**

బ్రాంచీలు. మదరాసు, బెంగుళూరు, హైదరాబాదు (డెక్కన్).

OFFICE OF ... 14 OCT 1933



## నిద్రాహీనత

మనుజునకు నిద్రాహీనత దేహమునో దౌర్బల్యమువల్లను సంభవించును. మనుజునకు సహజముగ నుండవలసిననిద్ర లేకపోయినచో మలబద్ధము, అజీర్తి, తలనొప్పి, ఆకలి మందము, మెదడుక్షీణత యేర్పడి కండ్లు గుంటలు పడి బహునిస్సత్తువగ నుండును.

జీవామృతము వీర్యవృద్ధిని, కండపుష్టిని, జవసత్వములను పెంపొందించుచు శ్రేష్టమైన మనుజ దేహములకు అమూల్యమైనది. దీని సేవనమువల్లను దౌర్బల్యహేతువగు సమస్తవిధ జాడ్యములును అరికట్టబడి సంపూర్ణ ఆరోగ్యస్థితి లభించును. స్త్రీ పురుషులెల్లరు సేవింపతగిన ఉత్తమ బలవర్థకౌషధము.

## జీవామృతము

(పూర్ణారోగ్యప్రదాయిని)

పెద్దసీసా రు 3-4-0. చిన్నసీసా రు. 1-12-0.

ఎల్ల ఔషధవిక్రేతలయొద్దను దొరకును, లేక

**ఆయుర్వేదాశ్రమము.**

151, గోవిందప్పనాయకవీధి, తపాలుపెట్టె 287,
మదరాసు.

---

ఉత్తరజిల్లాలకు,
నిజాంరాజ్యమునకు డిస్ట్రిబ్యూటరు :—
ఇవటూరి కామేశ్వరరావుగారు, బెజవాడ.

# T.T

అనేక బంగారు పతకముల పొందినదియు, వేన వేలు యోగ్యతాపత్రముల పొందిన

## టి టి మార్కు
## దశావతారం మార్కు

మిక్స్ ఇంగువను వుపయోగించి ఆరోగ్యము పొందుడు. సువాసన, రుచి, ఘాటునకు చాలపేరొందినది. కొనునపుడు పై ట్రేడుమార్కుల గమనింపుడు.

**రాపిడ్ జాంషెడ్ సన్సు అండ్ కంపెని.**

222, గోవిందప్పనాయకవీధి, మదరాసు.

# ఆంధ్రభూమి

సచిత్రాంధ్రమాసపత్రిక.

ప్రతిమాసమున ౨౫-వ తేదిని ప్రచురింపబడును.

## చందా వివరము.

| | |
|---|---|
| సంవత్సరమునకు | రు. 3-౦-౦. |
| అర్థసంవత్సరమునకు | రు. ౧-౮-౦. |
| నాలుగు మాసములకు | రు. ౧-౦-౦. |
| విడిసంచిక | రు. ౦-౪-౦. |

# ఆర్షరసాయనశాల, ముక్త్యాల

## సువర్ణసుందరరసము

—: సర్వ సవా మేహములకు సంజీవివంటిది :—

ఎటువంటి సవామేహములనైన కుదుర్చును. ఇంజక్షనులు అవసరము లేదు. అనేకులు వాడి మెచ్చియున్నారు. 60 ఏండ్లు వైద్యమున అనుభవము గల కీ. శే. వేటూరి సుందరశాస్త్రి గారిచే కనిపెట్టబడినది. వాడువిధము మందుతో పంపబడును.

వెల: 50 మాత్రలు: రు. 5-0-0.

## అభ్రక భస్మము

—: అమృతము వంటిది :—

బహుమూత్రమును, క్షయను, దగ్గును పోగొట్టి వీర్యవృద్ధిని గలిగించును. మూత్రమునందుండు చక్కెరను మాయము చేయును. ప్రశస్తమైన రసాయనము.

వెల: తులము 1 కి: రు. 5-0-0.

REGD. TRADE MARK

REGISTERED LG TRADEMARK

కృష్ణా పుష్కర స్వదేశీ ఎగ్జిబిషనులో మాకుమాత్రమే సువర్ణపతకము
సరుకుమంచికిగాను బహుమానముగా యివ్వబడినది.

50 సంవత్సరములనుండి

భారతదేశమునందంతటను ఉపయోగింపబడి ప్రసిద్ధిగాంచిన మేలురకపు

## రోలు కృష్ణమార్కు, ఎల్ జి మార్కు

ఇంగువనే వాడుటకు నిశ్చయించుకొనుడు. ఇది సువాసనకు, రుచికి, ఘాటునకు గొప్పపేరు సంపాదించినది. ఇంగువ కొనునపుడు మీరు ఈపటమునందు చూపబడిన ట్రేడుమార్కును గుర్తించి తీసిన మోసముండదు.

రోలుకృష్ణుడు మార్కు రతి 1-కి వెల రూ. 1-10-0
,, 1 శేరు టిన్ డబ్బా రు. 1-0-0
L. G. (ఎల్. జి.) మార్కు రతి 1-కి వెల రూ. 1-14-0

మదరాసు విలాసము :—

## లాల్జీ గోధు అండు కంపెని

నెంబరు, 8, పెరుమాళ్ మొదలి వీధి, సౌకారుపేట, మదరాసు.

హెడ్ ఆఫీసు :—బొంబాయి, 3.

శానిటరీ ఇన్‌స్టలేషన్సునందును,
చలువరాతి పెంకులు నేలమీాద పఱచుటయందును,
మేము ప్రత్యేకానుభవమును గలిగియున్నాము.
ధరలు మొదలగునవి మిక్కిలిసరసము :
ఎస్టిమేట్లు ఉచితముగా తయారుచేసి పంపబడును.

## లక్ష్మీరతన్స లిమిటెడ్

**316,** తంబుచెట్టివీధి.

మదరాసు.

ఆంధ్రభూమియందు

ప్రప్రథమమున స్థాపింపబడిన

# ఆంధ్ర ఇన్సూరెన్సు కంపెనీ

(లిమిటెడ్)

లోనే ఎల్లరును భీమా చేయుండి.

కొలది సంవత్సరములలోనే అత్యద్భుతమగు అభివృద్ధిగాంచి ఆంధ్రుల వ్యాపార నైపుణ్యమును చాటుచున్న సంస్థ.

1929 సంవత్సరాంతమున జరిగిన మొదటి వాల్యుయేషనులో వేయింటికి సంవత్సరమునకు రూ. 10 లు బోనసు పంచిపెట్టబడెను.

సాలీనా ఆదాయము సుమారు 3 లక్షలు.

| | |
|---|---|
| భీమానిధి | 5 లక్షలు మించినది. |
| పెట్టుబడులు | 6 లక్షలు ,, |
| జారీకాబడిన పట్టాలు | 6 వేలు |
| ఖర్చులు నూటికి | 30 మాత్రమే |

అన్నిచోట్లను మంచికమీషనుపై పలుకుబడిగల ఏజెంట్లు కావలెను.

చీఫ్ ఏజెన్సీలు :

బొంబాయి—పాండ్య గాంధి
హాసిం బిల్డింగు చర్చిగేటువీధి.

కలకత్తా—రాయ్‌అన్డు కంపెనీ
14 హేయరువీధి.

లాహోరు—మెహతా మెహతా కంపెనీ
రామ్‌గలి, రైల్వేరోడ్డు.

హైదరాబాదు—గాదేపల్లి జగన్నాథం
425 డి స్క్వేయరు.

హెడ్డాఫీసు :
బందరు.

ఎఱ్ఱమిల్లి మంగయ్య, బి.ఏ., బి. ఎల్.,
కార్యదర్శి.

# ఆంధ్రభూమి

## నాలగవ సంచికకు ప్రశంసలు

౧

...ప్రతి ఆంధ్రుడును పఠిలింపదగిన పత్రిక...

—ఆదిశైవపత్రిక.

౨

...సుప్రసిద్ధాంధ్రకవులగు మంగిపూడి వేంకటశర్మగారి 'యాంధ్రుడా' యను గీతము తెనుగులయొక్కయు తెనుగుయొక్కయు జిగిబిగువులను జాలువారించుచున్న యాంధ్రవ్యక్తిత్వము తెనుగుకన్నుల తెఱచి జూపి యుద్దీపింపజేయుచున్నది. 'పతిభక్తి' లోగల మానవమానసికపరిణామమును, 'నల్లటిమనిషి' లోని నవనాగరకుల నాలిపోకడలును కన్పింపని గాటుదెబ్బలు. 'అదీఉద్యోగం' అనేకథలో అధికారగర్వం అవసరంలోవుండే దాస్యం చక్కగా బోధపడుతున్నాయి. కవికొండలవారి 'చంద్రాశ్రుతర్ద' కమ్మగావుంది. సింహళద్వీపపు క్షేత్రియ్యాతు మెకంజీసంపుటీ కరణములనుండి సంగ్రహించి ప్రకటించుట చరిత్రపరిశోధకులకు మిగుల లాభదాయకము. ప్రతిసంచికలోను ఇట్టులే స్థానిక చరిత్రలు ప్రకటించుటకు సంపాదకులు ప్రయత్నింతురని నమ్మకము. అట్లు జేయగలిగినచో ప్రాచ్యలిఖితగ్రంథాలయముల కేగలేని పౌరులకు ప్రాచీనగాధలలోని రహస్యములు పంచిపెట్టిన పుణ్యముగట్టుకొనగలరు. వీరిటులే పత్రికాపుత్రికకు నానాటికీ విన్యాణము గూర్తురుగాత!

—ప్రజామిత్ర.

౩

...'పతిభక్తి', 'నల్లటిమనిషి', 'అదీ ఉద్యోగం' తలవేర్లక్రింద వ్రాయబడిన ఆహ్లాదదాయకములగు కథలు..

—ధర్మసాధని.

౪

...మేలైన కాగితములు...చక్కని అచ్చు... ఆంధ్రభూమి శాశ్వతముగ వర్ధిల్లి ఆంధ్రుల ప్రతిభను వ్యక్తపఱచుగాక!...

—దీనబంధు.

౫

ఆంధ్రపత్రికాలోకంలో ఆండ్ర శేషగిరిరావుగారి నెరుగనివారు లేరు. 'గృహలక్ష్మి'ని నడపినవీరు అందరకు ఎఱుకే. ఆంధ్రభూమి నవీనపద్ధతులపై కేవలం ఆంధ్రాభ్యుదయము ఆదర్శముగా పెట్టుకొని నడపబడుతుంది. సర్వతోముఖమగు ఆంధ్రాభివృద్ధికి తోడ్పడుటకు యిది చేయుసేవ అనన్యము. ఇందులోని కథలు, పద్యములు, వ్యాసములు అన్నియు మనోహరములు, విజ్ఞానాభివృద్ధికి అనువగు విషయము లనేకములిందున్నవి. ఆంధ్రవ్యక్తిత్వపోషణకు, స్థిరకరణకు కావలసిన ప్రచారము జరుగక యింతవఱకునాపోవుచున్న ఆంధ్రులకు యిట్టి పత్రికలు నిజముగా ఉత్సాహకరములనుటకు సందేహములేదు. ఆండ్ర శేషగిరిరావుగారు వారి సహజచాతుర్యముతో యీ పత్రిక నడపుచున్నారని చూచి ఆనందించని ఆంధ్రహృదయం ఉండదు. పత్రిక దినదినాభివృద్ధిఅయి, ఆంధ్రాభ్యుదయమునకు అనేకవిధములతోడ్పడునని మేము విశ్వసించుచున్నాము.

—భారతీపత్రిక.

౬

...నానాటికి పత్రిక వృద్ధిచెందుతున్నది. సంతోషముగా నున్నది...

—యం. వి. యస్. శర్మ.

౭

ఆరాధనీయమైన ఆంధ్రావనికి అంకితమొనర్పబడి, మధురవిలసిత కుసుమముల నలవరించుచు పాటుబడుచున్న 'ఆంధ్రభూమి'... —అడ్డేపల్లి హరిశ్చంద్రుడు.


...మీ నాల్గవ సంచిక కడుముచ్చటగ నున్నది. చక్కని ఆర్టిస్టును సంపాదించుకొనినందులకు మిమ్మభినందించుచున్నాను...

—గూడపల్లి రామబ్రహ్మంచౌదరి.

౮

పత్రిక చాలాముచ్చటగావుంది. ప్రస్తుత ప్రపంచానికేది అవసరమో విశేషించి మన ఆంధ్రభూమికేది యత్యావశ్యకమో దాన్ని తెలియజేయడంలో మీ 'ఆంధ్రభూమి' చాలా పాటుపడుతోంది. మీరు 'భీమా'కో సంగూడా ప్రత్యేకస్థానం కలుగజేసినందులకు అనేక ధన్యవాదాలు. ప్రస్తుత ప్రపంచార్థిక స్థితినిబట్టి అది యెంతో అవసరం. ఈ విషయములకు తెలుగులో ఇంతవఱకు ఏమాసపత్రికా స్థానాన్ని ప్రత్యేకించలేదు. కాని అట్టి మహత్కార్యమును మీరు తలపెట్టినదానికి చాల సంతోషము.

—వంగల సుబ్రహ్మణ్యశర్మ.



## ఆంధ్రభూమి ఏజెంట్లు

బెజవాడ:

పురాణం కుమారరాఘవశాస్త్రిగారు.

నిడదవోలు:

నడింపల్లి సూర్యనారాయణగారు.

మచిలీపట్టణము:

పి. జగన్నాథముగారు.

గుంటూరు:

చల్లా రామనాథశాస్త్రిగారు.

విశాఖపట్టణము:

ఆర్. రామచంద్రుడుగారు.

రంగూను:

వి. భగవతిశాస్త్రిగారు.

కాకినాడ:

మున్న బాలకృష్ణారావుగారు.

## తెనాలిలో

శ్రీయుత కొమ్మూరి కాశీవిశ్వనాథముగారిని (సోల్ రిప్రజెంటేటివ్ అఫ్ న్యూస్), మా 'ఆంధ్రభూమి' పత్రికకు ఏజెంట్లుగ నియమించియున్నాము. కావున తెనాలి ప్రాంతపు ఆంధ్రమహాశయులు ఈ పత్రిక విడిసంచికను వారికడ వెలకు తీయనగునని మనవిచేయుచున్నాము.

ఇట్లు, మేనేజరు.



# పి. కోదండరాంపిళ్లై

(లేటు పి. యస్. పొన్నుస్వామిపిళ్లైవారి కుమారులు)

1854-వ సంవత్సరమున స్థాపితము.

ఉత్తమతరగతి కర్రసామగ్రుల నిర్మాతలు

(పి. యస్. పొన్నుసామిపిళ్లై భవనములు)

మీ భవనమును అలంకరించుటకును, దానిని ఆకర్షణీయముగ చేయుటకును కర్రసామగ్రులు కావలయును. త్వరగా చేసియిత్తుము. నమ్మకమైన పనితనము.


కర్రసామగ్రులను కొనుటకు పూర్వము మాతో సంప్రదింపుడు. పురాతనమైన, ప్రఖ్యాతిగల కంపెనీ.

39-44, ఎస్ప్లనేడ్ వెస్టు; బత్తాలంగడి వీధి, మద్రాసు.

# కావలెను

'ఆంధ్రభూమి' విడికాపీలు అమ్ముటకును, చందాదారులను చేర్చుటకును, ప్రకటనలు కాన్వాసు చేయుటకును ఆంధ్రదేశమునందలి అన్నిప్రధానపట్టణములందును ఏజెంట్లు కావలెను. పనిచేయు కుతూహలముగలవారు మాతో ఉత్తరప్రత్యుత్తరములు జరుపుకోగెదరు.

ఇట్లు, మేనేజరు.



పత్రికలారా!

ప్రకటనకర్తలారా!

లైనుబ్లాకులు;

హాఫ్‌టోను బ్లాకులు;

డెమ్మీ, రాయలు

సైజులలో పోస్టరు

బ్లాకులు;

చవకగాను

అందముగాను

త్వరగాను

చేసిఈయబడును.

దిక్లిక్ అండ్ కో.

280, చైనాబజారు

రోడ్, మదరాసు.

## శ్రీ దత్తాత్రేయ అజీర్ణమాత్రలు.

"రిజిష్టర్డు"

మలబద్ధకము హరించి విరేచనము కగును.




సూర్యోదయమునకు పూర్వము మంచినీటితో పెద్దమాత్రలు పెద్దవారును, చిన్నమాత్రలు చిన్నవారును ఎన్నిపుచ్చుకొనిన అన్నిసారులు సుఖముగా విరేచనములగుటయేగాక అజీర్ణము, కడుపునొప్పి, నులిపురుగులు, అరుచి, పులిత్రేపులు, మలబద్ధకము సామాన్యజ్వరము, కడుపుబ్బరము తప్పక హరింపజేయును. పత్యంలేదు.

200 మాత్రలుగల సీసా 0-4-0.

శ్రీ దత్తాత్రేయ అజీర్ణమాత్రల ఫార్మసీ

మంగళగిరి.

## గంధర్వకళ

రక్తపుష్టి, వీర్యవృద్ధి, నరములకుబిగి కలిగించు తయ్యాని లేహము. అనేకులకు మరల మగతనము కలిగించి మెప్పు పొందినది.

పౌను రు. 3—0—0.

గంధర్వఫార్మసీ, రాజమండ్రి.

## శిశుపోషణి

ఇది చిన్నపిల్లలకు కలుగు సమస్తవ్యాధులను బోగొట్టి పిల్లల ఆరోగ్యమును వృద్ధిబొందించును. దీనిని ప్రతినిత్యమును వాడుచుండిన బల్లపెరుగుట, కోరింతదగ్గు, బాలాపస్మారకము, పాలు కక్కుట మొదలగు శిశురవ్యాధులు రాకుండ కాపాడును. మూడుమాసముల వయస్సు మొదలు 5 సంll ముల వయస్సువచ్చువరకు నుపయోగింపవచ్చును. ఉపయోగించువిధానము మందుతో పంపబడును.

వెల: 50 మాత్రల సీసా. అణాలు 4.

ఇంకను ఇప్పటికాలమున ప్రతినిత్యము సేవింపదగిన "కూష్మాండరసాయనము", ద్రాక్షారిష్టము, స్వర్ణాదివటి (టానిక్కు-పిల్సు), హిమసారతైలము (బేదింగ్ అండ్ హైరాయిల్) మొదలగు ఔషధములు మావద్ద సిద్ధముగా నున్నవి.

కలయువారు—

లక్ష్మీనారాయణాకంపెనీ, కాకినాడ.

డ్రగ్గు కెమికల్ స్టోర్సు. వెస్టుకలక్టరేటు, గుంటూరు.

భారతభైషజ్యనిలయము, వేపేరి, మదరాసు, అనివ్రాయవలెను.

## స్వర్ణమాలిని

ఇయ్యది కాసరోగములను, జీర్ణజ్వరములను, విషమజ్వరములను బోగొట్టి మిక్కిలి సుగుణమిచ్చును. క్షయరోగములయందు మిక్కిలి యుత్తమము. వారమురోజులమందు. రు 4-0-0.

### బ్రహ్మీతైలము.

జ్ఞాపకశక్తిని వృద్ధిచేసి మెదడునకు చలువనిచ్చును. ఉన్మాదఅపస్మారములను పోగొట్టును.

6 ఔన్సులువెల 1-0-0

ఇతర ఆయుర్వేదౌషధములన్నియు దొరకును.


భవానీ ఫార్మసి

320, తంబుశెట్టి వీధి, మదరాసు.

లివర్ అండ్ స్ప్లీను (యకృత్ ప్లీహ) స్పెషలిస్టు.

# డాక్టరు జమ్మి వేంకటరమణయ్యగారు

వారి అత్యద్భుత చికిత్సావిధానమును కలకత్తా ప్రాంతములనున్న వారలకును అందు ముఖ్యముగ రాష్ట్రేతరాంధ్రుల సౌకర్యముకొరకును వారి బ్రాంచి నొకదానిని నెలకొల్పబోవుచున్నారు.




హెడ్డాఫీసు:

డాక్టరు జమ్మి వేంకటరమణయ్యగారు

మైలాపూరు: నం 8, శాస్త్రి వీధి: మదరాసు.

# ప్రకటనలు

[ఆంధ్రభూమి యందు ప్రకటించుటకు ఉంచబడిన రేట్లవివరము : ఒకేతూరికి పూర్తిపుట : రు. ౧౨-౦-౦; అరపుటకు: రు. ౭-౦-౦; పావుపుటకు: రు. ౪-౦-౦. ఈప్రకటన చార్జీలు ముందుగా ఈయనక్కఱలేదు. వోచరుకాపీతో పంపబడు బిల్లు అందుకొనిన అనంతరము పంపనగును. అర్థసంవత్సరము అంతకుపైబడిన కాలములకు కంట్రాక్టు తీసికొనినయెడల నూటికి పండ్రెండున్నరవంతున కమీషను ఈయబడును. ప్రత్యేకస్థలముల రేట్లు వలయువారు 'ఆంధ్రభూమి' కార్యాలయమునకు వ్రాయునది.]


| నెం. | ప్రకటించినవారు. | | ప్రకటించినవస్తువు. | | పుట. |
|---|---|---|---|---|---|
| 1. | ది డక్కన్ అన్యూరెన్సుకంపెనీవారు | ... | డక్కన్ అన్యూరెన్సు | కవరుపుట | 1 |
| 2. | ఆయుర్వేదాశ్రమము | ... | జీవామృతము | ... | 2 |
| 3. | రాషిడ్ కేంషెడ్ సన్సు అండ్ కో | ... | టి. టి. మిక్స్చరు | ... | 2 |
| 4. | ఆర్యరసాయనశాల | ... | సువర్ణసుందరరసము, అభ్రకభస్మము | ... | 2 |
| 5. | లాల్‌జి గోధు అండ్ కంపెని | ... | రోలు కృష్ణమార్కు, ఎల్‌జిమార్కుఇంగువ | ... | 3 |
| 6. | లక్ష్మీరతన్సు లిమిటెడ్ | ... | శానిటరీ ఇన్‌స్టలేషన్సు | ... | 3 |
| 7. | శ్రీ యర్రమిల్లి మంగయ్యపంతులుగారు | ... | ఆంధ్ర ఇన్సూరెన్సు | ... | 4 |
| 8. | యమ్. సి. అప్పాసామిచెట్టి అండు కో | ... | ట్రైకలర్ ప్రోసెస్ బ్లాకులు | ... | 6 |
| 9. | పి. కోదండరాం పిళ్లే | ... | ఉత్తమతరగతి కర్రసామగ్రులు | ... | 7 |
| 11. | ది క్లిక్ అండు కో | ... | లైన్, అఫ్‌టోన్, పోస్టరు బ్లాకులు | ... | 7 |
| 10. | శ్రీదత్తాత్రేయ అజీర్ణమాత్రల ఫార్మశీ | ... | దత్తాత్రేయఅజీర్ణమాత్రలు | ... | 8 |
| 12 | గంధర్వ ఫార్మసీ. | ... | గంధర్వకళ | ... | 8 |
| 13. | భారతభైషజ్యనిలయము | ... | శిశుపోషణి | ... | 8 |
| 14. | భవానీ ఫార్మశీ | ... | స్వర్ణమాలిని | ... | 8 |
| 15. | డాక్టరు జమ్మి వేంకటరమణయ్యగారు | ... | శీవర్ అండ్ స్ప్లీన్ స్పెసిఫిక్ | ... | 9 |
| 16. | నరసింహం అండు కో | ... | స్టాండర్డు సిరాలు | ... | 12 |
| 17. | శ్రీయం. కె. శ్రీనివాసన్‌గారు | ... | ది యునైటెడ్ ఇండియాలైఫ్ అన్యూరెన్సు | ... | 12 |
| 18. | రత్నా అండు కో | ... | రత్నా ఫవుంటెన్ పెన్ | ... | 13 |
| 19. | అమృతాంజనము డిపో | ... | అమృతాంజనము | కవరుపుట | 3 |
| 20. | డాక్టరు జమ్మి వేంకటరమణయ్యగారు | ... | శీవర్ అండ్ స్ప్లీన్ స్పెసిఫిక్ | కవరుపుట | 4 |

ఈ సంచికలో పోటీబహుమానము కలదు.

# విషయసూచిక


౧. ఆంధ్రభూమి ... ౧
—స్థానాపతి రుక్మిణమ్మ

౨. వలపు ... ౨
—తాళ్ల కృష్ణమూర్తి

౩. గంగమ్మ ... ౬
—కందుకూరి రామభద్రరావు

౪ బొమ్మలపెళ్లిళ్లు ... ౭
—కొడవటిగంటి కుటుంబరావు

౫ నిట్టూర్పులు. ... ౧౦
—సహదేవ సూర్యప్రకాశరావు

౬. విగతదేహి ... ౧౧
—సామవేదం జానకీరామశర్మ

౭. హాస్తోదకము ... ౧౨
—వేదుల సత్యనారాయణశాస్త్రి
(సాహితీ సమితి)

౮. జినదేవ ... ౨౫
—బొడ్డు బాపిరాజు

౯. గర్భాధానము ... ౨౬
—మొదలి వెంకటసుబ్రహ్మణ్యశర్మ

౧౦. ఒకడు ... ౩౪
—ఇంద్రకంటి హనుమచ్ఛాస్త్రి.

౧౧ సింహళద్వీపం కైఫియ్యతు ... ౩౫

౧౨. ఉమః ... ౩౬
—మంచళ్ల సీతారామయ్య

౧౬. ప్రకృతిగానము .... ౩౭
—పురాణం కుమారరాఘవశాస్త్రి, బి.ఏ.

౧౭. మహమ్మదీయ మహాయుగము: గ్రంథాలయములు .... ౩౮

౧౮. శ్రీ ... ... ... ౪౧
—తురగా వేంకటరామయ్య

౧౯. స్త్రీలు వారిస్థానము ... ౪౩
—వల్లభదాసు రాజగోపాలరావు, బి.ఏ.

౨౦. మంచి తలపులు ... ... ౪౫

౨౧ విడూరములు ... ... ౪౬

౨౨. రాష్ట్రేతరాంధ్రులు .... ౪౭

౨౩. ఇన్సూరెన్సు విధానము .... ౪౮

౨౪. ఆంధ్రుని డైరి .... .... ౫౨

౨౫. సంపాదకీయసమాలోచన .... ౫౪


గతమాసపు పోటీబహుమానములో జయముపొందినవారు.

1. మొదటి బహుమానమును బడసినవారు: శ్రీమతి ప్రభల మీనాక్షమ్మగారు, ఘంటశాల, దివితాలూకా, కృష్ణాజిల్లా.

2. రెండవ బహుమానమును బడసినవారు: శ్రీయుత బి. సుబ్బయ్యగారు, టీచరు బోర్డు హైస్కూలు, పుంగనూరు.

హిందూ దేశమునందంతట ప్రజా మోదమునందినవి.

## స్టాండర్డు సిరాలు




ఆంధ్ర దేశమునందు

అన్ని పట్టణములయందు

ఏజెంట్లు కావలయును.

వివరములకు ఈ ఎడ్రసుకు వ్రాయుడు:

నరసింహాం అండు కో, లిమిటెడ్.

పోస్టుబాక్సు: 24, మద్రాసు.

## ది యునైటెడ్ ఇండియా లైఫ్ అస్యూరెన్సు కంపెని

హెడ్ ఆఫీసు: మదరాసు. (లిమిటెడ్) 1906 లో స్థాపింపబడినది

ట్రస్టీ: మద్రాసుయొక్క అఫీషియల్ ట్రస్టీ.

| | | |
|---|---|---|
| అమలునందున్న పాలసీలు | రెండుకోట్ల రూపాయలను | మించినవి. |
| మొత్తపుఆస్తులు | ఏబదియైదులక్షల రూపాయలను | మించినవి. |
| సంవత్సరాదాయము | పండ్రెండులక్షల రూపాయలను | మించినది. |

పెట్టుబడులలో పూర్తియైన, నికరమైన రక్షణ; క్లెయిముల సత్వరమును, న్యాయసమ్మతమునగు పరిష్కారము; కార్యనిర్వహణమున పోడిమి; మంచిబోనసులతో కూడియుండు తగుమైన ప్రీమియములు; పోలసీహోల్డరులకు ఫలకరమును, సహాయకరమును, సత్వరమును అగు సేవ,

ఈ కంపెనీకి ఘనత కలుగజేయుచున్న ప్రత్యేక లక్షణములు.

మనదేశమునందు వివిధతావులయందు గల ఈకంపెనీ ప్రతినిధులకుగాని, హెడ్ ఆఫీసునకుగాని వ్రాయుచో పూర్తివివరములు వెంటనే పంపబడును.

"యునైటెడ్ ఇండియాలైఫ్ అస్యూరెన్సు బిల్డింగులు."
సెంబుదాస్ వీథి, మద్రాసు, 5 జూలై 1908

యం. కె. శ్రీనివాసన్.
మేనేజింగు డైరెక్టరు.

ఆంధ్రకీర్తిగ్రంథమాల: ౧:

## ఆంధ్రరమణీమణులు

(మొదటి భాగము.)

'ఆంధ్రభూమి' సంపాదకులు ఆంధ్ర శేషగిరిరావుగారు (బి.ఏ.) వ్రాసినది. ఇందు రుద్రమ్మ, గణపమ్మ, నాగమ్మ, మాంచాల, రాగమ్మ, మహాలక్ష్మమ్మ, సీతమ్మ, మల్లమ్మ, రమణమ్మ అను తొమ్మండుగురు తెనుగుతెఱవల జీవితములు తేటతెనుగున బాలికలకును, స్త్రీలకును ఉపయుక్తముగ నుండునట్లు వ్రాయబడినవి. స్త్రీవిద్యాభిమాను లాదరింపదగిన గ్రంథము గ్లేజు కాగితములు, క్రౌను సైజు. 96 పుటలు. చక్కని అచ్చు. ప్రతి ఒక్కంటికి 0—9—0 అణాలు.

చిరునామా:—ఆంధ్రభూమి కార్యాలయం: వేపేరి, మదరాసు.

**JUST ARRIVED!** **JUST ARRIVED!!**

# Excellently Designed "RATNA" Pens

14 CT. GOLD NIB. IRRIDIUM TIPPED.




Beautifully Set Clip
and Screw Capped
Guaranteed for Efficiency
and Durability
Thousands of College
Students like it
Officials of all types love it
Why not inspect and
Possess one for Yourself

## Student's Favourite Shop
## for
## Optical Goods & Stationeries.

*Repairers of*

**All Kinds of Fountain Pens.**

---


*SHOW ROOM:*

## K. RATNA & Co.,

(Students' Favourite Home)

*305, ESPLANADE,* *MADRAS.*

# పోటి బహుమానము



ఈ బ్లాకునందలి ఒక్కొక్క అడ్డపుగదులవరుస ఒక్కొక్క నామమును సూచించును. ఈ అయిదు అడ్డపుగదుల వరుసయందలి ఒక్కొక్క బొమ్మయొక్క నామములోని మొదటి అక్షరముల కూడిక ఆ నామమగును.

మొదటి అడ్డపువరుసలో నిక్షిప్తమైయున్న నామము ఒక తాళభేదమును,
రెండవ అడ్డపువరుసలో నిక్షిప్తమైయున్న నామము మంగలివాని పనిముట్టును,
మూడవ అడ్డపువరుసలో నిక్షిప్తమైయున్న నామము కన్నములను,
నాలగవ అడ్డపువరుసలో నిక్షిప్తమైయున్న నామము పరిశుద్ధమైనభూమిని,
ఐదవ అడ్డపువరుసలో నిక్షిప్తమైయున్న నామము కీరసమూహమునుసూచించు.

కీలకము తెలిసికొనుటకై ఒక ఉదాహరణము.

అయిదవ అడ్డపువరుసలో 1 వ గదిలో బొమ్మ....చిలుక

| | | | |
|---|---|---|---|
| 2 వ గదిలో | ....లు | 4 వ గదిలో | ....గజము |
| 3 వ గదిలో | ....కత్తి | 5 వ గదిలో | ....మి |

ఇందలి మొదటి అక్షరములు చేకూర్చిన 'చిలుకగమి' అగును. ఇట్లే అన్నియు పూర్తిచేసి రెండు అణాలపోస్టు బిళ్ళలతో తమ పూర్తివిలాసము తెలుపుచు అక్టోబరు 20-వ తేదీలోపుగ మా కార్యాలయమునకు పంపవలెను. అన్నియు సరిగవ్రాసి పంపినవారిలో మొదటి ఇరువురకు అర్ధబహుమానము ఈయబడును. పలువురు ఒకేమాదిరిగా పంపుచో లాటరీవేసి బహుమానార్హుల నిర్ణయింతుము. ఇందు బహుమానార్హులుగ నిర్ణయింపబడిన వారినామములు పైమాసపు ఆంధ్రభూమిలో ప్రచురించి అనంతరము వారి బహుమానములు వారికి పంపుదుము. ఈ విషయమై ఎట్టి ఉత్తరప్రత్యుత్తరములును జరుపబడవు.

ఆంధ్రభూమి కార్యాలయము, వేపేరి. మదరాసు..

# "ANDHRABHUMI."

**An Illustrated Monthly Journal in Telugu**

*(Published on the 15th of every month)*

*ANDHRABHUMI* seeks to interpret the renaissance in Andhra Art and Literature in the light of History. The journal is intended to reflect, as far as possible, modern culture and civilization in all their manifold aspects. A considerable part of it is devoted to the economic, social and political uplift of the Andhras, and generally to all matters affecting their welfare and happiness.

One of the objects of the journal is to help forward the movement in favour of the advancement of the economic and social status of Indian Womanhood, and bestow particular attention to all matters of special interest in woman's sphere of life.


Besides this, contributions relating to Banking and Insurance form a special feature of the ANDHRA BUHMI.

A journal like this, which necessarily includes regular literary contributions of much interest to the average reader, will not fail to draw his pointed attention to the technical but nonetheless important subjects. As such the journal would form the best medium for advertisement.

**REGULAR FEATURES OF THE JOURNAL.**

LITERARY CONTRIBUTIONS: Including Short Stories, Life Sketches, Humorous Writings, Articles on Modern Science & Historical Research, Essays in Criticism, Art and Poetry.
EDITORIAL COMMENTS.
THE WOMAN WORLD.
THE SCIENCE OF INDIAN ORNAMENTS.
INSURANCE TOPICS.
THE LANDED ARISTOCRACY.
LIBRARY MOVEMENT.
ANDHRAS ABROAD.
HEALTH NOTES.
BOOKS REVIEWED.
DIARY OF THE MONTH.
(By an Andhra.)

*Editor and Publisher*:
Andra Seshagiri Rao, B.A.,
36, Mukathal Street,
Vepery, Madras.



# OPINIONS.

"Andhra Bhumi" is a welcome addition to the ranks of illustrated magazines in our country. The Publication contains very attractive features and interesting articles. We are much impressed with the ideal that the magazine professes to serve, viz., the happy consummation of the idea of Andhra Province. In the first issue more than one article is devoted to the professed subject and is written in a manner calculated to serve as an active propaganda for the Andhra Province. We wish the journal a long lease of life and a career of great usefulness to the Telugu Public.

—*The New Times.*

"Andhra Bhumi" is an illustrated Telugu Monthly Journal. Among its many objects, the promotion of Andhra unity and culture occupies the first place. The contributions appearing in this, the first issue augur well for its future Several beautiful Poems embellish the pages of this issue. One short story appearing in this issue (which is very modern both in its conception and development) reveals the inner workings of the bureaucratic mind of an Indian Excise Inspector, while at the sametime reproducing a page from "the Short and Simple annals of the poor" in India. Separate Sections in the journal have been devoted to 'Women', 'Insurance', 'Health', etc. The journal is a very welcome addition to those very few which are now "in the field". It is tobe hoped that it will obtain from the Telugu-reading public the encouragement it deserves.


—*The Hindu.*

"Andhra Bhumi" is a valuable addition to the ranks of Telugu Journalism. A monthly devoted to art. culture and literature, it is bound to be popular in Andhra Desa. A journal which serves as a vehicle of independent thought has been a long felt necessity in Andhra Desa and "Andhra Bhumi" it is to be hoped will satisfy that want. Valuable articles on subjects of topical interest by well-known writers are published in it, and its special feature is the attention paid to Health, Insurance and Art. Mr. Andra Seshagiri Rao, B.A., ex-editor, "Griha lakmi", edits this journal, and that is assurance enough that the journal will be conducted on independent and honest lines, keeping up to a high standard of journalism. The get-up of the journal is attractive and the subscription comparatively low, Rs. 3 *Per annum.* We wish Mr. Seshagiri Row's enterprise all success, and hope the Andhra Public will extend to him the encouragement the venture deserves.

—The Sunday Chronicle.

"We are in receipt of "Andhra Bhumi" which contained our advertisement We have to congratulate you for your success. The get-up of the book is nice Since this magazine is touching the social, political, religious, commercial and such other present topics we believe that the same will be patronised by the Public at large and advertisers as the demand for the same will be promising."

JAGANMOHINI INSURANCE CO., LTD. *Vizagapatam.* } (sd.) V.A. GUPTA, Managing Agents.



దుర్గాలయమున

[శ్రీ వరదా వేంకటరత్నముగారి త్రివర్ణ చిత్రమునుండి ఎత్తబడినది.]


# ఆంధ్రభూమి

ఎందరెందరో ఘనసుధాస్యంది లేఖి
నులు తెనుగుసీమ ధనధాన్యనిలయమనుచు
వ్రాసిరేకాని; నే డది వ్యర్థమయ్యె!
కడుపు కాలెడివారల గాంచుకతన.

ఎందరెందరో రుధిరనిష్యంది లేఖి
నులు తెనుగుసీమ యోధసంకలితమనుచు
వ్రాసిరేకాని; నే డది వ్యర్థమయ్యె!
వీరుఁ డొకఁడును కలుగని కారణమున.

ఎందరెందరో వరమధుస్యంది లేఖి
నులు తెనుగుసీమ ప్రణయమండలమటంచు
వ్రాసిరేకాని; నే డది వ్యర్థమయ్యె!
ప్రణయతత్వమ్ము తెలియని ప్రకృతియగుట.

—స్థానాపతి రుక్మిణమ్మ.



# వలపు

పుస్తకాలలో ఉన్న నాయికానాయకులకేగాక, మెదడు, శరీరావయవాలు సర్వంగాఉన్న ప్రతి మనిషికీ యీడువచ్చిన పిమ్మట వలపంటే యేమిటో కొంతవరకు అనుభవమవుతుంది. మహాకవుల నాయికలవలె ప్రతీఆడదీ విరహవేదనలో మన్మథుణ్ణి, చంద్రుణ్ణి, గాలిని, పిట్టల్ని నోరుతిరగని సమాసాలతో తిట్టి, చెలికత్తెలను కొట్టి, జుట్టుపీకుకొని, ఒళ్లు రక్కుకొని, మెడలోనిహారాలు తెంచేసుకొని, కాంభోజీరాగంలో వెక్కివెక్కి యేడవకపోవచ్చు: ఉద్యానవనాలలో ఉండే లతలతో ఉరిపోసుకోకపోవచ్చు. ప్రతీమగవాడూ కథలలోని రాజులవలె నిద్రాహారాలు మానివేసి, కలలో కనిపించిన కన్యాలలామకోసం మహారణ్యాలకుపోయి తపస్సులుచేయలేకపోవచ్చు; వలపు తీవ్రత కోర్వలేక కత్తితో కంఠంకోసుకొనో, విషం త్రాగో, చావడానికి సాహసించలేకపోవచ్చు. కాని ప్రతీమనిషికీ ప్రేమతత్వం ఏదోవిధంగా తెలియరాక మానదు.

అయితే లోకంలో చాలామందికి తమ అనుభవాలెట్లాఉన్నా, వలపునుగూర్చి అభిప్రాయాలుమాత్రం మహావిపరీతంగా ఉండడానికి కారణం బహుశః కవుల తలతిక్క వ్రాతలేనేమో ! దేనినైనా సరే, మసిపూసి మారడికాయ చేయగల సమర్థులు కవులు. జంతువులు, పిట్టలు, కీటకాలు సహితం అనుభవించి తెలుసుకోగల సెక్సుప్రేమను మహా అపురూపమైన వస్తువుగావర్ణించి దానికి తమ ఊహాశక్తివలన లేనిపెన్నో అర్థాలుకల్పించి, లోకంతో సంబంధంలేక ఏకొండగుహాలోనో ముక్కుమూసుకొని మూడవనేత్రంతో సర్వమూ తిలకించగల మహాఋషులకును, కల్పితకథలద్వారా నిజాన్ని అబద్ధంగాను అబద్ధాన్ని నిజంగాను చెయ్యగల ఊహాజ్ఞాన సంపన్నులను కవిపుంగవులకును తప్ప, సామాన్యులకది యెంతమాత్రమూ తెలియరాని రహస్యమని బోధిస్తా మంటారు !

సెక్సు ప్రభావంవలన స్త్రీపురుషులకు ఒండొరుల యెడల జనించే అనురాగమే వలపు. దీనినే ప్రేమ, మోహం, మనసుల కలయిక, కామం, మన్మథవికారం, మమత యిత్యాది పేర్లతో వ్యవహరిస్తారు జనులు. వలపులో సుఖం దుఃఖం, అభిమానం యీర్ష్య, పశుత్వం దేవత్వం, స్వార్థం స్వార్థత్యాగం, మంచి చెడ్డ- అన్నీ లీనమైఉంటాయి. తెల్లని సూర్యకాంతిలో యింద్రధనస్సు రంగులన్నీ యిమిడియున్నట్లు వలపులో దయా, ద్వేషం, భక్తి, భయం మొదలైన గుణాలెన్నో విశదపడుతూ ఉంటాయి, పరిస్థితులను బట్టి.

ప్రేమ అనేమాటకు వాడుకలో అనేక అర్థాలు ఉంటున్నాయి. మాతృప్రేమ, బంధుప్రేమ, దేశప్రేమ

దైవప్రేమ మొదలైనవి సెక్సుతో సంబంధంలేనివి. ఇక సెక్సుతో సంబంధమున్న ప్రేమలోకూడా ముఖ్యంగా రెండురకాలు ఉన్నాయి. శరీరసంపర్కవాంఛ ప్రధానంగాగల ప్రేమ ఒకరకం. దీనినే కామమనీ, పశుప్రేమమనీ అంటారు. శరీరభోగాలతో సౌక్యంలేని ప్రేమ రెండోరకం. ఇది కేవలం మానసికమనీన్నీ, మిక్కిలి పవిత్రమైనదనీన్నీ చెప్తారు. వలపులో నిజంగా యీరెండురకాల ప్రేమలూ విడదీయడానికి వీలులేకుండా ఐక్యమైఉంటాయి,

ప్లేటోనిక్ ప్రేమ అనేది కథలలో సహజంగానే కనిపించవచ్చును గాని మానవప్రకృతికి విరుద్ధమేమో అనిపిస్తుంది. వలపుగలచోట శరీరసౌఖ్యాపేక్ష ఉండక తప్పదు. అయితే, ప్రేమించుకునే వాళ్ళకందరికీ అట్టి సౌఖ్యాలు లభించక పోవచ్చును; కోర్కెలు తీర్చుకుందుకు తగిన అవకాశాలు లేకపోవచ్చును; కోర్కెలూ, అవకాశాలుకూడా గలవారు యింద్రియనిగ్రహంవలన తమ శరీరవాంఛల నణచుకోవచ్చును. కాని, ఇంద్రియసుఖవాంఛారహితమైన వలపుమాత్రం అసహజం!

అట్లే శరీరసంబంధం ఉన్నచోట నల్లా తప్పకుండా ప్రేమ ఉండితీరాలని తలచడంతప్పు. స్త్రీపురుషులిద్దరు ఎట్టిప్రేమయు లేకనే శరీరసంపర్కం కలిగిఉండవచ్చును; బిడ్డలనుకూడ కనవచ్చును. ఇట్టినడత కడు నీచమైనదే అయినా, అస్వాభావికంమాత్రం కాదనడానికి మానవసంఘంలోగల వేశ్యావృత్తి ఒక గట్టి నిదర్శనం.

స్త్రీపురుషు లిద్దరికి శరీరసంబంధమాత్రమైన ఐకమత్యం యేర్పడినప్పుడది తుచ్ఛమగు కామమనీన్నీ, మనసుల కలయికమాత్రం సంభవించినప్పుడది పవిత్రమగు స్నేహమనీన్నీ, మనోతనువుల రెండిటి బాంధవ్యమూ చేకూరినప్పుడది ప్రేమమనీన్నీ చెప్పుకుంటారు, సాధారణంగా. కాని తరుచుగా కామంలో స్నేహం, స్నేహంలో ప్రేమ, ప్రేమలో కామం కలసి పొడగడుతూ ఉంటాయేకాని, వేని కది విడిగా విశదపడదు. కాబట్టే ప్రియులచేష్టలు యితరుల కప్పుడప్పుడు ఏమీ అర్థం కాకుండా, విపరీతంగా కనబడతాయి.

స్త్రీపురుషులిరువురికి అన్యోన్యానురాగం కలగడానికి నిజమైనకారణం నిర్ణయించడం పైవాళ్లకు సులభసాధ్యమగుపనికాదు. ఒక్కొక్కప్పుడు ప్రియులకే తెలియదు, తామెందుకు ప్రేమించుకొంటున్నారో. సాధారణంగా మన ప్రబంధాలలో ఉదహరింపబడే ప్రేమ 'తొలిచూపువలపు'. నాయికానాయకులలో నూటికి తొంభైమంది ఒండొరుల రూపలావణ్యాలు చూసుకొని మోహించుకున్నవాళ్ళే! అతని తనూవిభవం చూసి ఆమె, ఆమె సొగసుందనంచూసి అతడు, వలచుకుంటారు. రూపా లెట్లాఉన్నా, కొంత పరిచయంపైని ఒకరి గుణాలు చేష్టలు ఒకరు అర్థంచేసుకొని ప్రేమించుకున్నవాళ్లుకూడా ఉన్నారు. —ఒథెల్లో, డెస్డిమోనా వంటివాళ్లు. ఇక రూపం, గుణం, నడవడిక, ఏదీ చూసుకో నవసరంలేకుండా వలచుకో గలవాళ్లు లేకపోలేదు—హింసా దంపతులవంటి అమాయకులు!

ఇతరకారణా లింకా ఎన్నిఉన్నా, ముఖ్యంగా రూపం, యౌవనం వలపును పుట్టించడానికి బలమైన హేతువులని చెప్పకతప్పదు. అందుకనే కవులు తాము చిత్రించే నాయికానాయకులలో ఎవరినీ అందహీనులగాను, వయసుమీరినవారిగాను చేయరు. శృంగారమనేది యౌవనంలోఉన్న సుందరాంగులకే వర్తిస్తుందికాబోలన్నట్లుంటాయి, పుస్తకాలలో కథలు!

సెక్సు ఆకర్షణకు నిజంగా రూపం ఎంతసహకారో, క్రొత్తదనంకూడా అంతసహకారి. క్రొత్తవాళ్ళను చూసినప్పుడు మనసు చలించినట్లు చిన్ననాటి పరిచయులనుచూసినప్పుడు చలించదు. ముఖ్యంగా రక్తసంబంధంగల దగ్గిర చుట్టాల పట్ల కామేచ్ఛ బొత్తిగా ఉండదు. పక్షులలోను, మచ్చికజంతువులలోను కూడా యీచిత్రమే పొడగడుతుంది. చిన్నప్పటినుండీ ఒక్క గూట్లోనే పెరిగిన పావురాలు ఎన్నడూ కలియవు. తేనెటీగ తనునివసించే పట్టులోని యీగల కొరకు దేవులాడక, పైచోట్లను ఎగిరి సంబంధం కుదుర్చుకుంటుంది. ఒకేపుట్టలో ఉన్న రెక్కచీమలు వాటిలో అవి వలచుకోక, దూరంగా నివసించే చీమలగుంపుతో పరిచయం చేసుకుందుకు ప్రయాణాలు చేసాయి.

అమెరికా, యూరప్ వంటి దేశాలలో ఒకేతరగతిలో కలసి చదువుకునే బాలురు, బాలికలు సాధారణంగా పెండ్లాడుకుందుకు యిష్టపడరట. సగోత్రీకులకు వివాహబాంధవ్యాలు నిషేధించిన హిందూధర్మశాస్త్రవేత్తలకు యీరహస్యం తెలుసు !

వెలుతురు, వేడిమి, విద్యుచ్ఛక్తి మొదలైనవాటి వలె వలపొక బాహ్యశక్తికాదు. ఆకలి, తలనొప్పి వంటి శరీరబాధయూకాదు. ఇంద్రియానుభవాల వలన మొదట జనించి, పిదప మనసులో స్థిరపడి, క్రమంగా మెదడునుకూడ వశపరచుకోగల దారుణమహిమ కలది, అది. పంచేంద్రియాలలోను చూపు మిక్కిలి చురుకైనది కనుక, ప్రేమ సంసరింపజేయుటలో దానికి గల సామర్థ్యాలు మరిదేనికీ లేవు. కళ్ళకుగల యీ దారుణశక్తికి వెరచి కాబోలు మానవసంఘంలో కొందరు ఘోషాపద్ధతిని విధించుకున్నారు తమస్త్రీలకు! హిందూవిధవకు సంఘంవిధించిన పాడుముస్తాబుకూడా పురుషదృష్టికి వెరచియే నేమో !

మొదట చక్షుఃప్రభావంవలన ఉద్భవించిన వలపును మిగతా యింద్రియాలు కొంతవరకు బలపరచగలవు. కాబట్టే ప్రియులు కంటికింపగు ముస్తాబు చేసికొనుటతో తృప్తిపడరు. పువ్వులు, పరిమళద్రవ్యములు విరివిగా వాడతారు. కమ్మని మిఠాయిలు భుజిస్తారు. జిలిబిలి పలుకులతో సంభాషించుకుంటూరు. పాడుకుంటారు. నృత్యంచేస్తారు. ముద్దులాడుకుంటారు. కౌగలించుకుంటారు. కరుచుకుంటారు. పిచ్చిపిచ్చి పనులెన్నో చేస్తారు. పంచేంద్రియాలకూ పరవశత్వం వస్తేనేగాని వాళ్ళకు తనివి తీరదు.

వలపును జనింపజేయుటలోను, జనించిన వలపును వృద్ధినొందించుటలోను, ఒక్కొక్కప్పుడొక్కొక్క యింద్రియం ప్రాముఖ్యత వహిస్తుంది. ప్రియురాలి అనుగ్రహం సంపాదించడానికి ఆమెనిద్రించే గది కిటికీవద్ద చేరి, ఫిడేలో వీణో వాయిస్తూ పాడేవాడట, పూర్వకాలపు ఐరోపాప్రియుడు! పిల్లనగ్రోవి ఊది గొల్లపడుచులను వశపరచుకునేవాడట శ్రీకృష్ణుడు. గానం, వాయిద్యం, సంభాషణ, ఏడుపు, నవ్వు మొదలైనవి కర్ణేంద్రియాన్ని రంజింపజేసే సాధనాలు. ఇక ఘ్రాణేంద్రియాన్ని మెప్పించి, ప్రేమను పెంపొంద జేయగలవి పువ్వులు, మంచిగంధం, పన్నీరు, అత్తరు, కస్తూరి మొదలైనవి. ప్రియుల నొక్కొక్కప్పుడు కొన్ని కొన్ని వాసనలు వెర్రెత్తించగలవు! యోజనగంధిని ఆమె ఘుమఘుమకు వలచినాడట శంతనమహారాజు! అట్లే తియ్యని మిఠాయిలు, కమ్మనిపిండివంటలు, పండ్లు, పాలు, తేనె, సారాయిలు జిహ్వేంద్రియం ద్వారా మోహోద్రేకాన్ని స్ఫురింపజేసి వృద్ధిచేయగలవు. వలపును సాధించడంలో ఒక్కొక్కప్పుడు స్పర్శేంద్రియం చక్షువుకంటె తీక్ష్ణంగా పనిచేస్తుంది. అయితే తనప్రతాపం చూపెట్టుకుందుకు కంటికిగల అవకాశాలు స్పర్శకు లభించవు, కలసి నాట్యంచేసుకునే సందర్భంలో ఒండొరుల యొడలితాకుడుకు మోహోద్రేకపడి ఒంకతులైన పాశ్చాత్యయువతీయువకు లెందరో ఉన్నారట! తనమొగంతీరుకూ, పాటనేర్పుకూ, మాటలపికీ, దేనికీ సాధ్యుడుకాక కొయ్యబొమ్మవలె నిల్చున్న ప్రవరుణ్ణి చూసి, తుదకు

"పాంచద్భూషణబాహుమూలరుచితోఁ
బాలిండ్లు పొంగారఁగా
యంచుల్ మోవగఁ గౌఁగిలించి యధరంబానింప-"

సాహసించిందట వరూధిని. ఉగ్గుపాలతో కళాశాస్త్రమార్గాలన్నీ నేర్చుకున్న ఆప్రాఘను, అతగాడిని లొంగదీయడానికి స్పర్శేంద్రియమే అంత్యసాధనమని తోచింది!

ఇంద్రియసుఖాలు వలపుకెంత అవసరమైనా, కేవలం వాటిపోషణమీదనే ఆధారపడి ఉండదది. అందుకనే ప్రేమకు చంచలస్వభావం ఆరోపించారు పెద్దలు. శరీరం, మనసు, మెదడు ఏకీభవించి కాపాడితేనే గాని నిలవదు వలపు! స్త్రీపురుషు లిద్దరికి ఒకసారి నిజమైన వలపు కుదిరినప్పుడు, అట్టిప్రేమ స్థిరంగా నిలుస్తుందనీ, ఎన్నిఒడుదుడుకులు వచ్చినా చలించదనీ, వాదిస్తారు కొందరు—విడాకులు, ద్వితీయవివాహాలు, ప్రియులకలహాలు మానవసంఘంలో అరుదైనట్లు! పుట్టుక, పెరుగుట, చావుగల జీవ

ప్రేమకు స్థిరత్వం ఆరోపించడం వెర్రి. కాని, ఇంద్రియాల ప్రేరేపణను లెక్కచేయక, హృదయాన్ని లొంగదీసుకొని, బుద్ధిబలంవలన స్థిరంగా ఒక్కరినే ప్రేమించగలుగుట మానవునికి అసాధ్యంకాదు. పతివ్రతలు, ఏకపత్నీవ్రతులు అట్టి మనోబలంగల ఘనులు.

వలపువిషయంలో అవకతవకగా ప్రవర్తించే వాళ్ళందరూ మెదడుతక్కువవాళ్ళే అని రూఢిపరచగలరు నేటిశాస్త్రజ్ఞులు. మెదడుశక్తిఅంటే పుస్తకాలు చదువుకున్న జ్ఞానమనికాదు. బడిచదువు, పరీక్షలు, శాస్త్రజ్ఞానం—వీటితోసంబంధంలేక, ప్రతిమనిషికీ పుట్టుకతోనే భగవంతుడనుగ్రహించే శక్తి అది! సమానమైన అవకాశాలతో, ఒకేగురువువద్ద శిక్ష నభ్యసించిన విద్యార్థులందరూ ఒకేమోస్తరు తెలివితేటలుగల వాళ్ళుగా ఉండకపోవడానికి యిదేకారణం. మనిషికీమనిషికీ, జంతువుకూ మనిషికీగల భేదాలను యేర్పరిచేది యీజ్ఞానశక్తే! వలపు నిలకడలేనిదే అయినా, దానిని వశపరచుకొని, స్థిరంగా ఒకరిమీదనే నిలచేటట్లు చేసుకోవడం మానవునిప్రజ్ఞ. అది వానిమేధాశక్తిని నిరూపిస్తుంది. సంఘానికి కొంత మేలుచేస్తుంది. వానిజీవితానికి శాంతి నిస్తుంది.

వలపుకు చంచలస్వభావం ఉండడమే కొంతవరకు మానవుడికి ఉపచరిస్తూఉంది. లేకపోతే, జోళ్ళుకుట్టుకునేవాడు రాజుకూతుర్నిచూసి మోహించి, మనసు మరల్చుకోలేక గుండెపొడుచుకొని చావవలసినదే! వలచినవారిని పొందలేని మనిషికి మరి జీవితంలో ఆనందమనేది ఉండదన్నమాట. దాంపత్యమనేది అర్థంలేని బాంధవ్యమవుతుంది. కలిగినవలపును నిలుపుకుందుకుగాని, మరల్చుకుందుకుగాని మానవుడికి సాధ్యమవుతూ ఉంది గనకనే, సంఘానికి కొంతగౌరవం, ప్రత్యేకవ్యక్తులకు కొంతచిత్తశాంతి లభిస్తున్నాయి.

కొన్నికొన్ని పరిస్థితులందు కంటికి నచ్చినవాళ్ళను చూసినప్పుడుగాని, పరిచయంగల వాళ్ళతో ముచ్చటించేటప్పుడుగాని, ప్రతిమనిషికీ హృదయంలో అర్థంలేని వెర్రివెర్రికోర్కెలు కలగడం సహజం. అయితే, కొంతఆలోచనాశక్తి, మెదడు అనేవి ఉంటాయి కనుక, కలిగిన ప్రతికోర్కెకూ దాసుడు కానక్కర లేదు మనిషి. వలపును తన చెప్పుచేతలలో ఉంచుకోలేని మనిషిది దుర్బలమైన మెదడన్నమాట!

తెలివితక్కువవాళ్ళను ముప్పుతిప్పలూ పెట్టి, మూడుచెరువుల నీళ్ళుత్రాగిస్తూ ఉంటుంది వలపు. అది మన దేవుళ్ళను, ఋషులనుకూడా కొందరిని పరాభవించి సకలబాధలూపెట్టింది. ఇంద్రుడు, శంకరుడు, శ్రీకృష్ణుడు, విశ్వామిత్రుడు, పరాశరుడు—వీళ్ళందరూ దానికి లొంగిపోయిన మహానుభావు! ఇక అల్పప్రజ్ఞావంతులగు సామాన్యజనులు దానిప్రభ దాసోహమనడంలో ఆట్టే వింతలేదు. మళ్ళీ జీవరాశులలో కల్లాజ్ఞానవంతుడనని గర్విస్తాడు నరుడు; తుకిట్లాంటివాటిలో వెర్రికుట్టివలె ప్రవర్తిస్తూఉంటాడు వలపుమూలాన మానవసంఘంలో నిత్యమూ ఎన్నో ఘోరాలు, అసందర్భాలు జరుగుతునే ఉంటాయి—ఆత్మహత్యలు, ఖూనీలు, దెబ్బలాటలు, మోసాలు దొంగతనాలు, యుద్ధాలు, బలవంతంపెళ్ళిళ్లు- యిత్యాదులు. అందుకనే, వలపు గుడ్డిదనీ, వలపులోఉన్నవాళ్ళు పిచ్చివాళ్ళకంటె అసందర్భంగా ప్రవర్తిస్తారనీ చెప్తారు పెద్దలు. ఒక్కొక్కప్పుడు దెయ్యంపట్టినట్లు మనిషి నావేశించి, పీడించి, పశువును చేయగలదువలపు మహామారివ్యాధివలె బాధించి, ప్రాణాలుతీయగలదు.

అట్లే నరున కిహలోకమందే స్వర్గమిచ్చి, సకలసౌఖ్యాలూకూర్చి, వానిచేఘనకార్యాలు చెయ్యడానికి పురికొల్పి, బిచ్చగాని సహితం సింహాసనమెక్కించి, వానిజీవితాన్ని ఆనందమయంగా చెయ్యగలదు వలపు. అల్పుని ఘనునిగాను, లోభిని త్యాగిగాను, వృద్ధుని పడుచువానిగాను, పిరికివానిని ధైర్యవంతునిగాను, బలహీనుని శక్తివంతునిగాను మార్చగలదు. మానవహృదయంలోగల ఔన్నత్యాన్ని పైకితెచ్చి, చెడునడతగల వారిని బాగుపరచి, సంఘానికి ఐకమత్యం, గృహానికి శాంతి నెలకొల్పగలదు. బంధుత్వాలు, స్నేహాలు, వివాహాలు, సంతానాలు వలపుమీదనే ఆధారపడి ఉంటున్నాయి. ప్రేమకొరకు నరుడు తనప్రాణాలనైనా ధారపోయగల త్యాగశీలుడౌతాడు. వలపు అతనిజీవితానికి వెలుగునిచ్చే దివ్యజ్యోతి; ఆత్మకు శాంతినొసగే తారకమంత్రం!

వలపులో మంచి, చెడుగు, రెండూ ఉన్నాయన్న సంగతి గుర్తెరిగి, సాధ్యమైనంతవరకు ఆమంచే సామాన్యుడికి లభ్యమయేట్లు చెయ్యడానికి యత్నించారు, మన శాస్త్రకారులు. సంఘనియమాలు, వివాహాచారాలు, నీతులు, మతబోధ, అన్నీ యిట్టి సదుద్దేశం గలవే. అనుభవం, పరిశోధనాశక్తి, ఊహాజ్ఞానం మెండుగాగల మహానుభావులు అన్నిదేశాలలోను, అన్నియుగాలలోను యిట్టి సిద్ధాంతాలు నిర్మిస్తూనేఉంటారు. అది, అంతము లేని పరిశ్రమ వారిది! ఏమంటే, నేటి జనులకు నిన్నటి శాస్త్రాలు నమస్కరించవు; రేపటి జనులకు నేటి సిద్ధాంతాలు సరిపడవు............

వలపువిషయంలో ధర్మశాస్త్రవేత్తలు విధించిన యేనియమాలూ తమకు తృప్తికరంగా లేకపోవటంవలన, నేటి రష్యాలో కొందరు "స్వేచ్ఛాప్రేమ"ను అనుసరిస్తున్నారు. అంటే, ప్రకృతిలోగల మృగపక్ష్యాది స్వేచ్ఛాజీవులవలె యిచ్ఛానుసారంగా జనులు వావివరుసలనుకూడ గణించక వలపుసుఖముల ననుభవించుట! ఇది ప్రత్యేకవ్యక్తుల కొక్కొక్కప్పుడు కొంత సదుపాయంగా ఉన్నట్లు కనిపించినా, సంఘానికీ, సంతానానికీ బాధకరంగా ఉంటుందని తోచదు. ఉత్తమజాతి పక్షులు, జంతువులు, సహితం కొన్ని నియమాల ననుసరించి మరీ ప్రవర్తిస్తాయి. చక్రవాకాలు, పావురాలు మనిషికి బుద్ధిచెప్పేటంత నీతితో మెలగుతాయట, తమజోడుపిట్టలపట్ల. ఏకట్టుబాట్లూలేని స్వేచ్ఛాప్రేమ మానవునికి సౌఖ్యప్రదం కాకపోవడమేగాక, యీర్ష్యగుణం మెండుగాగల వాని ప్రకృతికి బొత్తిగా సరిపడదు. నేటి సాంఘికాచారములలో లోటుబాట్లు పెక్కులుండవచ్చును; ఆచరణలోఉన్న శాస్త్రనియమాలు నవీననాగరికతకు అనుగుణ్యములుగా లేక పోవచ్చును; దేశకాలపరిస్థితుల ననుసరించి సంఘాన్ని సంస్కరించుకొని, మానవుడు తన జీవితాన్ని సవరించుకోవలసినదేకాని, కట్టుబాట్లు లెక్కచెయ్యక, సంఘాన్ని ధిక్కరించి, కళ్ళెంలేని గుర్రంవలె వెర్రిగా పరుగెత్తదలచుట తెలివితక్కువ.

—తాత కృష్ణమూర్తి.

## గంగమ్మ

పొంగుతూ వచ్చిందిరా!
గంగమ్మ
రంగుతో మెరసిందిరా!
తరగహస్తాలపై
నురగభూషలు వెల్గ
ఆటలే ఆడిందిరా!
మధురముగ
పాటలే పాడిందిరా!...
కనులపండువు సేయు
కలమకంబళి మెప్పె
పగలబడి నవ్విందిరా!
తొలిసంజ
పసిడిలో మెరసిందిరా!...
నువ్వుపువ్వుల చెలువు
నవ్వులో గలియంగ
పూలన్ని కోసిందిరా!
పగలుతో
చేలన్ని తిరిగిందిరా!...
అత్తింటి కనిపోవు
ఆడుపడుచును బోలి
పసుపుకుంకుమ లందెరా!
సిగ్గుతో
మిసిమినవ్వులు నవ్వెరా!...
పడుచుప్రాయపు పొంగు
పట్టలే కెదలోన
పరువెత్తి పోయిందిరా!
జలధితో
ప్రణయైక్యమందిందిరా!...

—కందుకూరి రామభద్రరావు.

# బొమ్మల పెళ్ళిళ్ళు

## ౧

ఆరోజు సరోజినికి పర్వదినం. అప్పిల్లకళ్ళకు సమస్తం ఆనందమయంగా తోచింది. వాళ్ళబావ భైరవమూర్తి గారి మేడ రాజమహల్లాగుంది. ఇంటిపక్క తోట నందనవనంలాగుంది. తనతో తోటలో షికారు చెయ్యటానికి వచ్చిన సావిత్రి సాక్షాత్తూ దేవకన్యకలాగుంది. ఆరోజున సరోజినికి సావిత్రినిచూస్తే అనురాగంపొంగి పొర్లటం మొదలు పెట్టింది. ఈ ప్రేమావేశం తాత్కాలికమేననీ, పూర్వం ఉన్నదికాదనీ, ముందుండబోదనీ ఆ ఉత్సాహంమీద సరోజినికి తోచటం అసంభవం. దీనికంతా కారణం అప్పుడే ప్రవేశిస్తున్న వసంతఋతువు కాదు, ఆనాడు భైరవమూర్తిగారి శిశువు అన్నప్రాశన.

మీరు సావిత్రినికాని సరోజినినికాని ఇద్దరినీకాని బాగా ఎరిగుండకపోతే ఇద్దరూ కవలపిల్లలని చెప్పినా నమ్ముతారు. నిజానికిమటుకు సరోజిని సావిత్రికి పినతల్లి. సావిత్రి సరోజినికన్న ఏమాత్రమో పెద్దదీ, సరోజినికన్న మితభాషికూడా కావటంచేత చూడగానే ఇద్దరిలో కనపడేభేదమేమిటంటే సావిత్రి పినతల్లికంటె గంభీరంగా ఉండేది. అంతకుమించి ఇద్దరిలోనూ ఎక్కువ తారతమ్యంలేదు.

సరోజిని సావిత్రిని తోటంతా తిప్పి ఆఖరుకు తన ప్రాణానికి మంచి పొదరిల్లంటిది కనపడ్డచోటు చూపి ఇక్కడకాసేపు కూర్చుందామన్నది. ఇద్దరూ ఆకుల కింద కూర్చున్నారు. కొంతసేపు ఆ కబుర్లూ ఈ కబుర్లూ చెప్పి సరోజిని అసలు సంగతి కొచ్చింది.

“అయితే, సావిత్రీ బావ నీపెళ్ళిచేస్తాడుట నిజమేనా?”

సావిత్రి సమాధానంగా పినతల్లినిచూసి నవ్వింది.

“అంతా నిశ్చయమయిందా?”

“అదే నిశ్చయం. ఇంకా తాంబూలాలు పుచ్చుకోలేదు.”

“నీ కాబొయ్యే మొగుడెవరే?”

సావిత్రి చాలా నేర్పరి. ఎటువంటిప్రశ్న కటువంటి సమాధానం.

“ఎరగవుటే? మామయ్య ఇక్కడ చదువుకునేటప్పుడు వస్తూండేవాడే—రాధాకృష్ణమూర్తిని!”

“నాకు బాగా జ్ఞాపకంలేదు...అయితే నీకీసంబంధం ఇష్టమేనా?”

“ఎందు కిష్టంకాదు?”

సరోజిని తనావిషయం మాట్లాడదలుచుకున్నది అయిపోయినట్టు సన్నగొంతుతో ఏదో మంగళహారతి ఎత్తిచప్పున ఆపి “ఇప్పుడీసంబంధం కాకపోతే?” అన్నది.

“ఏమిటి?”

“నిన్ను—ఆ అబ్బాయికిచ్చి—ఆయన పేరేమిటి?—ఆయనకిచ్చి చెయ్యకపోతే.”

“పోనీ!...అయినా ఎందుకు చెయ్యరు?”

“ఇంకొకరి కిచ్చిచేస్తే?”

“ఇంకో రెవరు?”

“అన్నయ్యకిస్తే?”

సావిత్రి నవ్వి “తాతయ్య కిష్టంలేదుగా?” అంది.

“తాతయ్యసంగతి కాదిప్పుడు! నీసంగతి చెప్పు!”

“ఏమో! నాకంత యిష్టంలేదు సుమా. మామయ్య ఎప్పుడూ మేనకోడలిని చేసుకోటం నీతికాదంటుంటాడు. అయినా ఇప్పుడెందు కాఆలోచన?”

సరోజిని సావిత్రి చెయ్యిపుచ్చుకుని వేళ్ళుసాగదీస్తూ “ఇవాళ మానాన్న మీనాన్న నడగబోతున్నాడు నిన్ను అన్నయ్య కియ్యమని. నీకింకా తెలీదేమో?” అని సావిత్రిమొహం వంక చూసింది. సరోజిని అనుకున్నట్టు సావిత్రిమొహాన ఏభావం కనపడ్లేదు. ఇంత రహస్యం చెప్పినా సావిత్రి చలించకపోవటంచూసి సరోజినికి ఉత్సాహభంగమైంది. ఇద్దరూ కొంతకాలం మౌనంగా కూర్చున్నతరువాత సరోజిని పోదామంటూ లేచింది.

"కాస్సేపు కూర్చోవే అబ్బ! ఇంట్లో ఏముంది?" అన్నది సావిత్రి.

"ఇంకా అడుగూ బొడుగూ కాఫీ ఉందేమో తాగి ఇప్పుడే వస్తా. లేకపోతే మంచినీళ్లైనా తాగుతా. ఏం చేస్తాం!" అంటూ చెయ్యి వదలించుకుని సరోజిని ఇంటి వైపు పరిగెత్తింది.

సరోజి నటువెళ్ళింది, సుందరం ఇటొచ్చాడు. అతను వెనకనించి సావిత్రిని సమీపించి "ఇక్కడున్నావుటే అమ్మాయి? అమ్మ నీకోసం వెతుకుతూంటేను...ఓసి! నువ్వటే! కోడలా." అంటూ సావిత్రి పక్కనే కూలబడి ఒక చేత్తో సావిత్రిని దగ్గిరికి తీసుకున్నాడు.

"నీపెళ్లెప్పుడే, పెళ్లికూతురా! రాధాయి కంట గడుతున్నారూ నిన్ను! మంచివెధవ. నీకు మాంచి మొగుడవుతాడు. అలుసుమాత్రం ఇచ్చేవుసుమా! ఒక చెంపనించి తొక్కిపెడితే కాని మాటవినడు. జాగ్రత్త."

"ఏమ్మాటలు, మామయ్యా!"

"ఓసి! నీకెంతసిగ్గే! ఒక్కత్తెవు కూర్చుని మొగుడి విషయం ఆలోచిస్తున్నావేమోనని మంచీ చెడ్డా అడిగితే తప్పా? నే పోతున్నాలే!"

"ఉండు! ఉండు! అట్లా అయితే నేనూ పెళ్లివిషయమే మాట్లాడతాను. ఒకటి చెప్పు. మేనమామను పెళ్లి చేసుకోవచ్చునా?"

"తప్పు!"

"నేను మరి నిన్ను చేసుకోబోతున్నానే!"

సుందరం సావిత్రి చెంపమీద ఒక్కటిపెట్టి "ఈసారి ఆమాటంటే నీతో మాట్లాడను," అన్నాడు.

సావిత్రి చెంపరుద్దుకుంటూ నవ్వి, "ఈ మాట మీ నాన్న అన్నా ఇదేనా శిక్ష?" అన్నది.

సుందరం ఆశ్చర్యంతో మేనకోడలి వంక చూసి, "నాకింకా తెలీదే! నీతో ఎవరన్నారు?" అని అడిగాడు.

"సరోజిని."

"దానికన్నీ తెలుసు!...హుఁ! ఆ అయిదువేల కట్నం నాన్నగారి మతిచెడగొడుతున్నది. సంవత్సరం కిందట ఈ విషయం వచ్చినప్పుడు అయినవాళ్లలో కట్నంరాదని నాతయిన వంకలన్నీ చెప్పి మనిద్దరికీ ముడిపడకుండా చేశాడు. ఈసారి బావ ఎట్లా తప్పించుకుంటాడు? ఇంకో వెయ్యి ఇస్తామంటే సగోత్రీకల పిల్లనైనా చేసుకుంటారు నాన్నగారు. ఒక్కపాఠం నేర్చుకో, పిల్లా! నీకెప్పటికైనా పిల్లలుపుడితే విశ్వప్రయత్నంచేసి వాళ్లకు పెద్దవాళ్ళ నెదిరించటంనేర్పు. నాకిన్నేళ్లువచ్చినై, ఇంతచదువు చదివాను! నాన్నగారు రేపు కొండముచ్చును పెళ్ళిచేసుకోమంటే కాదనేటందుకు నాకు ధైర్యంలేదు...మీనాన్న నీకు చనువిచ్చాడుగా! రాధాయినే చేసుకుంటానని పోట్లాడు."

"నేను పోట్లాడను. నాన్న పెళ్ళివిషయం నన్నడగడు, నేను సిగ్గుపడతానని ఆయన నమ్మకం, నేను సిగ్గులేనట్టు ఆయనకెట్లా తెలియచెయ్యటం?

"ఆహా ఏం లోకం! ఎవరి పిల్లల మనసు వాళ్ళకు తెలీదు!"

## ౨

మర్నాడు సావిత్రి పెళ్ళికి ముహూర్తం ఏర్పాటు చేశారు. తాంబూలాలు పుచ్చుకున్నారు. ముహూర్తం ఇరవైరోజుల్లో ఉంది.

ఆసాయంకాలం సుందరం, రాధాకృష్ణమూర్తి కృష్ణ ఒడ్డున ఇసకలో కూర్చున్నారు.

"రాధా! నా పెళ్ళికి తప్పక రావాలిసుమా. చెల్లెలిని చేసుకుంటున్న వాడి పెళ్ళి నీకెక్కడ తటస్థపడుతుంది?" అన్నాడు సుందరం దీనంగా.

"అర్థంలేకుండా మాట్లాడతావేంరా, సుందరం! అప్పకూతుర్ని చేసుకుంటున్నవాడివి నువ్వేనేం లోకంలో? నీకుమళ్ళీ అటువంటి పిల్లవస్తుందీ?"

"అటువంటిపిల్ల మాసరోజాం ఒకతె ఉందిగా!"

"ఛీ! అప్రాచ్యుడా! వాళ్ళిద్దరూ ఒకటిగా ఉంటారను కుంటున్నావుకాని, నక్కకూ—ఇద్దరికీ ఎంతో భేదం ఉంది. నాకు సంబంధమే కనపడదు."

"ఇంకేం? నాకు భేదమే కనపడదు. నిన్నా ఇవాళ

లోపల వందసార్లు సావిత్రిని సరోజిని పేరుపెట్టి పిలిచాను. అది పలకదు!"

"సిగ్గు!"

"నీ మొహం! దానికో్కపం, పళ్ళునుంటు, ఎందుకుండదు? చిత్రంచూడు. ప్రకృతి మనల్ని వెక్కిరించటానికి కిట్లాచేసిందికాని వాళ్ళిద్దరిలో నీకు కనపడ్డభేదం నాకు కనపడి నీ కాభేదం కనపడకుండా ఉంటే ఎంత బాగుండేది. నేను సావిత్రిని కొంతవరకు నిశ్చింతగా పెళ్ళిచేసుకునేవాణ్ణి. సరోజాం నీకు పదిలేది."

ఇక్కడ రాధాకృష్ణమూర్తి ఊడుకుమించిన మాటన్నాడు.

"ఎందుకు దిగులుపడతావురా? పెళ్ళయిన మరుక్షణంనించీ ప్రయత్నంచేసినా ఇద్దరికీ సంబంధం కనపడదు."

"నీదయవల్ల అట్లా అయినా బాగుండును."

"నాన్నకోకపం వచ్చింది మీబావగారిమీద."

"నిన్ను వదులుకున్నందుకా?"

"పెద్దకట్నం పోయిందే అని."

"సామెత చెప్పినట్టుంది."

పూర్తిగా పొద్దుపోకకుండానే ఇద్దరూ ఇంటిదారి పట్టారు. భైరవమూర్తిగారి మేడముందు రాధాకృష్ణమూర్తి గుడ్‌నైటన్నాడు.

సుందరం రాధాకృష్ణమూర్తి చెయ్యిపట్టుకున్నాడు.

"ఒక కప్ కాఫీ తాగిన తరువాత."

"కాఫీ! అవశ్యం"

ఇద్దరూ మూలగదిలో చేరారు. సుందరం లోపలికి వెళ్ళాడు, సరోజినితో రెండు కప్పులు కాఫీ తయారు చెయ్యమన్నాడు. అందుకని సరోజిని మూడు కప్పుల కాఫీచేసి తనకోకప్పు దాచుకుని మిగిలిన కాఫీ తెచ్చి ఇద్దరికీ ఇచ్చింది. తరవాత కొంచెం ఎడంగానుంచుని రాధాకృష్ణమూర్తిని పరీక్షచెయ్యటం మొదలు పెట్టింది.

రాధాకృష్ణమూర్తి కాఫీకాస్త రుచి చూచి కప్పుబల్లమీదపెట్టి "ఫైన్" అన్నాడు.

సుందరంకూడా కొంచెం తాగి మొహం చిట్లించి, "నాకు కాఫీ రుచి తెలీదురా ఖర్మం!" అన్నాడు

"సావిత్రికి అంతే, అన్నయ్యా. దానివన్నీ నీగుణాలే" అన్నది సరోజిని నవ్వుతూ. రాధాకృష్ణమూర్తి కొంచెంసేపు సరోజిని వంకచూసి, తలగోక్కుని కాఫీతాగటం సాగించాడు.

"ఈ కాఫీమాత్రం ధుమాగా ఉందిరా. యమగా ఉందనుకో! అద్భుతంగా ఉందంటేనమ్ము. ఎందుకూ? శెంగరంఅయ్యరు కాఫీకి నకలు. అసలుకు సరియయిన నకలు."

సరోజిని తల ఒకపక్కకు ఒరగేసి రాధాకృష్ణమూర్తిని చూస్తూ "పాపం, సావిత్రికి మంచి మొగుడయ్యేవాడు!" అనుకుంది.

"నేను పోతున్నాను. మీకింకేం కావాలి?"

"నీళ్ళు"—సుందరం.

"తాగటానికేనా?"—రాధాకృష్ణమూర్తి.

"తప్పకుండా! లేకపోతే ఈచేదుఇట్లాగే ఉండనీమంటావా ఏమిటి?"

సరోజిని బిగ్గరిగానవ్వుతూ పరిగెత్తిపోయింది.

రెండునిమిషాలపాటు స్నేహితులిద్దరూ మౌనంగా కూర్చున్నారు. చివరకు రాధాకృష్ణమూర్తికి మాట్లాడబుద్ధయింది.

"మీచెల్లెలికీ మీమేనకోడలికీ భేదంలేదంటావేంరా సుందరం?"

"ఆఁ?" అన్నాడు సుందరం పరధ్యానంగా.

"ఇద్దరికీ లక్షభేదం ఉంది."

"ఏమను?"

"మీచెల్లెలికీ. మీ-మీ-సావిత్రికీ—"

"ఏమిటి?"

"భేదం—లక్షభేదం—"

"ఏంభేదం?"

"ఉంది."

"ఎందుకుంది."

"ఎందుకులేదు."

ఇప్పుడు సుందరం దోవకొచ్చాడు.

"నాఆలోచనంతా పాడుచేశావు! ఏమిట్రా నువ్వు మాట్లాడుతున్నది?"

రాధాకృష్ణమూర్తి మళ్ళీ వెనక్కి వాదలుచుకోలేదు.

“సావిత్రి ఇంత ఉత్సాహంగా ఉండదు”

స్నేహితుడేం మాట్లాడుతున్నాడో తెలీక సుందరం “ఆc?” అన్నాడు.

“ఇంత మాట్లాడదు.”

“ఎవరు?”

“సావిత్రి.”

“సావిత్రంటే? ఓహో సావిత్రా? ఇంకా సావిత్రేమో ననుకున్నా!”

“ఇంత నవ్వ దసలు.”

“ఎవరు? సావిత్రేనా?”

“ఆ! అంటే సావిత్రి కాదు? సావిత్రి!”

“సావిత్రి నవ్వదా?”

“నవ్వదు.”

“ఎందుకు నవ్వాలి? నవ్వు నాలుగందాలచేటు”

రాధాకృష్ణమూర్తి తలగోక్కుని అకస్మాత్తుగా లేచి “గుడ్ నైట్” అని వెళ్లిపోయినాడు.

## 3

జరిగిన సంగతేమిటంటే రాధాకృష్ణమూర్తి మొదట సావిత్రికోసం ఉబలాటపడ్డప్పుడు తనమనస్సును ఆపిల్ల కర్పించుకున్నాడు. ఒకపిల్ల తనఅనుజ్ఞ లేకుండా తన మనసును ఎత్తుకుపోవటం అతనికి కొత్తఅనుభవం. అనుభవంలేనివాడు కనకనే పనిపెట్టుకొచ్చి సరోజిని తన మనస్సు ఆకర్షిస్తుంటే చూస్తూ ఊరుకున్నాడు. దానికి అతనికివ్వబడ్డ శిక్షేమిటంటే సరోజిని!

రాధాకృష్ణమూర్తి మాట్లాడుతున్నది వినిపించుకోకుండా సుందరం ఆలోచిస్తున్నదేమిటంటే తనచెల్లెలికీ సావిత్రికీ ఏంసంబంధం ఉండా అని. దానికా కారణం ఉంది. అతను సావిత్రిని సరిగాచూసింది కిందటిరోజు దయం, చెల్లెలిని సరిగా చూసిందంతకు పూర్వమే! మగవాడికి పెళ్లియావ లేనంతకాలం ఆడపిల్లలంతా ఒకటిగానే ఉంటారు. వాళ్ళిద్దరికీ కొంతపోలికకూడా ఉంటే చెప్పేదేమిటి?

అన్నిటికన్న ముఖ్యమైనవిషయం మొదటినించీ సావిత్రికి దిగులు తన్ను తనమామ కియ్యరనే.

—కొడవటిగంటి కుటుంబరావు.

## నిట్టూర్పులు

లోకములో ఇతరులకోసము స్వార్థమును త్యాగము చేయువారపురూపము....ఔదాసీన్యము మానవసహజము. లోకమునకు ప్రేమతో నిమిత్తము లేదు. దానికి కాలక్షేపము జీవాతువు సద్విచారముతో, కృత్రిమమో, హాలాహలమో, ఏదో ఒక సంతృప్తికోసము సంఘముతో కొట్టుమిట్టాడుచు యంత్రమువోలె వ్యక్తి ఖేలనమాడుచుండును. సుఖాకాంక్ష స్వప్నప్రాయము కావడమే కాకుండ నిరంతరము దురంతదుఃఖాల చివుకజేసే ఈ ప్రేమ నెవరు కాంక్షించెదరు........నేను క్షణికమయినా అనంతమొసగే విషాదసౌందర్యమూర్తినా........లోకములో గానమాలించు నంతవరకు రసాస్వాదమున ఆనందించి, తలలూపి తరువాత కాటువేసే సర్పాలుఉన్నవని గ్రహించలేనందులకు....మాటలతో మనసును జోకొట్టుమానవులున్నారని గ్రహించలేనందులకు ...ఎవ్వరిని దూషించవలెను. జీవిత మొకసాహసగీతి జీవితమొక నైతికసూత్రము ఒకటి హృదయము నుద్విగ్నముచేసి శోకానందమున ముంచెత్తివేయును. వేరొకటి జీవితిరాహస్యసత్యగ్రంథిని హస్తగతము చేయును. ప్రణయనిదానాన్నికన్న ప్రణయవిశ్వాసమునే విశేష మారాధింపనలవరచుకొందును. ప్రతిఫలములేని యానిత్యారాధనములోనే జీవితాంత నితాంతస్వర్గీయానందము నిరిసికొనును

—సహదేవ సూర్యప్రకాశరావు.

# విగతదేహి

౧

నాదె యటంచు దేహమున నాలుగుకీళ్ళు చలించునాళ్ళలో
నేదొ వృథాతికామ్యమునె యెంచుచు, రేయిబవళ్ళు గాలి నా
చ్ఛాద మొనర్తు మేడలను; సర్వము నీనవిలాసరూపమై
నీదె యటన్న నామమును నేడు వహించెను వింతవింతగా.

౨

కారణజీవినై యుగయుగాల బరిభ్రమణమ్ము జెందగా
నేరిచియుంట, నాతనువునే ప్రతిజన్మములోన నూహకుం
దూరని స్వర్గసౌఖ్యములతో మెలివెట్టదలంచుచుందు—ఆ
తిరె పునర్భవంబునకు దీయునో! నన్నొక వెఱ్ఱిజేయుచున్.

3

సర్వము వీడి లౌక్యపదసంగతి కావలయుందు. నాదరిన్
దుర్విషయానుభోగము లధోగతినొందు. అనీహబుద్ధి నీ
యుర్విబొనర్తు సత్క్రియల నొక్కెడ మిన్నగనంచు నెంచు నన్
ఖర్వ నొనర్చె దృష్ణయధికంబగుచున్, దనవానిజేయుచున్.

౪

ఏమి గడించుకొంటి ధరియించి అనేకవిచిత్రపాత్ర లే
నీమహి? ఎంతపూనికవహించిన ఆ యమృతంపుపాత్ర నా
కేమిలభించె నీవఱుతి విశ్లి మదాత్మ భ్రమించుచుంట యే
నీమనసేమొ! నిన్నెఱుగనేర విచిత్రకళాకలాపునిన్.

—సామవేదం జానకీరామశర్మ.



# హాస్యోదకము

## ౧

రామవరము బ్రాహ్మణాగ్రహారము. ఆ గ్రామములో రామసోమయాజులగారి కుమారుడు గోపాలము మంచి తెలివితేటలు కలవాడు. చిన్నప్పటినుంచి కూడా తనయీడు కుఱ్ఱవాళ్ళకు మొనగాడు. అయిదేండ్లు చెన్నపట్టణములో ఉండి, హోటలులలో భోజనముచేసి బి. ఏ. ఆనర్సుప్యాసయి ఇంటికి రావడమువల్ల ఇప్పుడాయనకు ఊళ్ళో మాటాపలుకుబడీ ఎక్కువయింది.

సోమయాజులుగారు మంచిశ్రోత్రియుడు. కొంచెము భూవసతికలవాడు. ఆఊళ్ళో హైస్కూలు పెట్టించవలెనని యత్నముచేసేటప్పుడు నడుముకట్టినవారిలో మొదటివాడు. "ఏమండీ బ్రాహ్మణాగ్రహారములో ఇంగ్లీషుబడి ఎందుకండీ! ఏ వేదపాఠశాలో, సంస్కృతకళాశాలో పెట్టించక మీవంటివారు ఈ ప్రయత్నము చేయడమేమిటి?" అని ఎవరో ప్రశ్నిస్తే ఆయన "నాయనా! నాలుగుబోస్లేరుఇంగ్లీషు ముక్కలువస్తేగాని బ్రదుకు తెరువులేని రోజులివి. ఏదో పెద్దలుసంపాదించి ఇచ్చినమాన్యాలుగాక, వేదాలూ శాస్త్రాలూచదువుకొని మేము ఆర్జించింది చిల్లిదమ్మిడీ కూడాలేదు. వర్ణాశ్రమధర్మాలు మారిపోయినవి. దేశకాలపాత్రాల ననుసరించి పోకుంటే ముందడుగు వేయడము మనతరమా?" అని అన్నాడు. ఏలాగయితేనేమి గ్రామములో హైస్కూలుసాగింది. ఆయనకొడుకు దానిలోనే స్కూలుఫైనలు ప్యాసయి ఇప్పుడింతవాడైనాడు. ఆనర్సుప్యాసయివచ్చినా ఆతనికి ఇంకా ఉద్యోగము దొరకలేదు.

గోపాలం సహపాఠులందరూ, హైస్కూలుచదువుతోపాటు, బ్రాహ్మణ్యముకూడా పూర్తిచేసి ముందరిజుట్లతో, సిగరెట్లు బీడీలతో తయారైనారు. పట్టణవాసముచేసి బి. ఏ. ఆనర్సుప్యాసయివచ్చిన గోపాలుడి తలమీద గోష్పాదమంతజుట్టుచూచి పిల్లకాయలేకాక వాళ్ళతలిదండ్రులుకూడా ఆశ్చర్యపడ్డారు.

చెన్నపట్టణమువంటి మహానగరములో అయిదేండ్లు ఉండి, మహామహుల ఉపన్యాసాలువిని, సభలలో సమితులలో మెంబరై, కొత్తకొత్తపుస్తకాలు చదివి సనాతనహిందూధర్మరహస్యములను సమగ్రముగా గ్రహించి ఇల్లు చేరాడు, గోపాలము. తనఉద్యోగము మాట ఎలాఉన్నా తనసహపాఠులను మంచిమార్గాన పెట్టడమునకు తగినయత్నము చేయాలనుకొన్నాడు. తానుగ్రహించిన సనాతనహిందూధర్మరహస్యములను తోడివాళ్ళలో ప్రచారముచేయ మొదలుపెట్టాడు. హిందూమతము ఎంతసనాతనమయిందో; ఈదేశాన ఎన్నోకొత్తమతములు మహాప్రవాహమువలె ప్రబలవేగముతో ముంచివేయడానికి వచ్చినప్పటికీ, ఇది తన ప్రత్యేకతను నిలుపుకొని, నాటిధాటిని ఏరీతిగా అతిక్రమించగలిగిందో, ఈమతమందున్న విజ్ఞానమేమిటో, అది ఏరీతిగా ఆచరణయోగ్యమయిందో, జుట్టుముడివలన, దేహమునకు ఏరీతిగా విద్యుచ్ఛక్తి కలుగుతున్నదో, బిళ్ళగోచీవల్ల లాభమేమిటో కందమూలఫలాదుల భక్షించడమువల్ల ఏరీతిగా రసాయనికశక్తి పెరుగుతుందో, ఋషులుమొదలైనవారికి మహత్వము ఎలాకలిగిందో మొదలైనసంగతులతో, గొంతెత్తి ఉపన్యాసాలు సాగించడముతోనే ఆఊళ్లో ఆబాలగోపా

లమూ విస్మితులై పోయినారు. అనతికాలములోనే ఆ ఉపన్యాసాలు పనిచేసినవి. కుఱ్ఱవాళ్ళలో జుట్టు మొదలుకొని త్రికాలసంధ్యావందనమువరకూ జరగవలసిన మార్పుజరగడము ఆరంభమయింది. కుఱ్ఱవాళ్ళల్లోనే గాక ఆడపిల్లల్లోగూడా స్నానాలు, ఏకాదశి ఉపవాసాలు ఆరంభమైనవి. ఇంగ్లీషుచదివినవాళ్ళు రెండో మదనమోహనమాలవ్యా అని, మామూలు పూర్వాచారపరాయణుల మనుకొనేవాళ్ళు రెండో ఉమామహేశ్వరపండితులనీ గోపాలాన్ని పొగడడము మొదలుపెట్టారు.

'హిందూధర్మపునరుద్ధరణమే దేశోద్ధరణము' అనే మాటతో యువకులలో వేడిపుట్టింది. అందరూ గోపాలము శిష్యులై స్వదేశమునూ, స్వధర్మమునూ ఉద్ధరించడానికి స్థిరసంకల్పులైనారు. పెద్దలందరూ గోపాలము చేస్తున్నపనిచూచి "సోమయాజులు యజ్ఞపురుషుడిలాంటివాడు. లక్ష్మిందేవమ్మగారు చల్లనితల్లి. ఆదంపతుల పురాకృతసుకృతము ఫలించి నేటికి పుత్రరూపేణా మూర్తీభవించింది. లేకుంటే ఈ పాడుకలికాలములో, పడుచువాడూ, ఇంగ్లీషుచదువుకొనికూడా ఇంతధర్మబుద్ధీ, ఇంతఆచారపరాయణతా కలిగి ఉండడము ఎక్కడైనా ఉన్నదా," అని గోపాలము తలిదండ్రులనూ, అతని వంశమునూ, అతనినీ, స్తుతించడము మొదలుపెట్టారు. గోపాలమంటే ఆచుట్టుపట్ల సాక్షాత్తు గీత ఉపదేశించిన గోపాలుడైనాడు. హిందూధర్మప్రచారిణీ, ధూమపాననివారిణీ, పూర్వాచారసంజీవిని మొదలైన సంఘాలు చాలావెలసినవి. వీటిధాటికి కాపులూ, కూలినాలిచేసి బ్రతికేవాళ్ళుకూడా బెదిరిపోయారు. ఒకనాడు మేదరిసుబ్బడు కల్లుతాగి ఇంటికి వచ్చి పెళ్ళాన్నికొట్టాడని వినగానే ఈసంఘసభ్యులలో కొందరు వాడింటికి వెళ్ళి ఏమిశిక్షవిధించారో తెలియదుగాని, మరునాడు ప్రొద్దుపొడవకుండానే ఆయిల్లాలు తనభర్తనుతీసుకొని పుట్టింటికి వెళ్ళిపోయింది. వెంకటస్వామి మిరపతోట కాపలాకువెళ్ళి సాయంత్రము తిరిగివస్తూ దారిలో గంజాయి బాగా పీల్చి మత్తెక్కి చంద్రమ్మవెంకయ్యపదము పాడుతుంటూ బ్రాహ్మణవీధిని వెళ్ళుతూ ఈసంఘసభ్యులలో ఒకడి కళ్ళబడ్డాడు. పాపము వాడి ముక్కూ, నోరూ, వారమురోజులదాకా నెత్తురుకారుతూనే ఉంది. వెంకటశాస్త్రికొడుకు బీడీకాలుస్తూ స్కూలుకువస్తుంటే గోపాలము చూచి ఆబీడీ ఆరిపోయేదాకా వాడిపెట్టి మీద చురకలువేశాడు. ఈవిధముగా పైసంఘాలు గారడివాడి మామిడిచెట్టులాగు పుట్టీపుట్టకముందే, పూచి, పండి, గ్రామమంతా వ్యాపించినవి.

ఈసారి గోపాలముదృష్టి మరొకవైపు ప్రసరించింది. గ్రామవాసులకు మానసికముగా తగిన ఉన్నతి లభించడానికి, తానుఉద్యోగరీత్యా వెళ్ళిపోయేలోగా, ఏదైనా శాశ్వతమైన నిర్మాణము ఏర్పాటుచేయాలని అతను తలపెట్టాడు. ఒకచిన్నగ్రంథాలయము ఏర్పాటు చేస్తే, పదిమందీకూడుతూఉంటారు; పత్రికలూ, పుస్తకాలూ, చదువుతారు; సభలు, ఉపన్యాసాలూ, జరుగుతవి. ఆరీతిగా ప్రపంచస్థితిగతులూ, మతవిషయములూ, విజ్ఞానవిషయములూ జనులలో వ్యాపించుతవి, అని అతనిమనసుకు తోచింది. ఇది మంచిసంకల్పమని అతని సహచరులుకూడా ప్రోత్సహించారు.

ఆహైస్కూలులో గ్రంథాలయమనే పేర ఒక పగిలిన అద్దాలబీరువా ఉన్నది. అందులో ఉన్నపుస్తకాలు, బుక్సెల్లర్సు హెడ్మాష్టరుగారికి స్పెసిమెన్ కాపీలుగా పంపిన వాచకాలూ, భూగోళశాస్త్రములూ, అట్టలుపోడి, పేజీలుచినిగి పాడైపోయిన వీరేశలింగంపంతులుగారి గ్రంథాలు కొన్ని, ఆంధ్రప్రచారిణి వారినవలలుకొన్ని, తప్ప మరేమీలేవు. వివేకానందస్వామి, రామకృష్ణపరమహంస, రవీంద్రనాథఠాకూరు బొమ్మలు చెదతినగా మిగిలినభాగాలుకూడా అందులో పడిఉన్నవి. దీనిని బాగుచేయడము మంచిదని గోపాలము యత్నముసాగించాడు. కావలసినంతమంది వెనక హాంగుదారులు సిద్ధమైనారు. డొనేషన్సులిస్టు, పుస్తకాలపట్టీ, చందాలజాబితా తయారుకావడానికి ఆలస్యమేమీ జరగలేదు.

డబ్బుఖర్చులేని పనిగనక హిందూధర్మపునరుద్ధరణమునుగూర్చి యువకులుచేసే ప్రచారాన్ని పెద్దలందరూ

ఆశీర్వదించి ప్రోత్సహించారు. కాని గ్రంథాలయమంటే డబ్బులేనిదే సాగనిపని గనక, ఈచందాల జాబితానుగూర్చిమాత్రము పెద్దలసానుభూతిగాని, తోడ్పాటుగాని శూన్యమై పోయింది. రెండుమూడురోజులలోనే ఈ చందాగోల ఆఊళ్లో పెద్దలకు, చేతిలో పుస్తకమున్న యువకుడు వీధినికనబడితే, తలుపులువేసుకోనేంత భయావహమై పోయింది. తనబుద్ధికుశలతలుగాని, తనపాండిత్యప్రకర్ష గాని, చేసేప్రయత్నము గొప్పతనము గాని లవలేశమూ పనిచేయనప్పుడు ఏమిచేయడమా అని గోపాలమునకు సందిగ్ధావస్థవచ్చింది. అతని శిష్యులలో ప్రముఖుడైన విశ్వనాథము కొంచెముసేపు ఊహించినట్లు ఊహించి "చూడు గోపాలమూ గ్రంథాలయానికి ఒక ఇల్లు ముఖ్యము. పదిమందిచేరడానికి సంసారులెవ్వరూ ఇల్లు ఇయ్యరు. ముందు ఇల్లు కుదిరితేగాని మనమేమీ చేయడమునకు వీలులేదు. హైస్కూలుదగ్గర ఒక ఇల్లుఉన్నది, చూశావా! ఆఇంట్లో కాపురముండే వారెవరూ లేరు. చాలాకాలమునుంచి పాడుబడిఉన్నది. అది లక్ష్మీనారాయణగారిది. ఆయనసంగతి నీకూ తెలుసును. ఈ ఊళ్లో మనబ్రాహ్మలంతా కట్టుగట్టి ఆయనను వెలివేశారు. ఆయన వసంతవరప్పాటిలో ఉన్నాడు. వడ్డీవ్యాపారమువల్ల పైసా కొంచెము గడించాడు. మనము సామదానభేదోపాయములు ఉపయోగించి ఆయనదగ్గర నుంచి ఆఇంటిని లాగగలిగితే తర్వాత పని సులువవుతుంది" అనిగోపాలానికి దారిచూపించాడు.

ఈమాటలువిని గోపాలము "విశ్వనాథం! ఇది చాలాసులువైనమార్గము మనప్రయత్నసాఫల్యము అనతిదూరములోనే నాకు కన్పిస్తున్నది. లక్ష్మీనారాయణ పిసినిగొట్టు. అయినా బహిష్కారాయుధముతో మనకు వశముకాకతప్పదు ఇల్లు ఇచ్చినాసరే. ఇంటికయ్యేడబ్బు ఇచ్చినాసరే. ఈరెండువిధాలా దారికిరాకపోతేడా, ఆఊరికరణము మాచెల్లెలి పినమామగారే. చెప్పేదేమిటిక! చాకలి బంపు, మంగలి రాడు, దుకాణముమీద సరుకు దొరకదు." అని పట్టరానిసంతోషముతో విశ్వనాథము వీపుమీద తట్టినాడు.

విశ్వనాథము చూపినదారి మంచిదే. కాని అందులో ఒకరహస్యమున్నది. ఆరహస్యము దూరానస్ఫురిస్తూ ఉన్న స్వార్థపరత్వము. లక్ష్మీనారాయణగారి. ఇంటివెనకనే విశ్వనాథముగారి మామిడితోటఉన్నది. లక్ష్మీనారాయణ ఆఊరు విడిచిపెట్టినతర్వాత ఆయిల్లు కొనవలెనని విశ్వనాథముతండ్రి తలపెట్టాడు. లక్ష్మీనారాయణను ఆఊళ్లోనుంచి వెళ్లగొట్టడానికికూడా ఈసంకల్పమే ప్రబలకారణముగా విశ్వనాథముతండ్రి పనిచేశాడని కొందరంటారుగాని నిజము దేవుడికి తెలియవలె. తర్వాతమాత్రము ఇల్లుకొనడానికి ఒకటిరెండు సార్లు లక్ష్మీనారాయణగారి దగ్గరికివెళ్లిమాట్లాడడము కూడా తటస్థించింది. లక్ష్మీనారాయణ చిరునవ్వు నవ్వుతూ "మీరు మంచిశ్రోత్రియులు. పల్లెటూరియింటికోసము మీదగ్గరడబ్బుతీసుకోవడము నాకు సుతరామూ ఇష్టము లేదు." అని సవినయముగా చెప్పాడు. ఈ మాటతో విశ్వనాథముతండ్రికి ఆశతోపాటు, లక్ష్మీనారాయణకు తనయందున్నభక్తిశ్రద్ధలపైని విశ్వాసము కూడా ఎక్కువయింది. తోటలో రకరకాలచెట్లు నాటించి మంచియేర్పాట్లుచేశాడు. ఇల్లుకట్టడానికి తోటలో జాగాలేదు, ఈఇల్లుకలిస్తే తోటా వృద్ధిచేయవచ్చును. కట్టినయిల్లు శ్రమలేకుండా ఏర్పడుతుంది అని ఆయనసంకల్పము. కాని రెండోసారి మాట్లాడినప్పుడు లక్ష్మీనారాయణగారు "ఆయిల్లు నిన్నటిదీ మొన్నటిదీ కాదు. తరతరాలనుంచి ఉన్నది. ఇప్పుడు దానిని అమ్మవలసిన అవసరమూ కన్పించడములేదు. అదీగాక మాతండ్రిగారు పరమపదించేటప్పుడు నాతో 'నాయనా! ఎన్నికష్టాలు వచ్చినా ఆఇల్లుమాత్రము పరులపాలు చేయకు. అది మనకు తరతరాలనుంచి వస్తున్నకాణాచి.' అని చెప్పాడు. ఆయిల్లువదలిపెట్టడము నాశక్తికిమించినపని. మీరు ఇంకేమిచెప్పినా నేను చేతులుకట్టుకొని నిర్వహిస్తాను. ఈమాటమాత్రము ఇక చెప్పకండి." అని ఖచితముగాచెప్పాడు. ఈమాటలకు విశ్వనాథము తండ్రి మనసులో ద్వేషముఉన్నా పైకి ఏమీ అనలేక పోయినాడు. ఆయన అనంతరము కొడుకు విశ్వనాథము తండ్రిగారి సంకల్పము ఈడేర్పవలెనని ప్రయత్నించాడు కాని లక్ష్మీనారాయణను లొంగదీసే సాధనముదొరక

లేదు. ఇప్పుడు గోపాలము సహాయముతో ఈపని సాధించవలెననితలంచి ఈదారితీశాడు. గోపాలానికి ఇదంతా తెలియదు. పనిపాటలతో కాలక్షేపము చేసుకొనే పల్లెటూరివాళ్ళకు గ్రంథాలయపు మోజు మాన్పాల్సి వచ్చినట్టే నని విశ్వనాథము తలంపు. గోపాలము ఉద్యోగముకోసము ఊరువిడిచి వెళ్ళకతప్పదు. తర్వాత "నంకో రాజా భవిష్యతి" చూతాము మనతోటి సంగతి, అనే పద్ధతిమీద ఉన్న విశ్వనాథము గోపాలముతో "ఈలైబ్రరీకి అయ్యేసొమ్ములో సగము లక్ష్మీనారాయణ పేరట ఇవ్వనేమన్నలిస్టులోచేర్చండి. ఎలా ఇవ్వడో చూస్తాను. లేకుంటే ఈఊళ్ళో ఇల్లువాకిలి ఉండనిస్తామా?" అన్నాడు. గోపాలమూ సరే నన్నాడు. ఇక యువకులమాట చెప్పేదేమిటి? అందరూ కలసి వసంతవరప్పాడు వెళ్ళడానికి నిశ్చయించారు.

## ౨

వసంతవరప్పాటికి మరోపేరు వసంతాపురము. అది చాలా చిన్నగ్రామము. బ్రాహ్మణలయిండ్లు రెండో మూడో ఉన్నవి. ధనవంతులైన సంసారులుకూడా లేరు. అలగాజనము ఎక్కువ. ఊరి కానుకొనే మాలగూడెము ఉన్నది. ఆఊళ్ళో లక్ష్మీనారాయణగారే కొంచెము పెద్దసంసారి. కరణముగారియిల్లు ఊరిమధ్య పెరుమాళ్ళ స్తంభముదగ్గర ఉన్నది ఇంకోవ్యాపారులఇల్లుఉన్నది. ఆయన లక్ష్మీనారాయణగారిదగ్గర గుమస్తా.

లక్ష్మీనారాయణగారిది పూరిల్లు. పేడతో అలికి ముగ్గుపెట్టి పరిశుభ్రముగా ఉన్నది. ఇంటిముందు రెండు వీధి అరుగులు ఉన్నవి. ఇంటిచుట్టు కోణిదెకొయ్యలతో కంచెకట్టారు. ఇంటికానుకొనే ఉత్తరపువైపున ఒక పాక ఉన్నది. అందులో పశువులుఉంటవి.

లక్ష్మీనారాయణగారు ఆచుట్టుపట్లఉన్న సంసారులకూ, కూలినాళ్ళకూ అప్పులిస్తాడు. పెద్దపెద్దపట్టణాలలో మార్వాడీలు చేసేపనే ఆయన ఆపల్లెటూళ్ళో చేస్తున్నాడు. రూపాయికి నెలకు ఒకఅణా వడ్డీచొప్పున పదిరూపాయలకన్న ఎక్కువ ఎవరికీఇయ్యడు. అలగాజనముదగ్గర ఏనెలకు ఆనెలవడ్డీ తప్పకుండా పుచ్చుకుంటాడు. తీపివేతలుగాని, కొట్టివేతలుగాని ఏమీ ఉండవు. అయినవడ్డీ నిక్కచ్చిగా రావలసిందే. ఆయన దగ్గర అప్పుఅంటేభయమేగాని, ఆప్రాంతాల అంత కన్నాదిక్కు లేదు. కాబట్టి పాటకజనము ఆయనదయ కోసము పాకులాడుతుంటారు.

లక్ష్మీనారాయణగారి వయస్సు షష్ఠిపూర్తిఅయింది. చర్మముకప్పిన అస్థిపంజరములాగు రక్తమాంసహీనమైన ఆయన శుష్కశరీరముచూస్తే ఈ బ్రాహ్మడు కడుపునిండా తిండికూడా తినడామేమిటని తోస్తుంది. ఆశరీరానికితోడు మెడలో రుద్రాక్షలతావళమూ, పెరిగినగడ్డమూ, బట్టతలా, మనిషిలో జీవరసము గాని, దయాదాక్షిణ్యాలుగాని లేవనేదానను ధృఢపరుస్తవి. గానుగలోపడి నలిగినలిగి తనలోని రసాన్ని వెలువరించి నుసినుసై, చివరకు తానేవంటచెఱుకై ఆరసాన్ని కాచి శుష్కముచేసే చెఱుకువంటిది ఆయనబ్రదుకు. డబ్బు కోసము తనదగ్గరకు వచ్చేమానవులను పీల్చిపిప్పిచేయడానికి తనలోని మానవత్వమునూ, మార్దవమునూ పిండి ఇచ్చివేసి సాహుకారుతనము సంపాదించాడు. అందుచేత ఆయనవ్యాపారము ఆయన రూపురేఖలలో కూడా మూర్తిభవించింది. ఆయనవాలకముచూస్తే, మానవసమాజములోని కారుణ్యమును నాశనముచేయడానికి అభిచారహోమముద్వారా తయారైన బుఱపిశాచమువు కాబోలునని తోస్తుంది. అయినా ఆయనలో దయలేకపోలేదు. అది ఇతరులకు దుర్లభముగా ధనపిశాచి కౌగిటిలో ఉక్కిరిబిక్కిరౌతున్నది.

వేసవికాలము. అప్పుడే ప్రొద్దుపొడిచింది. లక్ష్మీనారాయణగారు దంతధావనాదికము నిర్వర్తించుకొని, పైఅంగవస్త్రముతో, వచ్చి వీధిఅరుగు చాపమీద కూర్చున్నాడు. ఆయనముందు ఒకసందుగాపెట్టి ఉన్నది. అంతట్లోనే గుమాస్తావచ్చి తనయేటవాలు వ్రాతబల్లదగ్గరకూర్చుని, ఏవోఖాతాబుక్కులు, పక్కనున్న జాజిచెక్కల బీరువానుంచితీసి బయటపడవేసి సులోచనాలు తుడుస్తూ భక్తచింతామణిలోని పద్యాలు మెల్లగా గొనుగుకొంటున్నాడు.

అప్పుడే జనముకూడా కొంతమంది వచ్చారు. కొందరు మాలవాళ్ళు అరుగులపక్కనా, నడవలోనూ ఉన్నారు.

కొంతసుందివడ్డీ కొంత తీసివేయవలసిందని బలవంతపెట్టడముకోసమూ, కొంతమంది తమకున్న యిబ్బందులు చెప్పుకోవడానికీ వచ్చినట్లు కనబడుతుందిగాని, వాళ్ళ నాలకము పట్టిచూస్తే ఋణము తీర్చడానికి ఒక్కరూ వచ్చినట్లు కనబడదు.

లక్ష్మీనారాయణ ఏదో ఖాతాబుక్కుతీసి చూస్తున్నాడు. గోపాలము తనగుంపుతో అక్కడికి సిద్ధమైనాడు. అపరిచితులైన యువకులగుంపు రావడముచూసి లక్ష్మీనారాయణ కొంచెము చిడిముడిపడ్డాడు. గుమాస్తా మాత్రము 'రండి దయచేయండి' అని ఆహ్వానించాడు.

వచ్చినవారందరూ అయిదారుగురున్నారు. వచ్చి అరుగుమీదకూర్చున్న లక్ష్మీనారాయణగారికి నమస్కారము చేశారు. ఆయనముఖము ఎందువల్లనో నల్లబడిపోయింది. అయినా మనస్సులోనిపికరు బయటపడకుండా మర్యాదకు "రండి కూర్చోండి" అన్నాడు.

అందరూ అరుగుమీద సర్దుకొనికూర్చున్నారు.

"ఏవూరి నుంచి వస్తున్నారు?" అని అడిగాడు గుమాస్తా.

"రామవరమునుంచి."

గుమాస్తా మళ్ళీఒకసారి తనసులోచనాలు తుడుస్తూ "ఏమిపనిమీద?" అని ప్రశ్నించాడు.

గోపాలము గుమాస్తావైపుచూస్తూ జనుల అజ్ఞానమూ, గ్రంథాలయముల అవసరమూ, ఉపయోగమూ, తాము చేయదలచుకొన్న కార్యము జనులకు ఏవిధముగా విజ్ఞానసాధనమవుతుందో, మొదలైన సంగతులతో కొంచెం ఉపోద్ఘాతముసాగించి తాను చేసుకున్నలిస్టు లక్ష్మీనారాయణగారిముందు పడవేయడానికి ఇటు తిరిగాడు. ఇంతవరకూ గుమాస్తాతో మాట్లాడుతూఉన్నా, తనమాటలు లక్ష్మీనారాయణను ఉద్దేశించే అని, అతగాడు తన ఉపన్యాసముతో లొంగితీరుతాడని గోపాలముతలంపు. కాని ఉపన్యాసము దానిపాళాన అది జరుగుతునే ఉన్నది. లక్ష్మీనారాయణమాత్రము పెడమొగముపెట్టి ప్రక్కన ఉన్నముసలిదానితో మాట్లాడుతున్నాడు. గోపాలము చందాలిస్టు ఇటుపడవేయడానికి తిరిగేటప్పటికి లక్ష్మీనారాయణ ఆముసలిదానితో "చూడు నన్నుచంపకు. ఏదో కొంతఇచ్చిమాట్లాడడము మంచిదిగాని మొదటనే బేరమా? అసలు ఫాయిదాలతో సిబాకి ఏడురూపాయల రెండణాలయింది ఆరెండణాలుకాదుగదా ఒకదమ్మిడీ కూడా నచ్చినాసరే నేను తగ్గించను." అంటున్నాడు.

గోపాలము ఏమీమాట్లాడలేదు. రెండణాలు తీసివేయడమునుగూర్చి ముసలిదానికి లక్ష్మీనారాయణకు హోరాహోరి వాగ్వాదముజరిగింది. వారిద్దరూ స్థిరసంకల్పముతో నేఉన్నారు. ముసలిది తగ్గించకపోతే వీలు లేదంటుంది. లక్ష్మీనారాయణ ససేమిరాఅంటాడు. ఈ వాగ్వాదముతో తనపని ఆలస్యమవడముచూచి గోపాలము ఇక ఊరకుండలేక 'మాసంగతి' అని రెండుమూడుసార్లుఅన్నాడు. అన్నప్పుడల్ల ముఖము ఇటుత్రిప్పి సరే ఇదిగో—అనిఎవరితోనో సంభాషణకు దిగేవాడు.

గోపాలానికి అసహ్యంతోపాటు కోపము కూడా కలుగుతున్నది. అవసరముగనుక ఏమీఅనలేక పోయినాడు. అదీగాక వచ్చేది స్వల్పముకాదు. తనప్రయత్నమంతా దీనిమీద ఆధారపడిఉన్నది. అందువల్ల లేని సహనము తెచ్చుకొని ఏదో 'ముమ' అనిపించుకొని వెళ్ళుదామని చూస్తున్నాడు. లక్ష్మీనారాయణ ముఖము ఇటుకేసిత్రిప్పకుండా అలవనానుకొని కూర్చున్న మాలలచ్చిగాణ్ణి చూచి "ఏమిరా! నీదుంపతెగ, నన్ను ఏమి తిప్పలు పెడుతున్నావురా! తీసుకొన్న రెండురూపాయీలూ ఇవ్వకపోవడము అలాఉండగా వడ్డీకూడా జమలేదు. పైగా మళ్ళీ డబ్బు ఇమ్మని వచ్చావా?" అన్నాడు.

లచ్చిగాడు వెంటనే "వడ్డీతేకుండా వస్తానా?" అంటూ బట్టకొంగుముడివిప్పి మూడణాలుతీసి అక్కడపెట్టాడు.

"మూడు నెలలవడ్డీ ఏది?" అన్నాడు లక్ష్మీనారాయణ ఆడబ్బులుతీసి లెక్కపెట్టి పెట్టిలో వేసుకొంటూ.

"కామందులోరు రచ్చించాలి. ఈమూడణాలైనా వారమురోజులనుంచి తిరిగి తిరిగి బతిమాలితే ఆయన కడుపుచల్లగుండ ఏలాగో ఈవాళ ఇచ్చాడు.

"అల్లాగే తక్కినడబ్బులుకూడా తేలేకపోయావా మరి?"

"కామందులోరిదగ్గర మాటబడనామీ పడతానా! చూశాను బాబయ్యా! ఏంచేసినా లాభం లేకపోయింది. ఈనాళ్ళ కూటికి గింజలుకూడాలేవు. పిల్లలు మలమలమాడుతున్నారు. తమ రేదైనా దయచేస్తేఉంది. లేకపోతే నాతిప్పలు పెరమాళ్ళకెఱుక."

"అబద్ధమాడతా వేమిరా? అదిగో ఆవైపున ఒక ముడిఉన్నది. విప్పు." అని తలఊపుతూ కళ్ళెఱ్ఱచేసి అన్నాడు లక్ష్మీనారాయణ.

రెండోముడి ఇంటికి గింజలు తీసుకొని వెళ్లడానికని ఉంచుకొన్నడబ్బులు లక్ష్మీనారాయణ అప్పుఇస్తాడనే నమ్మకము అంతగాలేక మరోచోట అప్పుతెచ్చిన అరణాలలో మూడణాలు దాచా డానిరుపేద. అది యీ పిసినిగొట్టుకంటబడకుండా ఉండలేకపోయింది. రెండోముడి కనబడకుండా ఉండలేకపోయిన తనశక్తిహీనతను లచ్చిగాడు కొంచెము అభిమానపడుతూ "కామందులోరు అల్లా సెలవిస్తే గరీబువాళ్ళము బతికేదెల్లా బాబయ్యా" అంటూ ఆముడి రొంటిన దోపడానికి యత్నించాడు.

"అయితే నీవు చాలాఘరానామనిషి వన్నమాట!" అని లక్ష్మీనారాయణ బజారువైపుచూచాడు. పశువులను అడవికితోలి అప్పుడేపకీరు గుమ్మములోకి వచ్చాడు. లక్ష్మీనారాయణ "ఒరే, పకీరూ! ఇల్లా ఒకసారి వచ్చి ఈలచ్చిగాడి రొంటిన ఉన్న డబ్బులమూట విప్పి చూడరా" అని పిలిచాడు.

పకీరువచ్చి లచ్చిగాడిని ముట్టుకొని డబ్బులమూట విప్పిమూడణాలు తీసి కామందుచేతి కిచ్చాడు. కుక్కిన పేనైపోయి లచ్చిగాడు మరిమాట్లాలేదు.

పకీరు పల్లెటూరితురక. అంటే పేరుతప్ప హిందువుడికీ వాడికీ భేదమేమీ లేదు. వాడే లక్ష్మీనారాయణగారి నమ్మినబంటు, పశువులకు మేతవేయడమూ, గదిలో ఉన్న పొట్లూతవుడూ జాగ్రత్తగాతీసి వాటికి పెట్టడమూ, పాలుతీయడమూ, మొదలైన పనులన్నీ వాడేచేస్తుంటాడు. కాని బాకీలు వసూలుచేయడమే ప్రధానమైనపని. వాడు మహమ్మదీయుడు గనుక మాలవాణ్ణి ముట్టుకోవడానికి సందేహించలేదు. మాలవాణ్ణి ముట్టుకొన్నా వాడు మహమ్మదీయుడు గనుక ఇంట్లో నౌకరీ చేయించుకోవడానికి బ్రాహ్మడికి ఏమీ సంశయము కలగలేదు. నౌకరీకి కావలసింది నమ్మకము గాని మతముకాదుగదా!

పకీ రిచ్చిన డబ్బులు పెట్టిలోవేసుకొని లక్ష్మీనారాయణ గుమాస్తాతో "చూడండి లచ్చిగాడి ఖాతాకు వడ్డీ జమకట్టండి" అనిచెప్పి "మళ్లా డబ్బుకావాలని చంపుతున్నావు. ఏమి కావాలేమిటి?" అని లచ్చిగాడిని అడిగాడు.

లచ్చిగాడు నుదుటచేతులు జోడించి మొక్కుతూ "ఒకరూపాయి యిప్పించండి బాబూ? మీకాళ్ళకు మొక్కుతాను" అన్నాడు.

"ఎందుకురా! డబ్బంటే తాగాలని బుద్ధిపుడుతుంది. అవసరమా ఏడుపా! అడిగినప్పుడల్లా ఇస్తుంటే—"

"అవసరములేకుంటే వస్తానా బాబూ?"

"సరే అర్థరూపాయి తీసుకొనివెళ్ళు"

దీనినిగూర్చి కావలసినంత హంగామా జరిగింది. తన యిబ్బందులన్నీ చెప్పుకొని ఒట్లుపెట్టుకొని సాక్ష్యముకూడా చెప్పించి చివరకు పన్నెండణాలు తీసుకోవడానికి లచ్చిగాడు ఒప్పుకొన్నాడు.

అప్పటికి పదిగంటలు దాటింది. గోపాలము కొంచము చిరాకుపడుతూ, చందాలపుస్తకము తీసి ఎదుటఉంచి "చూడండి. చాలాపొద్దెక్కినది. మేము మళ్ళా అమాంత నడచి ఎండలో వెళ్ళాలి. ఏదో మాసంగతి తెలిస్తే దాం సాగుతాము మరి!" అన్నాడు.

ఆపుస్తకము తీసికొని క్రిందికీమీదికీ రెండుమూడుసార్లు పారజూచి తిరిగి ఇచ్చివేసి ఒక నిట్టూర్పు విడిచి "చూడండి. పెద్దవాళ్లము మేమేమిస్తాము చెప్పండి" అన్నాడు లక్ష్మీనారాయణ.

"పెద్దవాళ్ళు ఇవ్వకపోతే పిల్లవాళ్ళు ఇస్తారా! ఇవ్వడానికి వాళ్ళదగ్గర డబ్బుఎక్కడిది?" అన్నాడు గోపాలం.

"అదికాదు ఇన్నాళ్ళదాకాలేనిదీ గ్రంథాలయము అవసరము ఇప్పుడేమివచ్చింది. ఏవిజ్ఞానము లేకపోయినా

దేవుడంటేభక్తి, పాపమంటేభీతీ పల్లెటూళ్ల జనానికి లేకపోలేదు. పత్రికలూ, పుస్తకాలూ చదివితేనేగాని జీవనము గడవదా! మనతాతముత్తాతలు ఏగ్రంథాలయాలుపెట్టి ఏపత్రికలు చదివారు? అదీగాక ఎవళ్ళకో చదువుకొనేవాళ్ళకుగాని ఈపాదరబందీ అంతా మాకెందుకు?''

''చదువుకొనే వాళ్ళకోసమే. రోజూ మీవంటి వాళ్ళువచ్చి చదువుకోక తప్పదనే నిర్బంధమేమీ ఉండదు. లెండి.''

''నేను చదువుకోవడముకాదు. పిల్లా మేకా లేని వాణ్ణి నేను దీనికి ఏమిస్తానుచెప్పండి?''

''పిల్లా మేకా ఉన్నవాళ్ళు చూశారా మేమే మీయగలము? అంటారు. లేనివాళ్ళు మేమెందుకు ఈయడమంటారు. ఎలా చెప్పండి?''

''సరే. ఇప్పుడదంతాఎందుకు? ఏదో అంత దూరాన్నుంచి వచ్చారు గనుక ఏదో వేయక తప్పుతుందా! ఒకపావలా వేస్తున్నాను. మళ్ళా ఒకసారి మీరువచ్చినా సరే లేకుంటే వెనకనుంచి నేనే వీలుచూచి పంపుతాను.''

గోపాలానికి గొంతువరకు కోపము వచ్చింది. నోటమాట రాలేదు. విశ్వనాథము ''ఈపావలాడబ్బుల కోసమేనా మేమింతదూరము కాళ్ళీడ్చుకుంటూ వచ్చింది?'' అని అన్నాడు.

''పావలాఅంటే అంతతక్కువలోలేదు. చూచారా అరణాలు రాబట్టడానికి మీయెదుటనే ఎంతహంగామా జరిగిందో ఇందాకట'' అన్నాడు లక్ష్మీనారాయణ.

గోపాల మిక ఊరుకుండలేక ''ఏపాపమెరగని ప్రజలను పీల్చిపిప్పిచేసే సంపాదించేడబ్బులో కొంతభాగము ఆపాపప్రాయశ్చిత్తానికి ఇవ్వడముమంచిది'' అన్నాడు.

''ప్రజలను పీల్చిపిప్పి చేయడమేకాదు. చేసినపాపాలింకా ఎన్నోఉన్నవి. లేకుంటే ఒకఊరినుంచి మరో ఊరికి కాపురము మార్చడమెందుకు వస్తుంది?'' అని విశ్వనాథము కొంచెము దురుసుగా అన్నాడు.

''కాపురము మార్చడమేమిటి?'' అన్నాడు వెలవెలబోతూ లక్ష్మీనారాయణ.

''మీసంగతి ఎవరికీ తెలియదనుకుంటున్నారు. కాబోలు?'' అన్నాడు విశ్వనాథం.

''ఏదో చందాకువచ్చారు మీరు. తక్కిన గొడవలన్నీ ఎందుకిప్పుడు?'' అన్నాడు లక్ష్మీనారాయణ.

''మనిషినిబట్టి గొడవలున్నవి. రామవరపు భాగవతము వసంతవరములో కూడా జరిగితేనేగాని మీసంగతి నీకు తెలిసిరాదు. ఈ ఊరికరణము మాచెల్లెలి పినమామగారే. తెలిసిందా! నీసంగతి మాకు తెలుసుగాని మాసంగతి నీకు తెలియదుగనక చెప్పాము. పేదవాళ్ళ నెత్తురోడ్చి కూడబెట్టిన డబ్బు వడ్డీతో సహా కక్కినదాకా విడిచిపెట్టడమంటూ ఉండదు.'' అన్నాడు గోపాలం.

లచ్చిగాడు అక్కడనే ఉన్నాడు. తనదగ్గరనుంచి ఈబ్రాహ్మణుడు బలవంతముగా డబ్బులు లాగుకొన్నాడనేకోపము వాడిమనసులో ఇంకాచల్లారలేదు. వాడు కొంచెము మెల్లగా ''నిజమే. పేదవాళ్ళ నెత్తురుపీల్చే ఈయన ఇంతవాడైనాడు. నాదగ్గర కూటికిలేదు బాబో అంటుంటే మిగిలిన చిల్లర ఎల్లాలాగుకొన్నాడో కనబడలేదూ?'' అంటూ తక్కినవాళ్ళకేసి చూచాడు. వాళ్ళు కూడా సైగలమూలకంగా తమసమ్మతి వెల్లడించారు. ఇది చూచి విశ్వనాథము మరింత ఉత్సాహముతో ''నీవు మరచిపోయినావేమో రామవరములో నిన్ను వెలివేసిన సంగతి! ఒకసారి ఆచరిత్ర అంతా జ్ఞాపకము చేయమంటావా?'' అన్నాడు.

అకారణముగా ఈ యువకు లింతకోపము తెచ్చుకోడానికి కారణము తెలియక లక్ష్మీనారాయణ కొంచెము కలవరపడ్డాడు. అనుకోని ఈసంఘటన అతనిమనసులో బెదరు పుట్టించింది.

లక్ష్మీనారాయణ వెలిసంగతి ఇక్కడ కొంచెము చెప్పడము మంచిది. ఆయనకు ఒక్కతే చెల్లెలు. దైవవశమువలన చిన్నప్పుడే వశముతప్పి ఆమె అత్తవారింటిలో పోషించేదిక్కు లేక అన్నగారిల్లుపట్టింది. పిల్ల కొంచెము కన్నుమిన్నూ తేరైనది. అందులో ప్రథమయౌవనము. ఆయౌవనప్రవాహమునకు ఆచారనియమాదులు అడ్డు నిలువలేకపోయినవి. పడుచుదనపుదుడుకు ఆమెను గృహత్యాగినిగా జేసింది.

ఆ మేతప్ప లక్ష్మీనారాయణను మరెవ్వరూ 'నా అన్నవారు' లేరు. అదీగాక పసితనమునుంచి ఎంతో గారాబముగా చేతులార పెంచి పెద్దదాన్నిచేసి పెండ్లి చేశాడు. దైవయోగము! యావజ్జీవమూ ఆపిల్లకు అన్నగారింట్లే దిక్కయింది. కన్నమమతకన్నా పెంచిన మమత పెద్ద. ఎంతో కష్టపడి తిరిగి తిరిగి వెదికి వెదికి చెల్లెలిని తీసికొనివచ్చి ఇంటిలో పెట్టుకొన్నాడు.

పల్లెటూళ్ళో ఏ సంగతి దాగదు. అందులో ఇతరుల వెలితి వెల్లడిచేయడానికి వేలకొలది సంజయులు బయలుదేరుతారు. అసలుసంగతి ఏమైనా చిలవలతో పలవలతో లక్ష్మీనారాయణదుర్యశోలత లోకవ్యాప్తమయింది. కొందరు దానికి దోహదము చేశారు. కొందరు దానికింద ఆటలుసాగించారు. కొందరు అసహ్యపడ్డారు. కొందరు కోపగించారు. కొందరు ఆశ్చర్యపడ్డారు. పిల్లాజెల్లా కలవాళ్ళు అయ్యోపాపమన్నారు. గడుగ్గాయలు ఛీఛీ అన్నారు. ధర్మమూర్తులమను కొనేవాళ్ళు ప్రాయశ్చిత్తమో ప్రాయశ్చిత్త మన్నారు.

లక్ష్మీనారాయణ మొదట కంగారుపడ్డాడు. వయసువచ్చినదాక పెళ్ళిచేయకుంటే ఆడపిల్లలు అదుపు తప్పుతారట! అందుకని ముక్కుపచ్చలారనప్పుడే ఒళ్ళో కూర్చోబెట్టుకొని తల్లిగారే తలంబ్రాలు పోస్తుంది. కాని చిన్నప్పుడు భర్తపోతే ఆపసిపిల్ల యావజ్జీవమూ నియమముగా తన బ్రతుకు బండలుచేసుకోవాలట! ఆహా! ఏమిధర్మము! ఏమిసంఘము!! ఏదో పొరపాటున వయసువచ్చినపిల్ల ఒకమాటు తప్పుచేస్తే "నీ యావజ్జీవమూ తప్పులుచేస్తూఉండు" అని వదిలిపెట్టడము ఏమిన్యాయమో! అసలు నిజానికి హిందూ సంఘము దురాచారాలచేత, పురోహితుల స్వార్థపరత్వముచేతా లోలోపల కుళ్ళిపోయింది. తప్పతాగి రోడ్డుమీద పడిపోతే, ఆయన ఏ శ్రీమంతుడో, ఏ అధికారో అయితే ఎవ్వడూ నోరెత్తలేడు. ప్రస్తుతము సంఘమును పాలిస్తున్నది ధనపిశాచిగాని శ్రుతులుగావు, స్మృతులుగావు, ధర్మముకాదు. నేటి మానవస్వభావములో త్యాగదాక్షిణ్యములు చాలావరకు రూపు మాసిపోయినవి. ఎవరో మహానుభావులు ఇంత విశాలజగత్తులో ఉండకపోరు. కాని మానవుడు స్వార్థపరుడైనప్పుడూ, జాతీయతను చంపి ఆచారపిశాచి తాండవమాడసాగినప్పుడూ, సంఘధర్మమనేది ఇతరుల సంబంధములోనే తనసంబంధములో కాదని మానవుడనుకొనడము వింతకాదు. ప్రస్తుతము కలిలో ధర్మగోవుకు ఒక్కటేకాలు ఉన్నదట. కాని ఉన్న ఆ ఒక్కకాలితో పేదవాడి మొగముమీద తన్నుతూ, ఆ ధర్మగోవు తన వాడికొమ్ములతో ధనవంతుల యినపపెట్టెలకు కాపలా కాస్తున్నది. మెరపతోటలోని 'దిష్టిబొమ్మలు'లాగు దేవుడూ, మతమూ, ధర్మమూ అనేవి దుర్బలులను వాడలగొట్టడానికి తెలివిగల శ్రీమంతుల అధికారమును నిలపడానికి ఉపయోగపడుతున్నవి. తోటి మానవుణ్ణి చూస్తే జాలీ, కనికరమూ, విశ్వాసమూ పుట్టడానికి బదులు అసూయా, ద్వేషమూ, మోసమూ కలుగుతున్నప్పుడు ధర్మశాస్త్రగ్రంథాలు చింపి వాటి పేజీలలో మసాలాయీలు పొట్లాలు కట్టుతున్నారంటే ఆశ్చర్యములేదు. కోపమురావడానికి కారణము లేదు. మతపిశాచి కాళ్ళక్రింద నలిగిపోతూఉన్న జాతీయత నెత్తిమీద కోట్లకొలది భగవద్గీతలూ, ఉపనిషత్తులూ వేసి లాభమేముంటుంది? ప్రపంచము నాగరికతలో కొట్టుకొని పోతున్నది. ఈ ప్రవాహము ముందు ప్రాతదున్నది ఆగడములేదు. మనకు సంబంధములేదని దూరముగా ఉండడానికికూడా దేనికీ బలము చాలదు. ఇటువంటప్పుడు స్వభావమూ మారాలి. ధర్మమూ మారాలి. లక్ష్మీనారాయణ మనస్సులో ఈ ఊహలు కలిగినవో లేవో చెప్పడముకష్టము. కాని అతగాడు సంఘపుగోలనుమాత్రము లెక్కపెట్టలేదు. "ఈ సంఘమువల్ల వచ్చేదేమిటి, పోయేదేమిటి? సంఘముకోసము చెల్లెలిని విడిచిపెట్టితే మూర్తీభవించిన స్వార్థపిశాచములాగున్న ఈ సంఘము తనకష్టములకు అక్కరకు వస్తుందా? అదీగాక చెల్లెలిని విడిచిపెట్టిన మాత్రాన వచ్చినవాడు పోతుందా? పిల్లపోయినా పురిటివాసనపోదు. బాగుచేయాలంటే పరిత్యాగముకన్న ప్రేమేఎక్కువ సంసాధనము." అని అనుకొని ఉంటాడు. పొరపాటున తప్పటడుగువేసిన ఒకవ్యక్తిని క్షమించడముకోసము ఆయన ఎంతో శ్రమపడవలసివచ్చింది.

సంఘమును ధిక్కరించినందుకు వెలివచ్చిపడ్డది. ఏదో పెద్దతలకాయ లన్నవాళ్ళను మంచి చేసుకోవడానికి కూడా లక్ష్మీనారాయణ యత్నించలేదు. పల్లెటూళ్ళలో పట్టుదలలెక్కువ. చాకలి బట్ట లుతకడమునకు రాలేదు. మంగలి ముఖము తప్పించాడు. సరుకులమ్మేదుకాణదారు ఇంట్లోఉండే లేడనిపించాడు. పిలిచినా ఎవరూ పలికే వారు లేకపోయారు. నిప్పూ నీళ్ళూకూడా కఱవయ్యే స్థితి వచ్చింది. ధనముపోగవేస్తే ధర్మదేవతకూడా దాస్యముచేస్తుంది. కాని లక్ష్మీనారాయణ అంతగా ఉన్నవాడు కాడు. చివర కతగాడు ఈ బాధపడలేక ఆ ఊళ్ళో కాపురముఎత్తివేసి వసంతవరము ప్రవేశించాడు.

పాపము! లక్ష్మీనారాయణ ఈ అవస్థపడడము తనకోసము. అందరికీ తెలిసినదైనా ఒకణ్ణిగూర్చిననింద పరోక్షరినోట వెలువడుతున్నపుడు కలిగే ఆనందాన్ని అందరూ కోరుతారు. జరిగిన పొరబాటువల్ల అయిన గాయమును ఏనిమిషమున ఎవరువచ్చి గెలుకుతారో అనే ఆపేదవాళ్ళగుండెలు యావజ్జీవమూ భయకంపితములు కావలసివచ్చింది. ఈసంగతి ఎవరైనా తలపెట్టితే చాలు లక్ష్మీనారాయణప్రాణము కంఠగత మవుతుంది. అయ్యో! అమాయకురాలు తనచెల్లెలు ఏమి బాధపడుతుందో అని. “యథా స్త్రీణాం తథావాచాం సాధుత్వే దుర్జనో జనః” అని చెప్పిన భర్తృహరి ఎంత సత్యవాది!

ఈ గందరగోళము చూచి లక్ష్మీనారాయణ నిర్విణ్ణుడవడమునకు కారణమిది. అందువల్ల అతడు ఏమీ మాట్లాడలేక కళ్ళువప్పగించి నిలుచున్నాడు. అతని చూపులలోని కనికరమూ, నిరసత్కారమూ ఒక్క గోపాలముమాత్రము కనిపెట్టాడు. అతనిమనస్సుకూడా చివుక్కుమన్నది.

విశ్వనాథము “నాలుగుకోసులు నడచి మేము నీదగ్గరికి ముష్టికి వచ్చామనుకొన్నావా? ఏమి ధర్మబుద్ధి!! లోకుల ఇళ్ళుగుల్లచేసి పెద్దలై——” అని ఏమో అనబోయినాడు.

గోపాలము అడ్డమువచ్చి ఊరుకోఅన్నాడు.

రెండుజాములు కావచ్చింది. ఎండలోనడచిరావడము వల్ల గోపాలానికి చాలా దాహముచేసింది. ఈ వాగ్వాదానికిముందే “కొంచెము మంచినీళ్ళు ఇవ్వండి” అని అడిగాడు. బ్రాహ్మణుడు మంచినీళ్ళు అడిగాడుగదా అని కంచుచెంబులో నీళ్ళుపట్టుకొని లక్ష్మీనారాయణ చెల్లెలు గౌరమ్మగారువచ్చి తలుపుదగ్గర నిలుచున్నది. రెండుమూడుసార్లు ‘ఎవరికీ మంచినీళ్ళు’ అని ఆమె అడిగిందికాని గోపాలానికి వినబడలేదు. ఈ మాటలు ముగియగానే ఇవ్వవచ్చునని ఆమె నీళ్ళచెంబులో అక్కడనే నిల్చుండిపోయింది ఆమెకు 24, 23 ఏండ్లకన్న ఎక్కువ యీడుఉండదు. అప్పుడే స్నానముచేసింది కాబోలు తడిజుట్టు జారుముడివేసుకొన్నది. బరంపురం పట్టుపంచ కట్టుకొన్నది. గోపాలము ‘ఊరుకో’ అని కసరడముతోనే విశ్వనాథము అటూఇటూ చూచాడు. గౌరమ్మగారు అతనికంట బడ్డది. వెంటనే అతడు ఆ వైపుచూచి “పట్టుబట్ట కట్టుకొనివచ్చినంత మాత్రాన నీచేతినీళ్ళు మేముతాగుతామా! గోపాలం! ఆమే కథానాయిక. నీకోసము నీళ్ళుతెచ్చింది” అన్నాడు.

ఈమాట వినడముతోనే ఆమెచేతిలోని చెంబు గభాలున క్రిందబడిపోయింది. ఆమె తిరిగిచూడకుండా గిరుక్కున లోపలికి వెళ్ళుతూ మెల్లగా “అన్నయ్యా! వాళ్ళెందుకు వచ్చారో కనుక్కొని పంపించు” అని అన్నది.

ఇంతవరకూ విహ్వలుడైఉన్న లక్ష్మీనారాయణ చెల్లెలిమాటవిని ఉలికిపడి మరింత కంగారుతో “ఆఁ ఇదిగో చూస్తున్నాను” అన్నాడు.

గోపాలముమనస్సులో గౌరమ్మగారు వెళ్ళుతూ అన్నమాట కొంతజాలినీ, సహనమునూ కలిగించింది. ఈ గందరగోళములో తనకూ భాగమున్నదని తెలిసికూడా ఆడది ఎంతసహనము వహించింది!

గోపాలము పట్టణవాసముచేసి కొంత నాగరికతా, మర్యాదా, నేర్చుకొన్నాడు. అందులో చదివినది ఇంగ్లీషు. విశ్వనాథం వట్టిమోటుమనిషి. మర్యాదామన్నా తెలిసినవాడు కాడు. కలహమువస్తే స్త్రీపురుషభేదము పరిగణించనంత పట్టుదల అతనికి సహజము. అతని

మనస్సుకూడా అంత కఠినమైనదే. వివాదములో వీరపురుషావతారము. ఈపారుష్యముచూచే గోపాలం కొంచెము కసురుకొంటూ "ఏమి టీకోతిచేష్టలు! మంచీ చెడ్డా అక్కరలేదా?" అన్నాడు.

తనమాటలు ఏసంబంధమూలేని ఒకస్త్రీకి ఎంత మనోవ్యథ కలిగిస్తవో ఊహించేస్థితి ఎన్నడూ ఎరగని విశ్వనాథము, గోపాలముమాటతో మరీ నిష్ఠురత వహించి కళ్ళెఱ్ఱచేసి పైగా "ఏం. అబద్ధమాడానా? అధర్మముచేశానా? ఎంత సాహసమో చూడు గురుగింజలాగు నీళ్ళచెంబుతో తయారయింది. తనముచ్చు ఎవరికీ తెలియదనుకుంటున్నది. మొగవాళ్ళ ఎదుటికి రావడానికి సిగ్గుకూడా లేదు." అని స్త్రీచేయదగని మరొక ద్రోహమును ఉద్ఘాటిస్తూ అన్నాడు.

మరి మాట్లాడడమువల్ల అవమానము ఎక్కువ కావడమేగాని లాభములేదని తలచి గోపాలము "మంచినీళ్ళు నేనే తెమ్మన్నాను. అనవసరముగా జగడమెందుకు? మనము వెళ్ళిపోదాము, రా," అని గోపాలము విశ్వనాథము చెయ్యిపట్టుకొని లాగాడు.

లక్ష్మీనారాయణ "ఇదిగో చూచారా! అనవసరమైన గోల ఎందుకు? నావిషయములో పావలాకూడా గొప్పమొత్తమే. ఇదిగో అరణాలు వేస్తున్నాను, ఇప్పుడే ఇస్తాను. చూడు పంతులూ, ఖర్చువ్రాసి అరణాలు వీరికియ్యి" అని అన్నాడు.

విశ్వనాథము ఏదో పెంకెజవాబు ఇవ్వడానికి తయారుకావడముచూచి గోపాలము ఇంత గంధరగోళము జరిగినాక ఈ అరణాలడబ్బుల సంగతి తనకు ఎంతో నీచముగా కానిపించినా, మనసులోని అసహ్యమును అణచుకొని "మీ రివ్వనక్కరలేదు లెండి" అన్నాడు.

ఈమాట కోపములో అన్నదేనని తలంచి లక్ష్మీనారాయణ గోపాలముకేసి చూచి ఒకనిట్టూర్పు విడిచాడు. అతనివేదన చూచి గోపాలానికి నవ్వువచ్చింది. వడ్డీవ్యాపారములో జీవించే అతనిదృష్టిలో పావలాకూ అరణాలకూ ఎంతభేదమున్నదో మనసులోనే ఊహించుకొని గోపాలము మెల్లగా నవ్వుతూ "మేము నిజముగా పావలాకు అరణాలకు రాలేదు. వెళ్ళిపోతాము" అన్నాడు. అతనిమనసు నిజముగా క్షోభించింది. తన మనసులో "వీళ్ళు వట్టిక్షుద్రులు. అరణాలుకన్న ఎక్కువదానము చేయడము వీళ్ళ తరముకాదు. వీళ్ళకు డబ్బేప్రాణము డబ్బే పరమావధి. వీళ్ళ దేవుడికికూడా డబ్బే పీఠము" అని అనుకొన్నాను.

## 3

ఇంటికి వెళ్ళిపోవడానికి విశ్వనాథము చేయిపట్టుకొని గోపాలము వెనకకుతిరిగి అటూఇటూ చూచాడు. ఆ అరుగుమూల కూర్చున్న ఒక కుర్రవాడిమీద పడింది ఆతనిదృష్టి.

ఆ కుర్రవాడికి పదేండ్లు ఉంటవి. పసుపుపచ్చగావంచా కట్టుకొన్నాడు. పసుపువే ఒక ఉత్తరీయము పైనవేసుకొన్నాడు. గొప్పాదమంత పిలకతప్ప తల అంతా నున్నగా క్షౌరము చేయించుకొన్నాడు. చూస్తే ఆకుర్రవాడివాళ్ళు ఎవరో కాలముచేసినట్లు తోస్తుంది. ఎక్కడనో చూచినట్లు ఉండి గోపాలము "ఇక్కడికి ఎందుకు వచ్చావు నీవు?" అని ప్రశ్నించాడు.

వ్రేలితో చూపిస్తూ ఆపిల్లవాడు "మా అమ్మ వచ్చింది లోపల ఉన్నది మాడబ్బు ఈయనదగ్గర ఉందట" అని లక్ష్మీనారాయణను చూపించాడు.

డబ్బున్నదని వినగానే గోపాలము ఈ సంగతి ఏమిటో చూడాలని అనుకున్నాడు. వెంటనే దాహముపుచ్చుకున్నా విశ్వనాథమును ఆపి అరుగుమీద కూర్చున్నాడు. లక్ష్మీనారాయణ గోపాలము కూర్చుండడము చూచి ఏమనుకొన్నాడోఏమో "మీ ఇల్లెక్కడ?" అని ఆపిల్లవాణ్ణి ప్రశ్నించాడు.

"మా ఊరు రామవరం. నాపేరు నరసింహం" అని ఆపిల్లవాడు చెప్పాడు.

"మీనాన్నగారి పేరేమిటి?" అన్నాడు లక్ష్మీనారాయణ.

విశ్వనాథము "ఓహో నీవురా!" అంటూ లక్ష్మీనారాయణకేసి తిరిగి "వాళ్ళనాయన భైరవమూర్తి పోయి చాలారోజులయింది. కొడుకుపోయిన విచారమువల్ల విరాగిఅయి తాతగారైన అవధానిగారు సం

సాగను విడిచిపెట్టి దేశాలమీదికి లేచిపోయాడు. ఏడేండ్లను ఉళ్ళూ తిరిగి మొన్ననేవచ్చాడు. ఆయన వచ్చిన రెండుమూడు రోజులలోనే వాళ్ళఇల్లు కాలిపోయింది. నిప్పు ఆర్పడానికి యత్నించి ఆముసలాయన కూడా నిప్పుసెగసోకి చచ్చిపోయాడు. ఆయన కెవరూలేరు. ఈ కుఱ్ఱవాడే దినవారాలు చేయవలసి వచ్చింది.'' అని ఆపిల్లవాడిపక్షాన తాను చెప్పాడు.

ఒక్క లక్ష్మీనారాయణతప్ప తక్కిన అందరూ ఈ వృత్తాంతమువిని విచారముతో నిట్టూర్పు విడిచారు.

లక్ష్మీనారాయణ ఏదో జ్ఞాపకము తెచ్చుకోవడానికి యత్నిస్తున్నట్లు కొంచెము తలఎత్తి ఒక కన్నుమూసి యోచించి ''డబ్బు నాకిచ్చినట్లు చేతవ్రాతరముగాని, రశీదుగాని ఉన్నదా? మీ అమ్మను అడుగు.'' అన్నాడు.

పిల్లవాడు తల్లిని అడిగాడు. ఆమె ఏడుస్తూ ''ఏమీలేదు. అన్నీ ఇంటితోపాటు కాలిపోయినవి.'' అన్నది.

''ఎన్నిరూపాయలు?''

ఈ ప్రశ్నతో ఆవితంతువు ముందుకువచ్చి ''మామామగారు చావడానికి ముందు నాతో మీదగ్గర ఐయిదువందలుంచి తాను తీర్థయాత్రకు వెళ్ళినట్లు చెప్పారు. మేము నిర్భాగ్యదరిద్రులము. కొంపకాలిపోయింది. పెద్దదిక్కు మమ్మలిని విడిచిపెట్టిపోయింది. తినడానికి తిండికూడాలేదు. ఏదో మీరు ఊరికే ధర్మానికి ఇచ్చినట్లు తలుస్తాము. దయచేసి ఏదో భిక్షపెట్టండి'' అంటూ కళ్ళు అద్దుకొన్నది.

ఇంతవరకూ ఏదోవ్రాస్తూన్న గుమాస్తా ఆమెఏడుపు చూచి ''పోనీ ఎవరైనా సాక్ష్యమున్నారా?'' అని అడిగాడు.

తల అడ్డముగా ఊపుతూ ఆ ముసలివితంతువు ''లేరు బాబూ! మొన్న మామామగారు చెప్పినదాకా ఈసంగతి మాకూ తెలియదు.'' అని కొంచెము పెద్దగా ఏడ్వసాగింది.

మెల్లగా నవ్వుతూ గుమాస్తా ''ఏడ్చినంతమాత్రాన వచ్చేది ఏమీలేదు. ఇది డబ్బుతోపని. సాక్ష్యమూలేదూ, చట్టుబండలూలేదు. ఇంత రశీదుముక్కైనా లేదు. ఎల్లాచెప్పండి.'' అన్నాడు.

వితంతువు ఏడ్పు కొంచెముపెంచింది. ఏడ్చి లాభములేదన్న సంగతి అందరికీ తెలుసును. ఆమెకూ తెలుసును. కాని గౌరమ్మగారు గుమాస్తామాటవిని లోపలినుంచి ''రసీదులేదు, సాక్ష్యమూలేదు అని సాటిబ్రాహ్మలసొమ్ము గంగలో కలుస్తుందా! ఏడేండ్లక్రితమని ఆమె చెప్పుతూనే ఉంది వెనకటి ఖాతాలన్నీ తిరగవేస్తేసరి'' అనిఅన్నది.

గోపాలం ఆశ్చర్యపడ్డాడు. దిక్కులేనివాళ్ళ విషయమై ఈసానుభూతి చూపించేవాళ్ళెవరా అని గుమ్మముకేసి లోపలికి చూచాడు. ఎవరూ కనబడలేదు. లక్ష్మీనారాయణకు చెల్లెలంటే ప్రాణము. ఆమె మాట అన్నదంటే కాదనిచెప్పడము అతనితరముకాదు. గుమాస్తాకు ఈసంగతి తెలుసు. అందువల్ల అతడు విసుక్కొంటూ ''నాచావుకోసము వచ్చిందీమె. ఎంత ప్రొద్దెక్కిందో చూడండి'' అంటూ బీరువాలోపలి ఖాతాబుక్కుల నన్నిటిని కిందపడవేశాడు.

''మీరు చూడలేకుంటే ఇలాఇవ్వండి నేను చూస్తాను. ఏడేండ్లక్రితపు ఖాతాచూస్తేసరి.'' అని లోపలినుంచి గౌరమ్మగారన్నది.

''ఖాతాచూస్తే తెలుస్తుందని నాకూతెలుసును. కానీ ఏసంవత్సరమూ, ఎవరిచ్చారూ తెలియకుంటే ఎన్ని ఖాతాలని వెదకడము? పుస్తకము పుస్తకమూ పేజీలు తిరగవేస్తూ ప్రతిపద్దూ చూడడము తేలికపనికాదు. ప్రొద్దుకూడా చాలాఎక్కింది. నిజముగా జమయిచ్చేఉంటే పద్దు ఎక్కడికీపోదు. తప్పకుండా నీడబ్బు నీకు ముట్టితీరుతుంది. రేపొకసారి నీవు మాయింటికివస్తే అడిగి తెలుసుకోవలసిన సంగతులు తెలుసుకొని పద్దువెతికి ఉంచుతాను'' అన్నాడు గుమాస్తా.

డబ్బు ఎవరిచ్చారో ఎప్పుడిచ్చారో గుమాస్తాకు తెలియక కాదు. అతనికి అన్నీ తెలుసును. తలుచుకుంటే నిముసములో అపద్దు బయటపడవేయగలడు. అయినా రేపు తనయింటికి ఆవితంతువును ఎందుకురమ్మన్నాడో గుమాస్తా, ఆరహస్యము అందరూ గ్రహించారు. సంగతులు తెలుసుకోవడమనేది వట్టినెపము. ఇటువంటిదే నిజాయితీకిందా, పరోపకారముకిందా, పెద్దమనిషితరహాకిందా దేశములో చెలామణి అవుతున్నది. ఇది ఆవి

తంతువును తెలియును. ఆమె రేపొకసారి నాలుగుకోసు లూనడిచి వ్యాపారిసంతులయింటికి రావడానికి సమ్మతించింది. ఆమె నిరుపేదతనమూ, అవసరమూ ఆమెను సమ్మతించేటట్లు చేసినవి. గోపాలము ఏదో అనవలె ననుకొన్నాడు గాని అసలు వ్యవహారమే చెడుతుందేమో నని ఊరుకొన్నాడు. గుమాస్తా అన్నమాటలు గౌరమ్మగారు విన్నది. వెంటనే ఆమె ఆ నిరుపేదరాలి అసహాయతకు కనికరము వహించి "అన్నయ్యా! గుమాస్తాగారు చూపలేకుంటే ఏడేండ్లఖాతాపుస్తకాలూ లోపలికి పంపించు. నేను చూస్తాను. పెద్దయింటి ఆడమనిషి నాలుగుకోసులు నడిచివచ్చింది. రేపు మళ్ళీ కాళ్ళీడ్చుకొంటూ వస్తుందా! ఏడేండ్లక్రితమని తెలుస్తూనేఉంది. ఒకసారి చూస్తే జమఉన్నదీ లేనిదీ తేలుతుంది. ఆడమనిషి అబద్ధమాడుతుందా," అని అన్నది.

గౌరమ్మగారి సద్బుద్ధికి గోపాలము లోలోపల సంతోషించాడు. లక్ష్మీనారాయణ "ఎక్కిన పొద్దు ఎక్కనే ఎక్కింది. చూడండి ఖాతా. ఎవరో అయిదువందలు జమయిచ్చినట్లు నాకూ కొంచెము జ్ఞాపకమున్నట్లున్నది." అని గుమాస్తాకేసిచూచి అన్నాడు.

గుమాస్తా మారు మాటాడలేక కొంచెముసేపు ఖాతాలు అటూఇటూ చూస్తున్నట్లు త్రిప్పి ఏదో ఒక పుస్తకము తీసి ఒకనిట్టూర్పువిడిచి "అమ్మా! దొరికింది. సరిగా ఏడేండ్లక్రితమే గౌరమ్మగారిది సూక్ష్మబుద్ధి. బంగారుతల్లి సరిగా చెప్పింది." అన్నాడు.

"సరే, ఎనిమిదేండ్లకూ ఎన్నినెలలు తక్కువో చూచి వడ్డీకూడా త్వరగాకట్టండి. పెద్దఇల్లాలు రావడం పోవడం కష్టంగాదూ!" అన్నాడు లక్ష్మీనారాయణ.

గుమాస్తా ధుమధుమలాడుతూ, ముఖముచిట్లించి "వడ్డీకట్టడముకూడా ఎందుకు?" అన్నాడు.

"బాగుందివరస! ఇన్నేండ్లూ ఆడబ్బు మనదగ్గర కూర్చున్నదా? వడ్డీకి తిరగడములేదూ! మనకువడ్డీవచ్చినప్పుడు వాళ్ళకు ఇవ్వవద్దూ? సరిగా ఆబ్రాహ్మణుడిపేర ఎప్పుడెప్పుడెంతమొత్తము జమఉన్నదో చూడండి." అన్నాడు లక్ష్మీనారాయణ.

ఇక తప్పదుగదా అని గుమాస్తా ముక్కుతూ మూల్గుతూ లెక్కతయారుచేసి "అంతా ఏడువందల ఏభై రూపాయిలయింది" అన్నాడు.

లక్ష్మీనారాయణ "అమ్మా ఇనపపెట్టితీసి సొరుగులోఉన్న నోట్లకట్ట ఇలాగందించూ" అని గౌరమ్మగారితో చెప్పి ఆముసలివితంతువును చూచి "డబ్బంతా ఇప్పుడేతీసుకొని వెళ్ళుతారా? కొంత మొత్తమేకావాలా?" అని అడిగాడు.

ఈమాటతో ఆముసలమ్మకు కలిగిన ఆనందము దైవానికి తెలియాలి. గోపాలము మనసులో ఒక సంగ్రామము జరుగుతున్నది. అతనుగాని విశ్వనాథముగాని జరుగుతున్న సంగతికి కళ్ళువప్పగించి కూర్చున్నారు. పెదవి విప్పడానికి సమయముగాని అవసరముగాని కాన్పించలేదు. ఆముసలమ్మ కళ్ళుతుడుచుకుంటూ "లేదు నాయనా. డబ్బంతా నాకు అవసరములేదు. అయిదువందలిస్తే చాలును." అన్నది. "అయితేసరే, అని లక్ష్మీనారాయణ గుమాస్తాకేసి చూచి ఐదువందలూ ఖర్చు వ్రాయండి. మిగతా డబ్బుకు ఆమెకు ఉత్తరము వ్రాసిఇవ్వండి. వ్రాయడము పూర్తిఅయినతర్వాత ఆపద్దు ఒకసారి నాకిస్తే కిందసంతకము చేస్తాను" అన్నాడు.

ముఖము చిట్లిస్తూ గుమాస్తా "మీరెందుకూ సంతకము. నేను చేస్తాను లెండి" అన్నాడు.

గుమాస్తా గొంతు నులిమివేయవలెననేంతకోపము వచ్చింది గోపాలానికి. కాని క్లేశమంతటా నిండిఉన్న ఈ తరహా పెద్దమనుష్యులలో ఈ గుమాస్తాఒకడు.

"వద్దు వద్దు. నాకళ్ళతో పద్దుచూచి సంతకము చేస్తాను నేనే" అని ఆపుస్తకము తీసుకొని ఒకనిమిషము పేజీ పైనుంచి క్రిందికి ఒకసారిచూచి "చూడండి ఆ బ్రాహ్మణుడిపేర జమఉన్న ఈ మొత్తము పద్దులో చేర్చలేదు. నేను తెలుసుకోగలనా అనుకున్నారు కాబోలు గుమాస్తాగారు అన్నప్పుడూ ప్రతిపద్దూకళ్ళలో చూస్తాంటామా! అందుకనే నేను సంతకము చేస్తానన్నాను" అని లక్ష్మీనారాయణ నవ్వాడు. అంతమందిలో అన్న ఆ మాటలకు గుమాస్తాముఖము నల్లబడ్డది.

గోపాలము తనబలగముతో ఇంటికి వెళ్ళడానికి లేచాడు. జరిగిన గందరగోళాన్నిబట్టి వాళ్ళను భోజనానికి ఉండమనడానికి లక్ష్మీనారాయణకు సాహసము లేకపోయింది. గుమ్మము వరకూ వెళ్ళి గోపాలము ఒకసారి వెనకకు తిరిగి చూచాడు. గౌరమ్మగారు పళ్ళెములో బత్తాయిపండ్లు ఒలిచి తొనలు తీసి ఉంచి వ్రేలితో గోపాలముకేసి చూపుతూ అన్నగారితో ఏమో చెప్పుతూ కాన్పించినది. అత డొకనిట్టూర్పు విడిచి వీధిలోకి వెళ్ళిపోయాడు.

ఎండ మండిపోతున్నది. పైన నెత్తి, కింద కాళ్లూ కాలిపోతున్నవి. ఆమడదూరము నడవవలసి ఉన్నది. పోని ఎవరింటికైనా వెళ్ళుదామా అంటే ఒకరా! ఇద్దరా! గోపాలానికి దాహంబాధ ఎక్కువయింది. వాళ్ళవెంటనే వెళ్ళుతూ గుమాస్తా గోపాలము దగ్గరగావచ్చి "పొద్దు చాలా ఎక్కింది. ఏదో కొంచెము దాహము పుచ్చుకొని వెళ్ళుదురుగాని మాయింటికి దయచేయండి. నేను మీనాన్నగారు సోమయాజులగారిని బాగా ఎరుగుదును. చదువుసంధ్యలకోసము పొరుగూళ్ళలో ఉండడమువల్ల మీరంటే అంతగా పరిచయములేదుగాని" అన్నాడు. గోపాలము మాట్లాడలేదు. అందరూ నడుస్తున్నారు. గుమాస్తాకు లక్ష్మీనారాయణ చేసిన అవమానానికి ఒళ్ళు కాలుతున్నది. వీళ్ళందరూ తన్నుగురించి ఏమి ఉద్దేశపడ్డారో అని అతని మనస్సు కించగా ఉన్నది. అందువల్ల తన మంచితననూ, లక్ష్మీనారాయణ నైచ్యమూ కొంచెము వెల్లడించి వాళ్ళమనస్సులు సుముఖములు చేసుకోవడమునకు ఆయన గోపాలముకేసిచూచి "మీవంటివాళ్ళు ఇంటికిరావడము పెద్దలు తరించారన్నమాట. దుర్మార్గుడు మీకు అరణాలు ముష్టిఇవ్వవచ్చాడు. నాకు చాలా అసహ్యము వేసింది. తనకు తోచిందేకాని మనము చెప్పినమాట వింటాడా!" అన్నాడు.

గోపాలము మాట్లాడలేదు. విశ్వనాథము "సరేలెండి. రెండురోజులలో చూడండి. దీనికి తగిన ప్రాయశ్చిత్తము చేయకపోతే నేను బ్రాహ్మణుడనేకాను. ఈఊరి కరణము మావాడే. మీమనసులో ఉంచండి" అన్నాడు.

గుమాస్తా అవకాశము దొరికిందిగదా అని "మావాళ్ళూ చాలాగొప్పగా బతికినవాళ్ళేకాని దుర్మార్గుడి దగ్గర చాకిరీచేయక పూటగడవనిస్థితి వచ్చిందిప్పుడు. నేనూ ముప్పూటా సంధ్యావందనమూ దేవతార్చనా చేయకుండా భోజనము చెయ్యను. అందులో వ్యాపారులమాయెను. మీరు వెలిమాట తెచ్చారు కాబట్టి చెపుతున్నాను. ఎంతగడుసుదనుకున్నారామె. దయాదాక్షిణ్యాలు ఏకోశానా లేవండీ లోపలినుంచి ఆజ్ఞాపిస్తుంది. అంతా ఆమెమాటప్రకారము జరిగితీరాలి. ప్రొద్దుటినుంచి భోజనములేకుండా ఉన్నాడు బ్రాహ్మడనే మాటేలేదు. ఎంతచాకిరీచేసినా ఫలమేమిటి? కృతఘ్నులు. నలుగురినుంచూ ఎల్లా హేళనచేశారో చూశారా? మీరుకాబట్టి సరిపోయింది. ఇంకెవరైనా అయితే ఏమనుకుంటారు నన్నుగురించి చెప్పండి. సిగ్గులేక మీకు మంచినీళ్ళు తెచ్చిందామె. ఏమిపోకలు పోతుందనుకున్నారు? పద్దు చూచిందాకా నాఎముకలు కొరికిందిగాని బ్రతకనిచ్చిందా?" అన్నాడు.


ఇంతవరకూ మాట్లాడకుండా నడుస్తూఉన్న గోపాలము హఠాత్తుగా ఆగి "నాకు చాలా దాహమవుతున్నది. వెనకకువెళ్ళుతాను" అన్నాడు. గుమాస్తా నివ్వెరపోయి "వెనకకు ఎక్కడికి వెళ్ళుతారూ? ఆకసబడేదే మాయిల్లు" అన్నాడు.

"నేను మీయింటికిరాను. వీళ్ళనుతీసుకొని వెళ్ళండి. నేను లక్ష్మీనారాయణగారింటికేవెళ్ళి మంచినీళ్ళు తాగుతాను."

అరే! ఆదుర్మార్గురాలి చేతినీళ్ళు!! ఆపతితురాలి చేతినీళ్ళు త్రాగడము?!!. అందరూ కళ్లు పెద్దవిచేశారు.

విశ్వనాథము గోపాలము చేయిపట్టుకొని "నడివీధిలో ఏమిటీ భాగవతము! నీవు అంతవాడవు కావనా? నేనెరుగుదును. నీవు ఆపతితురాలి చేతినీళ్ళుత్రాగుతావా?" అన్నాడు.

గోపాలం చెయ్యిగుంజుకొని "అవును. ఆమె మహానుభావురాలు. పొరపాటును పురస్కరించుకొని మూర్తీభవించిన మంచితనాన్ని నిరసించడము పాపము. మనసంకుచితహృదయాల అసూయా ద్వేషాలకన్న




మాతృప్రేమ

—చిత్రకారుడు: శ్రీపాద దుర్గారావుగారు, రామారావు ఆర్టు సొసైటి.

ఆమె హారపాటే చాలాగొప్పది. తప్పుచేయని వారెవ్వరు? ఆడదాని చరిత్రలో ఉన్న త్యాగమూ, దయాదాక్షిణ్యములూ, నిష్కళంకానురాగమూ పరిగణించకుండా అజ్ఞానమువల్ల కలిగిన దోషమునుమాత్రమే ఉద్ఘాటించడము మన కిప్పటిది కాదు. రామాయణము నుండి వస్తున్నది! ఆమెదోషానికి సంఘానిదే గాని ఆమెదికాదు బాధ్యత. 'బలవానింద్రియగ్రామో విద్వాంసమపికర్షతి' అని ఆర్యోక్తి. ఆచారముకన్నా స్వభావము బలవత్తరము. పతితులకు పావనతా, రోగులకు ఆరోగ్యమూ, ఆపన్నులకు సాహాయ్యమూ, దరిద్రులకు అన్నమూ, కల్పించలేని ధర్మము ధర్మముగాదు. సంఘము సంఘముగాదు. పతివిరహితము చేసి పత్నీ అధఃపతితమవుతున్నదనడము ధర్మదేవతకళ్లు పొడిచివేయడమే; ధర్మము సనాతనమే. కాని, దేశకాలస్థితులవలన దానికి రూపమేర్పడుతుంది. ఈరూపము పరిణామశీలము. పరిణామమంటే ఏదో విప్లవముగా ఊహించుతాడు మానవుడు. దానికి కారణము ఆచారదాస్యము. ఆచారదృష్టిలో లోకమునకు ఈమెపతితురాలు. కాని అచారపిశాచి మానవత్వాన్ని చంపగలిగినపుడే పాతిత్యము. నిజానికి మనకంటె ఆమెలో మానవత్వమూ, హృదయమూ ఎక్కువ సజీవముగా ఉన్నవి. ఆమె చేతినీళ్లు త్రాగినంతమాత్రాన నాబ్రాహ్మణ్యము పోయేటట్లయితే నేను బ్రాహ్మణుడ నవడమునకు తగను." అని గిరుక్కున వెనకకు తిరిగినాడు.

"అయితే వాళ్ళకూ నీకూ ఒకమాటే ప్రాయశ్చిత్తము!"

"వెఱ్ఱివాడా' తెలిసి చేసినదానికి ప్రాయశ్చిత్తముంటూలేదు. అదీగాక పశ్చాత్తాపాగ్నికన్న నాలుగు మంత్రాలముక్కలు పావనత్వ మివ్వగలవా?"

"అయితే నీకూ గ్రంథాలమోద్యమానికి——"

"ఊఁ. హస్తోదకమే."

అని గోపాలము లక్ష్మీనారాయణ ఇంటికేసి సాగినాడు.

—వేదుల సత్యనారాయణశాస్త్రి.

(సాహితీసమితి)





# జినదేవ

౧

ఆతని మోవికెంపు తడియారని
    నిద్దపునవ్వులే యుషో
ద్ఘాతములు లక్షరప్రణయ
    కావ్యవిభూతికి; విశ్వమోహన
జ్యోతులకృత్రిమప్రకృతి
    సుందరముల్ నయనద్వయంబు; అనా
ఘ్రాతలశాంత మూకయుపగట్టిన
    సాత్వికదివ్యమూర్తియున్!

౨

ముద్దులమూటగా కరిగిపోసిన
    యాతని పాలబుగ్గలం
దద్దిన బాలభాస్కర
    నవారుణదీప్తులు; తమ్మిమొగ్గలం
దిద్దెడి మేలిపట్టువలు
    దేరినగడ్డము, లౌకికమ్ములో
బుద్ధికి నందరాని తలపుల్
    గొనివచ్చు ప్రశాంతి నిచ్చుచున్.

౩

ఆ మహనీయమోహన
    ముఖాబ్జమునన్ దొలుకాడుచున్న ని
ష్కామపవిత్రతేజ మవికల్పక
    నిత్యసమాధినిష్ఠ హిం
సామలినప్రవిష్టులిహసంగులు
    ధమ్మపదమ్ము వట్టి సు
శ్శ్రీమధురాత్ములై హితము
    జెందగ మీదికి లేవనెత్తెడిన్.

—బొడ్డు బాపిరాజు.




# గర్భాధానము

౧

ఆనాడు శివావధాన్లగారింట్లో కార్యం.

పెళ్ళివారు నాలుగుబళ్ళమీదవచ్చారు. పెళ్ళికుమారుడు—అంటే గర్భాధానపుపెళ్ళికుమారుడి బంధువులంతావచ్చారు బావగారు తప్ప. అక్కగార్నిమాత్రం పంపాడాయన. ఆవిడ రాంగానే "రాజీ! మీ ఆయన రాలేదేమే" అని అంతా దూయబట్టుకున్నారు. 'కార్యానికి మగవాళ్ళుగూడా ఎందుకమ్మా? ఆయన రానన్నారు" అని రాజ్యలక్ష్మి అంది నవ్వుతూను. "ఆడవాళ్ళుమాత్రం వచ్చేం చేస్తారేమిటి! అమ్మణ్ణీ" అని ఆమెతల్లివైపు పెదతాతగారు ఎనభయిఏళ్ళ ఆయన మనుమరాలివరసచేసుకుని, ముసలితనంచేత పళ్ళూడిపోయిన బోసినోటితో చిన్నినవ్వుతో పరియాచికం చేశాడు.

కార్యానికి సన్నాహంచేసేటప్పుడు ఎవళ్ళెవళ్ళు బయలుదేరడమని ప్రశ్నవచ్చింది. "ఏమిటి! అంతా వెళ్ళవలసిందే. అందరమూ పిల్లా మేకా గణగణలాడుతూ నాలుగుబళ్ళలో వెళ్ళితే బాగుంటుంది." అని స్పష్టమైన అభిప్రాయం పెళ్ళికుమారుడితల్లి సీతమ్మగారు వెళ్ళబుచ్చింది. తాతగారు—నారాయణశాస్త్రిగారు—నిజమే నన్నారు.

"చాలామందివెళ్ళితే పెళ్ళికివచ్చినంతమంది వచ్చారమ్మా అని అమ్మలక్కలంతా అనుకుంటారు" అని సందేహం కనపర్చాడు వరదాత రామశాస్త్రి.

"ఎందు కంటారేమిటి? ముచ్చటగా ఒక్కగాను ఒక్కపిల్లాడికార్యం చేసుకుంటూ బంధువులందర్నీ తీసుకుపోక పోవడమేమిటండీ? డబ్బు ఖర్చవుతుందని మీకు ఈలాంటి అనుమానాలు, ఆలోచనలూ వస్తూనేఉంటవిలెండి. ముందర బంధువులందరికీ రెంటనేరమ్మని ఉత్తరాలు వ్రాయించండి."

అదే తీర్మానమయింది. బంధువులు రావలసినవాళ్ళంతా వచ్చారు.

పెళ్లివారికి విడిదిచూపించారు. విడిదికి ఏర్పరచిన ఇల్లు ఏమంత పెద్దదిగాదు. ఆరుంబాతికభవంతి. అందులో అసలు ఇంటివారికితోడు పెళ్లివారు ఇల్లు ఏమి చాలలేదు. చాలకపోతేమాత్రం చేసేదేముందీ! ముందర అక్కడ ప్రవేశించవలసిందీ, సెమ్మదిమీద సాయంత్రమో ఎప్పుడో ఎరిగినవాళ్లెవళ్లన్నా ఉంటే దోవచూచుకుండేదిన్నీ.

పెళ్లికుమారుడికి ఇవ్వేమీపట్టలేదు. అతను తనలో తను ఏమిటో ఆలోచించుకుంటున్నాడు. పెద్దవాళ్లు, చిన్నవాళ్లు అతన్ని చాలాగౌరవంగా చూస్తున్నారు. రాజ్యలక్ష్మివచ్చి "తమ్ముడూ మంగళస్నానాలు చేసే వేళవుతోంది. క్షీరాబ్ధిపట్టుబట్టలుతీయనా కట్టుగుందువుగాని?" అంది. తన ఆలోచనాపరంపర అక్కగారేమన్నా గుర్తుపట్టిందేమోనని తలపైకెత్తి చిరునవ్వు నవ్వి భాస్కరరావు "నీయిష్టంవచ్చినవితీయి, అక్కాయి" అన్నాడు.

౨

భాస్కరరావు బి.ఎ., ప్యాసయి ఇప్పుడు లా మొదటిసంవత్సరము చదువుతున్నాడు. ఆతనికి ఇంటి

ర్మీడియేటు చదివేటప్పుడు వివాహమయింది. వివాహం నిశ్చయించుకునేముందు అతని బావగారు, అతనూ కూడా, రామశాస్త్రి నారాయణశాస్త్రిగార్లతో బాటు పెళ్ళికూతుర్ని చూడడానికివచ్చారు. చివర ఇద్దరు సంబంధంయొక్క సాంప్రదాయాన్నీ, వాళ్ళిచ్చే కట్నం, వీళ్ళుపెట్టవలసినసొమ్ము వగైరాలు తెలుసుకోవడానికీన్నీ; మొదటి ఇద్దరు పెళ్ళికూతురుసౌందర్యం, చదువులను పరీక్షించడానికీన్నీ ఏర్పాట్లు. మొదటైతే పెద్దలిద్దరు పెళ్ళికుమారుణ్ణి తీసుకువెళ్ళడానికి సుతరామూ ఒప్పుకోలేదు. అసలు అభిప్రాయం వాళ్ళిద్దరేవెళ్ళి మాట్లాడిరావాలెనని కాని సీతమ్మగారుమాత్రం అల్లుడు తప్పక వెళ్ళవలెనని పట్టుబట్టింది. అల్లుడు చిన్నవాడు, ఈకాలపువాడుగావడంచేత పిల్ల కనుముక్కుతీరు, సౌందర్యం, కళ, ఇవన్నీ చూసిరాగలడని ఆవిడ అభిప్రాయం, బావగారు పెళ్ళికుమారుడురాంది కదలనన్నాడు. నగచ్ఛేద్బ్రాహ్మణత్రయం కాబట్టి సరిపోతుందని సరేనంటే సరేనన్నారు.

ఏకమిటీవారు చెయ్యవలసినపనులు వాళ్ళుచేసింతర్వాత ప్రత్యేకంగా కమిటీరిపోర్టులు తయారుచేశారు. సౌందర్యం, చదువు సబుకమిటీవారు సాక్షులను బాగా విచారించారు. పిల్లను అలంకారంచేసి తీసుకువచ్చారు. పైగా పెట్టుకొన్నసొమ్ములు, చీర, సౌందర్యాన్ని ఇనుమడింపచేస్తవనే విషయంలోనే మొదట భేదాభిప్రాయంకలిగింది కమిటిసభ్యులలో. కనుక ఆవిషయం వినా వాళ్ళు ఆపిల్ల సౌందర్యం విలోకించి, సొమ్ములు అవీలేకపోయినా సౌందర్యవతేనని నిర్ణయించుకున్నారు మనస్సులోనే. చదువువిషయమై ప్రశ్నలువేశారు. ఆపిల్లనూ, తండ్రినీగూడా పరీక్షించారు. తేలిన పర్యవసానమిది. ఆపిల్ల అవూళ్లో గరల్సుస్కూలులో 6-వ తరగతి చదువుతోంది. సంగీతంమేష్టర్నుకూడా వేశారు రెండేళ్ళక్రిందట. అది కొంచెంవచ్చు. ఆక్లాసుకుమాత్రం ఇంగ్లీషు చెపుతారు. అంతవరకూ ఇంగ్లీషు కూడాను.

అవసరమైతే ఇహముందుకూడా సంగీతం, ఇంగ్లీషు చెప్పించడానికి ఒప్పుకుంటారా అనికూడా వాళ్ళు ప్రశ్నవేశారు. శివావధాన్లగారి కీవిషయమై యేవీ బాగాతెలియదు. ఏదో ఊళ్లో బడి ఉందిగదా అని పంపుతున్నారు అంతే. "మనపిల్లలకు అలాచెప్పించడానికి వీలవుతుందా?" అని సందేహం వెలిబుచ్చారాయన. "తప్పకుండావీలవుతుంది. అలామీరు చేయించ కలిగితే కొంతసదిరినట్టే" అని పెళ్ళికుమారుడి బావగారు చెప్పారు.

ఇదంతా వింటూనేఉన్నా, రామశాస్త్రి నారాయణశాస్త్రిగార్లతో తన అభిప్రాయం వెలిబుచ్చాడు ప్రకాశరావు "తమ అభ్యంతరం ఏమీఉండదని" బావమరిదితరఫు వకాల్తాపుచ్చుకుని. అన్నీకుదరడంవల్ల ఆ సంబంధమే నిశ్చయమయింది.

వివాహమయినప్పటినుంచీ, భాస్కరరావు, ప్రకాశరావుగారుకూడా శివావధాన్లగారితో ఒకటే చెప్పడం పిల్ల చదువునుగురించి. వీలుగాఉంటే తమకు తెలిసినంతవరకూ భారతభాగవతాలుకూడా చదివించి అర్థాలుచెబుతూ ఉండమనికూడా చెప్పారు. శివావధాన్లగార్కి వీటియందు యిష్టంగాని, అయిష్టంగానిలేదు. కాని ప్రకాశరావుగారు, బి.యల్., ప్యాసయి ప్లీడరీ చేస్తున్నాయన అనేపనిగా అన్నిసార్లు చెప్పినతర్వాత, అందులోనూ అల్లుడుకూడా రెండు మూడు సార్లు— సిగ్గుపడుతూనే —చెప్పింతర్వాత ఆలాచేయకపోతే ఏమితంటోఅని, బాగుండదేమోనని ఆయన వాళ్ళుచెప్పినవన్నీ చేశాడు.

ఇప్పుడు సత్యవతికి భారతభాగవతాలు అర్థంచేసుకునేజ్ఞానం ఉంది. అత్తవారు శ్రావణపట్టీకియిచ్చిన హార్మోనియముమీద స్కూల్లోచదువు మానేసిన తర్వాత గూడా పాడడం చెప్పించుకుంది.

భాస్కరరావుకు తనభార్య చదువులో అభివృద్ధి ఎప్పటికప్పుడే తెలుస్తున్నది రాజ్యలక్ష్మి కలిసినప్పుడల్లా సత్యవతిచేత చదివిస్తూఉండేది. మొదటి రోజులలో కొంచెంసిగ్గుపడ్డది ఆడబిడ్డఎదట చదవడానికి. కాని రాజ్యలక్ష్మి చనువుచేసుకుని ఫరవాలేదన్న తరువాత కొంచెం సిగ్గుతగ్గింది. ఒకసారి రాజ్యలక్ష్మి తమ్ముడికి మరదలు చదువు వినిపించాలెనని ఏర్పాటుచేసింది.

ప్రక్కనగదిలో భాస్కరుడున్నాడని సత్యవతికి తెలియదు. చదవడానికి కొంచెం వెనకాముందాడింది అప్పటికీని. రాజ్యలక్ష్మి బజారువెళ్లేడులే భాస్కరం చదువు అని పోరాడింది. సత్యవతి చదివింది. ఆపద్యాలధోరణి వింటే తనామాత్రం చదవగలనా అని సంశయమువేసింది భాస్కరుడికి. చాలాసంతోషించాడు. పిదప హార్మోనీసహితగానప్రదర్శనమూ, ఆంగ్లభాషాప్రదర్శనమూ అయింతర్వాత "తమ్ముడూ! విన్నావా? వేధిస్తుంటివి" అన్నది రాజ్యలక్ష్మి. వల్లమాలినసిగ్గుతో పరుగెత్తింది సత్యవతి.

ఇది రెండు నెల్లక్రింద రాజ్యలక్ష్మికి సీమంతంచేస్తే సత్యవతివచ్చినప్పుడు జరిగినసంగతి. తనభార్య చక్కదనానికితోడు ఆమె చదువునుగురించి ఆలోచించుకుంటున్నాడు భాస్కరుడు. ఆమె తనకు సంతోషదాయిని కాగలదని అతని విశ్వాసం. తనెలా ఆమెభాషాభివృద్ధికీ సౌఖ్యమునకూ ఏర్పాట్లుచేయవలసిందీ, ఆమె ఏవిధంగా ప్రవర్తించేది ఆలోచించుకుంటాడు ఎప్పుడూ. తాను కవి. పద్యాలు వ్రాస్తాడు. ఆమెకు వినిపిస్తాడు. ఆమె బాగున్నాయంటుంది. తాను కథకుడు. చక్కని కథలు వ్రాస్తాడు. అందులో కొన్ని ఆమెమీదకూడానూ. ఆమె విని సిగ్గుపడుతుంది. ప్రపంచకంలో మరొకరు అతను వ్రాసినవి బాగున్నవనకపోయినాసరే తనభార్య చదివి బాగున్నవంటేచాలు. తనజీవితపథంలో ఆమె తన కోగొప్పచుక్కాని అవుతుందని అతని కోసంతోషం.

## 3

పెళ్ళివారు వచ్చేటప్పటికే ప్రొద్దెక్కింది. "మంగళస్నానాలుచేసి తొందరగా కూర్చుంటేనేగాని మళ్ళీ భోజనాలకు ప్రొద్దుపోతుంది. రాజ్యలక్ష్మి నువ్వన్నా కొంచెంతొందరచేసి స్నానాలయ్యేట్టుచూడ్డూ" అని పెళ్ళివారితోవచ్చిన పౌరోహితుడు అరుస్తున్నాడు. ఎంతతొందరచేసినా కావలసిన ఆలస్యంకానే అయింది. పీటలమీద కూర్చుండేసరికి పదిగంటలు కావచ్చింది.

పెళ్ళికుమారుడు తలంటినీళ్ళుపోసుకుని పెళ్ళిలో అత్తవారుపెట్టిన పట్టుబట్టలు కట్టుకునివచ్చి కూర్చున్నాడు. "పెళ్ళికూతుర్నిగూడా తీసుకురండమ్మా. లే, రాజ్యలక్ష్మి! లే." అని పౌరోహితుడు కేకవేశాడు. రాజ్యలక్ష్మి లోపలికివెళ్ళింది. పెళ్ళికుమార్తె ముస్తాబయి తల్లిప్రక్క నుంచోని ఉంది. తల్లి రమ్మంటోంది. "తలుపునానుకుని ఎంతసేపటికి బయలుదేరదేమిటమ్మా" అని రాజ్యలక్ష్మినిచూసి వెంకాయమ్మగారు (పెళ్ళికుమార్తెతల్లి) అన్నది. "సరేలే. సిగ్గులన్నీ తర్వాత. తొందరగా. ఆలస్యం అవుతోంది" అని రాజ్యలక్ష్మి నవ్వుతూ బుజ్జగించింది. సత్యవతికి దోవగూడా కనపించడంలేదు. రాజ్యలక్ష్మి చెయ్యిపట్టుకుని దోవజూపించి పీటమీద కూచోబెట్టి ప్రక్కనే కూర్చుంది.

భాస్కరుడికి ఈసిగ్గేమి అర్థంగావడంలేదు. ఓరగంటితో ప్రక్కకు చూశాడు. తలవంచుకుని కాలిగోళ్ళతో నేలమీద రాస్తున్నది సత్యవతి. "ఇదివరకెన్నిసారులు ఒకయింట్లో ఉన్నాము మాట్లాడలేదన్నమాటగాని. తను ఉన్నప్పుడు ఇతరులతో మాట్లాడడానికి మొదట మొదట కొంచెం సిగ్గుపడినా తర్వాత బాగానే మాట్లాడుతూ ఉండేదిగామూ, తనకు ఎన్నిసారులు బయటినించిపిలిస్తే తలుపుతీసిందికాదు. అయినా ఇంతమందిలో ఈలాకూర్చోడం సిగ్గుగామూ. ఈ ప్రదర్శన మేమిటి? కిరంతా ఈ చూడరావడ మేమిటి?" అని ఆలోచించుకున్నాడు అతను.

ఊళ్లో ముత్తైదువలుగూడా చాలామంది వచ్చారు. సత్యవతి స్నేహితురాండ్రు చాలామంది ఉన్నారు. వాళ్లకు అదోముచ్చట. వాళ్ళు ఎవళ్లతోనూ ఈలాజరిగింది అని చెప్పలేరుగాని వాళ్ళలోవాళ్ళు ఏమో ఆనందపడతారు. పసిపిల్లలుకూడా అక్కడ చాలామంది కూర్చున్నారు. వాళ్ళకు అక్కడ జరిగేదేమీ అర్థంగాదు. వాళ్ళకల్లా ఆరోజున ఆయింట్లో భోజనాలు.

భాస్కరుడు తనమనస్సులో ఏదో ఆలోచించుకుంటున్నాడు. ఆ ఆలోచన కంతూపొంతూలేదు. సత్యవతి ప్రతిరోజూకన్న అతనికి అందంగా కనపడుతున్నది. అతను తన అదృష్టాన్ని అభినందించుకుంటూ రాబొయ్యే సౌఖ్యాలు ఆలోచించుకుంటున్నాడు. కళశం ఎత్తి నీళ్ళుపోస్తున్నాడు. పౌరోహితుడు చెప్పేనవన్నీ చేస్తున్నాడు కాని మనస్సుమాత్రం పరుగెత్తుతోంది. ఫల

ప్రదానాల వేళయింది. పళ్లెంలో తాంబూలాలు, ఖర్జూరపండ్లు పెట్టించి "ఇద్దరూ పుచ్చుకోండి" అన్నాడు పురోహితుడు. భాస్కరుడు పుచ్చుకున్నాడు. "నీవు కూడానమ్మా" అన్నాడాయన. సత్యవతి అతికష్టం మీద చెయ్యితీసి పళ్ళాన్ని తాకింది. ఇంతలో ఒక ముసలాయన "అలా కాదండీ. శాస్త్రం ఏమిటంటే పిల్లనడుంమీదుగా చెయ్యివేసి పట్టుకోవాలి పళ్లెం ఇద్దరూకలసి" అన్నాడు. నిజమేనని కళ్ళుకూడా కనపడని మరొక ముసలాయన బలపరిచాడు.

"ఏలాగయినా ఫరవాలేదండి" అన్నాడు పురోహితుడు. పెద్దవాడయినా చిన్నవాళ్ళ అభిప్రాయాలు తెలిసినవాడు.

"అలా కాదు. అలా చేయకపోతే తప్పుకూడానూ" అని మొదటి ముసలాయన.

"నిజమే, అందాకా ఎందుకు? మా నాయనగారు ఒకసారి దీనివిషయమై చర్చవచ్చినప్పుడు చెప్పారు అలాచేయకపోతే తప్పని. ధర్మశాస్త్రంలో అలాఉన్నప్పుడు అలా చెయ్యకపోతే దోషం."

ఈవిషయమై పెళ్ళికుమారుడు, పెళ్ళికుమార్తెల అభిప్రాయం పుచ్చుకుంటేనో?

"సరే, అలాగే కానీయండి" అని పురోహితుడు భాస్కరుడితో "మీదిగా చెయ్యివేసి చెయ్యి ఇటు రానిచ్చి పళ్లెంపుచ్చుకో, నీవుకూడా పట్టుకోఅమ్మా" అన్నాడు. భాస్కరుడు మనస్సులో ఏలాఉన్నా తొందరగా చెయ్యలేకపోయినాడు.

"ఊఁ, ఆలస్యంచేస్తేగాదు. వేళమించిపోతోంది, పన్నెండుదాటింది చూశావా?" అని పురోహితుడు అదిలించాడు.

తప్పనిసరిఅయింది భాస్కరుడికి. మీదిగా చెయ్యి వేస్తుంటే ఒళ్ళుగగుర్పొడిచింది. అంతమందిలో అలా చేస్తుంటే తనకే ఏమిటో చాలాకష్టంగా ఉంది. కార్యం అంటూ ఒక తతంగం జరపడం, ఊళ్ళోవాళ్ళు యావన్మందీ రావడం, వాళ్ళందరిమధ్య తాను భార్యనడుము మీద చెయ్యివేయడం అతనికేమీ బాగుండలేదు. అసంతుష్టిగా ఉండనికాదు. భార్య సిగ్గుతో వంచుకున్న మొహం అతనికి కనపడ్డది. ఆమె ఎక్కువసిగ్గుపడుతున్నదని అనుకున్నాడు. అందులోనూ వాళ్ళందరూ అలా కావలెనని, ఇలా కావలెనని సిద్ధాంతాలు, రాద్ధాంతాలున్నూ. "నే నాపని చెయ్యనండి" అని నిర్మొహమాటంగా అనాలనిపించింది. కాని అనలేకపోయినాడు. అంటే ఏమౌతుందో ఆలోచించుకున్నాడు ముందరనే. వాళ్ళ నాన్న వస్తాడు "నాయనా, చెప్పినమాటవినూ, పెద్దలంతా చెప్పుతుంటేనూ" అంటాడు. అమ్మవచ్చి "ఏమిట్రా భాస్కరం! అదేమిటి? ఎందుకూ మగవాడికి నీకు గూడా ఆసిగ్గూ?" అంటుంది. అక్కగారుకూడా వస్తుందేమో. వచ్చి "తమ్ముడూ తొందరగాకానీ, ఆలస్యమయిపోతుంది అన్నానికి ఆకలి ఆవుతోంది" అంటుందేమో. అతనికేమీ తోచలేదు. ఒకవేళ తనుగూడా పెళ్ళికుమారుడిగా గాక ఆ సభాజనంమధ్య ఉన్నట్టయితే అందరిమాదిరిగా సంతోషించేవాడే నేమో అని తోచింది.

చివరకు నడుముమీదిగా చెయ్యివేసి పళ్లెంపట్టుకున్నాడు. ఆమెకూడా పళ్లెం మెల్లగా తాకింది. నడుముమీదిగా చెయ్యివేసిం తర్వాత చుట్టుప్రక్కలవాళ్ళు ఏమనుకుంటున్నారో అనే ఆలోచన బలమయింది. కాని తలఎత్తి ఇటుఅటు చూడలేకపోయినాడు.

ఆడవాళ్ళల్లో పన్నెండేళ్ళఅమ్మాయి వీళ్ళ వైపు చూసి అమితంగా సంతోషిస్తోంది మనస్సులో. ముసిముసినవ్వులు నవ్వుతోంది. ఏదో పరమానందం అనుభవిస్తోంది. ప్రక్కనున్న ఆపిల్ల ముత్తవతల్లి చూసి, ఏమే ఎందుకు అంత ఉబలాటం రేపు నీమొగుడూ ఇంతేలే" అన్నది. ఆపిల్ల "చాలులేవూ" అని చాలాసిగ్గుపడి మొహం చిన్నపుచ్చుకున్నది.

అదేసమయంలో తను అటువైపు చూడనట్టునటిస్తూ దొంగతనంగా ఈదంపతులవైపు చూస్తున్నాడు సంభావనకువచ్చిన ఒక సంస్కృతవిద్యార్థి. ఒక ముసలాయన ఆ దొంగతనం కనుక్కొని "ఏం చూస్తావురా వెర్రయ్యా! రేపు నీవూ ఇంతేలే" అన్నాడు. వెంభొట్లు చిరునవ్వునవ్వుతూ తలవంచుకొని సిగ్గుపడ్డాడు.

వాళ్ళింటికివచ్చి ఎప్పుడూ ఆడుకుండే ఓ అమ్మాయి పదేళ్ళదివచ్చి "సత్యవతీ" అని పిలిచింది. సత్యవతి తలన్నఎత్తి చూసిందికాదు సిగ్గుతో.

కొంతసేపయిన తర్వాత భాస్కరుడు అంతా ఏమనుకుంటున్నారో చూద్దామని అనిపించి తలఎత్తి అటూ ఇటూ పరకాయించి చూశాడు. అతనిచూపులున్నూ, అక్కగారిచూపులున్నూ కలుసుకున్నయి. ఆమె చిరునవ్వు నవ్వింది. అతనికి సిగ్గువచ్చి తలవంచుకున్నాడు.

ఫలప్రదానాలు అయిపోవడంతోటే తతంగం కానిచ్చి తొందరగా పీటలమీదనించి లేవతీసేటప్పటికి ఒంటిగంటయింది. పెళ్ళివారు విడిదికి వెళ్ళివచ్చి భోజనాలయ్యేటప్పటికి మూడుదాటింది.

## ౮

రాత్రి తతంగంకూడా అయింతర్వాత భోజనాలూ పిదప పాన్సూప అదీను.

ఆ రాత్రి భోజనాలముందర కొంచెం గందరగోళమయింది. పెళ్ళివారి ఆడవారికి ప్రత్యేకం ఒక చిన్న గదిలో భోజనాలు ఏర్పాటుచేశారు. పెళ్ళివారి ఆడవాళ్ళు నలుగురూ కూర్చుండేసరికి ఆ గదిలో చోటు చాలిందికాదు. వాళ్ళు ఆలాగే ఒత్తుకొనికూర్చున్నారు. విస్తళ్ళువేయడానికివచ్చినాయన విస్తళ్ళుసరిగా పడకపోవడంచూసి ఆ గదిలోనే ఒకమూల ఉన్నగంపలు అవీతీసివేయించడానికి ఏర్పాటు చేయిస్తున్నాడు. ఇంతలోకే పెళ్ళికుమార్తెతల్లి వెంకాయమ్మగారు పచ్చడి వడ్డిస్తూవచ్చింది. చోటుకూడా అప్పుడే ఖాళీఅయింది. సర్దుకొంటూ ఒకావిడ అన్నది "సర్దుకోండర్రా. విశాలంగా కూర్చోండి, పెళ్ళివారింట్లో కూచోటానికన్నా చోటులేదనుకుంటూంటిరే" అని వరసచేసుకుని.

వెంకాయమ్మగారు ముక్కోపి. స్వాతిశయం తోడయింది. ఇదివరలోనే ఆమెకు వియ్యపురాలు సీతమ్మగారికీ మాటమాట జరగడం, తగాదాలు పెరగడం అయింది. వెంకాయమ్మగారు చాలా గడసరికూడానూ. ఏమాత్రం సరిపెట్టుకుపోదు. 'ఎందుకు పోవాలె' అని ఒకధీమసా.

ఆమె ఆమాటవినడంతోనే అందుకున్నది "పెళ్ళివారింట్లో చోటు ఎక్కడినించివస్తుందీ" అని ఆ గదిలోనించి ఇవతలకాలు వేసి "పెళ్ళికివచ్చినంతగుంపు కార్యానికివస్తే పెళ్ళివారింట్లో చోటు ఎక్కడినించివస్తుందీ. ఇంతమందివస్తారని పందిళ్లూపాకలూ వేయించలే" అని బాడించుకుంటూ వెళ్లిపోయింది.

పెళ్లివారి ఆడవారిలో గోలపుట్టింది. సీతమ్మగారికి తలవంపులయింది. అందర్నీ తీసుకువచ్చింది తను. అందరికీ మర్యాద జరుగవలసినబాధ్యత ఆమెది. ఏమి అనకుండా ఊరుకుంటే తన బంధువులకు కోపంవస్తుంది. అవమానంగానూ ఉంది. అందులోనూ వియ్యపురాలు మహాగడుసు అని ఇదివరకే తెలుసు. పెళ్ళిలో ప్రతి విషయంలో గిల్లి ఖజ్జాపెట్టుకుంది. ఏమి అనకుండా ఊరుకుంటే ఆమె మరీమాటలు మీరుతుంది. కోపం వచ్చింది. అసలే ఆడది. నామర్దామాటలు వినేటప్పటికి రోషంపెరిగింది. "లేవండర్రా! పెళ్ళివారిగుంపుకు ఈవిడేమిపెట్టక్కర్లేదు. పెళ్ళివారెవరూ ఈవిడ సత్రంలో జారిపడడానికి రాలేదు తేరగా వచ్చిందిగదా అని. లేవండి!! చాలు ఈ మర్యాదా అదీను." అని లేచింది అంతటితో అంతా లేచారు.

ఈగోల నిముసంలో మధ్యహాలులోనూ, అరుగులమీద కూర్చున్న మగవాళ్ళచెవిని పడ్డది. అంతా లోపలికి వచ్చారు సర్దడానికి.

ఇంతట్లోనే లోపలినించి వెంకాయమ్మగారు అంటున్నది - ఎవరో చెప్పారుకాబోలు - "వెళ్ళితే వెళ్ళనీ. ఇంతమంది వస్తే చోటు ఏంచాలుతుంది అన్నానూ. చాలాగొప్ప తప్పే. పోనీ వెళ్ళి వండుకు తింటారు. ఇంతమంది వచ్చినప్పుడు వండుకుతినలేరూ!" అని. అందరూ వింటున్నారు. మగవారుకూడా తయారు అవుతున్నారు వెళ్ళిపోవడానికి. రాజ్యలక్ష్మమాత్రం తల్లి ఏమో అనబోతుంటే ఊరుకోవమ్మా అని అణచిపెట్టుతున్నది.

వీళ్ళు అందరూ తయారవడం చూసి శివావధాన్లుగారు లోపలినించివచ్చి "బాబూ ఊరుకోండి. వెళ్ళబోకండి. మాయింట్లోదానిబుద్ధి తక్కువయింది. నేను

కేకలువేసివచ్చా లెండి. నామాటవినండి. అక్కగారూ భోజనంచేసి మరీ మీయిష్టంవచ్చినట్టు కానివ్వండి.'' అని చాలా బ్రతిమాలుకున్నాడు. ఊళ్ళో పెద్దలు కూడా ''అలాగే కానీయండి'' అని సలహాయిస్తూ ''ఆబ్రాహ్మడు మంచివాడు'' అని సర్దారు. ఆపూటకు భోజనాలేలాగయితేనేం అయిపోయినయి. భోజనాలయ్యేసరికి బ్రహ్మప్రళయమయింది.

భోజనాలయి పెళ్ళివారు విడిదికి వెళ్ళుతుంటే శివావధాన్లుగారుకూడా వెంబడించారు. అందరూ విడిది చేరినతర్వాత అవధాన్లుగారు క్షమించవలసిందనీ, ఈ లాంటిపని జరిగినందులకు చాలా విచారిస్తున్నాననీ, తనయింటిది ఏదో తెలివితక్కువగా అన్నదనీ చెప్పుకుంటున్నాడు. ఇంతలోనే ఇంటిలో ఆడవాళ్ళల్లో గుసగుసలు బయలుదేరినయి ఈపూట ఏమైనాసరే బయలుదేరాలిసించేనని. మనిషి కొకమాట మాట్లాడుతున్నారు ఆడవాళ్ళు. ''ఆడదిగదా! మగవాళ్ళు ఉన్నాగనయినా చూడకుండా యిష్టంవచ్చినట్టు గుంపువచ్చారని అంటుందా? ఏమయినా పనిపట్టాలిసిందే. ఈవిడ తేరతిండి తినడానికి వచ్చామా మనమంతా పెట్టేదాత వచ్చిందిగదా ఒకరోజు గడిచినా గడిచినట్టేనని. ఈ పూటనే బయలుదేరండ్రా. ప్రయాణాలు కాండి''అని నోటికొకమాట.

''ఏమిట్రా ఆకేకలు'' అని రామశాస్త్రిగారన్నారు.

''ఇంతగోలచేసింతర్వాత నామర్దాగా మనవాళ్ళు ఉండరట'' అని లోపలినించి జవాబు

వెంటనే శివావధాన్లుగారు అందుకుని రామశాస్త్రిగారిచేతులు పట్టుకుని ''క్షమించండి. ఇప్పుడు ఎటుగాని వేళ వెళ్లకండి. ఇవ్వి చేతులుకావు కాళ్ళనుకోండి. మనవాళ్ళతోగూడా చెప్తాను'' అని లోపలికివెళ్ళి. ''అమ్మా పొరపాటయింది. ఈమటుకు క్షమించండి. దానిసంగతి ఇదివరకే తెలుసుగదా. నన్నుచూసి అయినా ఊరుకోండి'' అన్నారు.

''అన్నగారూ! మిమ్మల్నిచూసి అవిడ అంటుంటే చేతగానట్లు పడమన్నారూ?''

''పడమంటంకాదు. నామర్యాద కాపాడండి. ఈ కాస్తపని అయింతర్వాత మీయిష్టం'' అని సర్దుబాటు మాటలు చెపుతున్నాడు. వెళ్ళవలసిందే అని ఆడవాళ్ళ పట్టుదలమాత్రం ఎక్కువ అవుతున్నది.

భాస్కరరావు అక్కగారిదగ్గరకు వెళ్ళి ''అక్కాయి. ఎందుకీగోల. ఎందుకు వచ్చిన అప్రతిష్ఠ. వాళ్ళింటికి వచ్చాం గనుక ఆవిడ యిష్టంవచ్చినట్టు అన్నది. ఆసంగతి తరువాత చూచుకోవచ్చుగాని ఇప్పుడేమిటాపట్టు. ఆయనతో ఎందుకు? అమ్మతో చెప్పు.'' అన్నాడు.

రాజ్యలక్ష్మి అమ్మదగ్గరకు వెళ్ళి ''ఏమిటే అమ్మా! ఇప్పుడీగోల. ఈరాత్రి కానిమ్మనోని సత్యవతినికూడా తీసుకువెళ్ళి ఇహపంపకు. అది బాగుంటుంది. ఇప్పుడా గోల పెట్టాలిసింది'' అని చెప్పి నాన్నగారివద్దకు వెళ్ళి పెళ్ళివారింటికి వెళ్ళేప్రయత్నంచేసింది.

పెళ్ళివారు తనయింటికి బయలుదేరే ప్రయత్నంలో ఉండడంచూచి శివావధాన్లు క్షమించమని మరోమాటు కోరుకుని ఇంటికివెళ్లాడు. వెళ్లగానే పెళ్లాన్ని ''నీదుంపతెగా! నీతో నాకు చావనిచావు, బతకనిబతుకూ అయింది. వెధవముండవు చావనా చచ్చావుగావు. గత్తరవచ్చి నాకోసమే బతికావు. వెధవవాగుడు వాగి ప్రతిచోట నాకు తలవంపులే. నీకేం పోయేరోగం వచ్చింది? మర్యాదా మంచీ అక్కర్లే! వాళ్ళని బ్రతిమాలుకునేటప్పటికి బ్రహ్మదేవుడు దిగివచ్చాడు. వెళ్లిపోతామని కూర్చుంటే గడ్డంపట్టుకుని బ్రతిమాలుకున్నాను. వెధవకుంటిమాట అని ఆకొస్తా చెడగొడతావు. వెధవవంశం ఎక్కడ దాపరమయిందో చంపుకు తింటున్నావు. ఈపూటకైనా ఊరుకో. వాళ్ళను గుమ్మం దాటనీ'' అని కోపంకాకుండా బ్రతిమాలడం కాకుండా అయనతిప్పలు ఆయనపడ్డాడు. ఆవిడ జన్మంలో మొగుడిమాటకు సమాధానం చెప్పకుండా ఉండలే. అదే మొదటిసారి. చాలామంది కొత్తవాళ్లు ఉన్నారనో మరిదేనికో.

పెళ్లివారు వెళ్లుతామన్నమాట ఆవిణ్ణి ములుకులా తాకింది.

౫

పెళ్లివారు మళ్లీవచ్చారు. పాన్పువేసే ప్రయత్నంలో ఉన్నారు. దంపతులంచర్నీ విడిదిలోఉండకుండా రామశాస్త్రిగారు తీసుకువచ్చారు. వీళ్లపనిలో వీరున్నారు. ముసలిదంపతులు తాంబూలాలు తొందరగా తీసుకొని పోయినారు. నూతనదంపతులదగ్గరనే వచ్చిందిచిక్కు. వాళ్ళు సిగ్గుపడడంచూసి అమితంగా నవ్వుతూ, వాళ్ళు సిగ్గుపడినకొద్దీ భర్తలచేత భార్యలచేతులలో తాంబూలాలు పెట్టించుతున్నారు. అదిఅంతా ఆనందవీధిలాగా కనుపట్టుతున్నది.

ఇద్దర్నీ గదిలోకి పంపారు.

ఈసమయం వెంకాయమ్మగారు వృథాగా పోగొట్టుకోలేదు. వాళ్ళువెళ్ళిపోవాలె ననుకున్నారన్న సంగతి ఆమెకు చాలా కోపం తెప్పించింది. దాని విషయమై చాలాసేపటినించి ఆలోచిస్తున్నది ఆమె. కోపంపట్టజాలక చివరకు "వెళ్ళుతాం, వెళ్ళుతాం, అని బెదరింపుమాటలు కామాలు. వెళ్ళకుండా ఊరుకున్నారేం? బెదిరిస్తే ఎవరు బెదురుతారేమిటి? తెలివిగలవాళ్ళయితే వెళ్ళాలి." అని కోపంకాస్త వెళ్ళబుచ్చింది. అందరూ విన్నారు.

రామశాస్త్రిగారికి చాలాకోపంవచ్చింది. సీతమ్మగారుకూడా కోపగించుకున్నది ఇద్దరూ ఒకచోట చేరారు. మిగిలినవాళ్ళు వారిచుట్టూ చేరారు. తలా ఒకమాటా చెపుతున్నారు. రామశాస్త్రిగారు వెంటనే బయలుదేరే ప్రయత్నం చెయ్యమన్నారు. ఆ కోపంలో రాత్రి ప్రయాణంసాగించడం కష్టమనేమాటే వారికి తోచలేదు.

అందరికి వెళ్ళిపోవాలెనని మాత్రం గట్టిగా ఉంది. తెల్లవారుజామునైనా ప్రయాణం తప్పదని ఆలోచించుకుంటున్నారు. కాని అప్పుడు జరిగిన అవమానానికి ప్రతీకారంమాట? ఎవరికీ తోచలేదు. రాజ్యలక్ష్మి అన్నది "ఇప్పుడు మనమేమీ మాట్లాడవద్దు. మాట్లాడి అనవసరంగా చెడ్డపేరు తెచ్చుకుంటాం. వాళ్ళన్నవి ఎవరికీ తెలియదు. మనంవెళ్ళడం వెల్లడవుతుంది. ఇందాకా వచ్చింతర్వాత అన్నీ ఇబ్బందులే. తెల్లవారిందాకా ఓర్చుకొని తెల్లవారుజామునే ప్రయాణం చేద్దాము. పిల్లను వాళ్ళు పంపుతారా పంపుతారు. లేకపోతే తరువాతసంగతి చూడవచ్చు." అని అందరూ సరేనంటే సరేనన్నారు.

భాస్కరరావుకు ఈజరిగిన విషయాలు మనస్కరించలేదు. తాను సంతోషంగా ఉన్నప్పుడు ఈలాంటిది జరగడం ఉత్సాహభంగంగా ఉంది.

అతను ఈ జరిగిన విషయం ఎంత మరిచిపో ప్రయత్నించినా అతని సంతోషసుధాకరుడికి ఈ కళంకం తప్పిందిగాదు. సుధాకరుడి ప్రకాశం ఎక్కువైన కొద్దీ కళంకం తగ్గింది ఏమాత్రమో.

* * *

తెల్లవారుజామున్నేలేచి పెళ్ళివారు వెళ్ళే ప్రయత్నాలు చేశారు. తాము వెళ్లవలసిఉందనీ, నిద్రలేవగానే కొడుకును కోడల్ని పంపవలసిందనీ రామశాస్త్రిగారు కన్యాదాతగారింటికి కబురుచేశారు. శివావధాన్లుగారు తిరిగి కాళ్ళబేరానికి తయారయినారు. కాని ఎవరూ కూడ ఈతడవ కనికరించలేదు. రామశాస్త్రిగారు బాగానే పట్టుపట్టారు. "పెళ్లివారంగదా? గడ్డిపోచమాత్రమయినా విలువచేసినట్టు మాట్లాడకపోతే! మేం యిహ ఉండమండీ, ఇష్టమయితే మీకుమార్తెను పంపండి లేకపోతే మానేయండి." అని రామశాస్త్రిగారు నిర్మొహమాటంగా చెప్పారు. పాపం! శివావధాన్లుగారు ఇంటివద్ద భార్యకూ చెప్పలేదు. ఇక్కడ వీళ్ళకూ చెప్పలేదు.

శివావధాన్లుగారు యింటికి వచ్చి పెళ్ళాంమీద కేకలులాంటివి వేస్తున్నాడు. ఆమె వీటిని వింటున్నట్టేలేదు. ముందు ఏం జరుగుతుంది? అల్లుడు వెళ్ళుతాడా? ఇవ్వే ఆలోచనలు, ఇంతలో తెల్లవారింది. రామశాస్త్రిగారు మనిషిని పంపాడు. అతను వచ్చేసరికి భాస్కరరావు లేచి మొహంకడుక్కుంటున్నాడు. నాన్నగారు బయలుదేరి రమ్మన్నారని వినగానే మొహంకడుక్కోవడం పూర్తిగానిచ్చి భాస్కరరావు బయలుదేరాడు. ప్రస్తుతం జరుగుతున్నరగడలో తనువెళ్ళడం అత్తమామలు మెచ్చరు గనక అతనికి వాళ్ళతో చెప్పడానికి

మనస్కరించలేదు. భాస్కరుడు బయలుదేరుతుండగా మనిషి నాడు "అమ్మాయిగార్నికూడా తీసుకురమ్మన్నారండి తమర్ని" అని శివావధాన్లుగారితో చెప్పాడు. ఆయన ఏమి మాట్లాడలేదు.

అల్లుడు బయలుదేరుతోంటేనే వెంకాయమ్మగారికి ఒళ్ళు మండుకుపోతోంది. అతన్ని చాలామాటలు అనాలనని అనుకుంది. అనలేదుగాని ఏగుణానఉందో. కూతుర్ని పంపుమని అనేసరికి కోపజ్వాల ప్రజ్వరిల్లి 'మా అమ్మాయిరాదు. మేం పంపమని చెప్పు. బెదిరించి వెళ్ళుతున్నారుగా, వెళ్ళనీ. ఆయనకు పెళ్లాం కావలెనని వచ్చినప్పుడే ఆయెను" అన్నది.

భాస్కరరావుకు ఈమాటలు వినేసరికి అమితకోపం వచ్చింది. ఈమె ఒక్కర్తె మూలకంగా కాకపోతే కార్యం యథావత్తూ సలక్షణంగా జరిగేదని అతనికి తెలుసు. ఎప్పుడూ ఆవిడయింతే పుట్టుమొదటినుంచి. ఆవిడకు సమాధానం యివ్వడంకూడా నామర్దా అని అతను మాట్లాడకుండా వెళ్ళాడు. కాని అల్లుడనైనా విచారించకుండా అన్న ఈమాటమాత్రం హృదయం తొలిచేసింది.

ఆమనిషి ఆ మాటలు రామశాస్త్రిగారికి చెప్పాడు. వాళ్ళకోపాగ్నికి ఇంధనంవేసినట్లయింది. "పంపకపోతె మానె. వచ్చినప్పుడే వస్తుంది" అని ప్రయాణాలు సాగిస్తున్నారు.

## ౬

సత్యవతికూడా జరిగినసంగతంతా వినకుండా ఉండలేదు. తప్పుకూడా తల్లిదేనని తెలుసు. ఇదేమామూలు ఇంటిదగ్గర ఎప్పుడూ ఆవిడ అభిప్రాయమే ఇంట్లో అందరికీ ఆజ్ఞ. ఇంట్లో అందరికి భావదాస్యమే. సత్యవతిగాని మిగిలినవాళ్ళుగాని ఇవి మాకు బాగుంటాయి అనడానికి వీల్లేదు. ఆమె బాగున్నవంటే అందరికీ బాగుండి తీరవలె. బాగుండలేదంటే ఆ ఇంట్లో పురుగుకూడా ఆవైపు చూడకూడదు. సత్యవతికి తల్లిని ధిక్కరించవలెనని అభిప్రాయం ఉండేది. కాని భయపడేది. ఇప్పుడు జరిగింది అందరికీ నామర్దాఅయినదిన్ని, కక్షలు పెంచేదీని అయినవిషయం.

సత్యవతికి ఆలోచించుకోవడానికి కావలసిన సమయమైనా లేదు. కాని కొంచెంసేపటిలోనే తల్లికి ఇష్టం లేకపోయినా వెళ్లిపోవడమేవిధి అని నిశ్చయించుకుంది. తండ్రి ధైర్యంచేసి తీసుకువెళ్లేట్టు కనబడడంలేదు. తానైతాను తల్లితండ్రులతో ఆవిషయం చెప్పడమెలాగు? వాళ్ళు ఒప్పుకోవడమెట్లా? ఆమెకు ఏమితోచింది కాదు. రెండు మూడుసార్లు తండ్రిదగ్గరకు బయలుదేరి సగందూరంవెళ్లి మానేసింది. కాని వేళ ఎక్కువలేదు. వాళ్లు బయలుదేరబోతున్నారో, తీరా బయలుదేరారో.

నిమిషాలమీద జరగవలసినపని చివరకు ధైర్యంచేసి తండ్రిదగ్గరకువెళ్లి ప్రక్కన కూర్చున్నది. రెండుసార్లు చెప్పవలెనని ప్రయత్నంచేసికూడా చెప్పలేకపోయింది. చివరకు "నాన్నా! ఏమి టీపోట్లాట. అప్రతిష్ఠకాదూ నలుగురిలో." అన్నది.

"అవునమ్మా! అవును. ఏంచెయ్యను చెప్పు తల్లీ. మీఅమ్మ రాక్షసి. చెప్పినమాట వినదు. పదిమందిలో నాకు తలవంపులు."

ఆయనంతట ఆయన తనవెళ్ళడంమాట ఎత్తుతాడేమోనని ఉన్న సత్యవతికి ఆశాభంగం అయింది. పునః ప్రయత్నముచేసి "నాన్నా, నన్నుపంపకపోతే మరికొంపవస్తుందేమో" అన్నది.

"రాదమ్మా మరి. వాళ్ళతప్పేంఉంది. ప్రతిదానికి మనరాక్షసే కారణం. కోపమేవస్తుంది. ఏంచెయ్యమన్నావు! చెప్పు."

"వారు బయలుదేరేముందు అక్కడ దిగవిడ్చి వస్తేనో."

"ఆమాటఅంటే మీ అమ్మ నన్ను, నిన్ను, విరుచుకు తింటుంది."

"ఏవిధంగానూ ఆదివాళ్లు తప్పవు ఎప్పుడో ఒకప్పుడు. నన్నుతీసుకువెళ్లి దిగడిస్తే అప్రతిష్ఠ తప్పుతుంది నాన్నా. లేకపోతే చాలా అప్రతిష్ఠ. ఆజన్మాంతం విరోధం."

"నిజమే నేనూ అదే ఆలోచిస్తున్నా తల్లీ, నీకున్న

బుద్ధి మీ అమ్మకుంటేనా" అని కూతుర్ని కౌగలించుకున్నాడు. కళ్ళవెంట నీళ్ళు కారినయి. అవి తుడుచుకుని లేచి ఆయనే పెట్టె పట్టుకుని కూతుర్ని వెంటబెట్టుకుని బయలుదేరాడు. భార్య చూసింది. ఈ ద్రోహం ఆమెకు ఏమీ అర్థంకాలేదు. అంత ధైర్యంగా భర్త బయలుదేరుతాడని ఆమె జన్మలో అనుకోలేదు. తీరా అక్కడికేనని స్పష్టమైనతర్వాత గబగబ బయటకివచ్చి, "వల్లకాదు తీసుకుపోవడానికి" అని పెట్టెలాక్కున్నది. సత్యవతి తండ్రిప్రక్కనచేరి రహస్యంగా "పెట్టెలేకపోతే మానె నాన్నా, ఆలస్యమవుతుంది." అన్నది. అంతట ఇద్దరూ మాట్లాడకుండా నడిచి వెళ్ళారు. వెంకాయమ్మగారు నిర్ఘాంతపోయి చూస్తున్నది నుంచుని.

శివావధాన్లు రామశాస్త్రిగారిని క్షమించుమని పదే పదేకోరి, తన శక్తికిమించినపని జరిగిందనీ, కుమార్తె పెట్టెకూడా తీసుకుపోవడానికి వీలయిందికాదనీ, మర్నాడు యతీపంపుతాననీ, జరిగినది మనస్సులో పెట్టుకోక సత్యవతిని కుమార్తెవలె చూడుకోమనీ, రామశాస్త్రిగారితోనూ, సీతమ్మగారితోనూ, రాజ్యలక్ష్మితోనూ చెప్పి వెనక్కు తిరిగాడు.

—మొదలి వెంకటసుబ్రహ్మణ్యశర్మ.



# ఒకడు

౧

చేదయిన జీవితమ్ము నాశించినాడు
ముసలిగొంతుల హుంకరింపులకు దలకి
దిగులుపడినాడు నవనవేందీవరార్ద్రి
హృదయ సుకుమారనేత్రాల కొదిగినాడు.

దద్దరిల్లును కులపర్వతాలు; కెరలి
ఘూర్ణమైపోవు సప్తమహార్ణవములు
పిరుచుకొని పడ్డజీవన విషమభరము
జాలిగా ఆమెకన్నుల వ్రాలినంత

గ్రుడ్ల నెత్తుటిపొంగు గ్రుక్కుకొనినాడు
నానుభూతిని హృదయమ్ము చాచినాడు
గుసగుసలు వోయినారు ముక్కోటిజనులు
తొలగిపో లేదు హృదయమందు కొనలేదు.

✠

౨

బుసలుకొట్టిన చంద్రికావిసరమందు
పన్నుకొని రేకురేకు ఆశీర్వచమ్ము
క్రక్కు యెరుగని దామ మాధ్వమున నవ్వ
మల్లెపూదండ యగునె? ఈ తెల్లత్రాచు

ఏటిగాలికి పొంగిన పాటతేపి
కరచుకొన్నది యామెరక్తంపుటెదను
పచ్చివెన్నెల కన్నుల పరువమరసి
పాటలకు నోచుకోని నిర్భాగ్యగళము.

౩

ఒకరిజూచిన నొకరు నవ్వుకొనినారు
ఎదతెరచి యాతిథేయ మందిచ్చెనతడు
పేదకన్నుల సుధవోసి పిలిచె నామె
పిడుగు పడినది--ఇరువురు వడికినారు.

౪

నగలదన్నును వజ్రకవాటములను
ఆవులించి గాండ్రించు సింహాల నదిమి
బొబ్బలెత్తింపు కృతసటాస్ఫోటనమున
యువక! నీస్నిగ్ధహృదయమ్ము ఉడికెనేని.

—ఇంద్రకంటి హనుమచ్ఛాస్త్రి.




# సింహళద్వీపం కైఫియ్యతు

[మధుర ఆంధ్రనాయకరాజు సింహళద్వీపపు రాజును జయించిన వృత్తాంతము.]

ఆ మధురనాయకుడు సకలదళసమేతముగా పోఖపాశ్యం ప్రయాణభేరిన్ని లోకవాద్యం జయభేరిన్ని శత్రుప్రాగా నున్న ఖండిరాజును యుద్ధమందు కొట్టితీసిన సింగళ ద్వీపమేళము మరిన్ని అష్టాదశవాయిద్యములతోకూడా సకలబిరుదులతో హాపుదాయిక్కి తమ సైన్యమున్ను సింగళప్రజలలున్ను సముద్రం పొంగినట్టు యేకప్రళ యముగా హాసుదాచుట్టున్ను ముందువెనకాల పెంచు ఆమహానాగానికి వృషభయమయున్యమున్ను నూతన ఖండి రాజు హాపుదాచుట్టుకొని దారిసైన్యమున్ను వారిమం త్రులు ప్రధానులు సేనానాథులున్ను యీప్రకారం సాగి వచ్చి మన్నారుకోవెలకి మూడురాత్రులు అప్పుడు వసి యించి సకలదళం వచ్చిచేరినపిమ్మట ఖండివారి దేశా ల్లోవుండే పన్నులున్ను ఆ సట్టు తమశీమలోవుండే సదే వలన్నియు రప్పించుకొని తమదళం పాళయగారు లజనం అందరిన్ని ఫిరంగులు మొదలయిన దండుసామా నులు సకలమున్ను వోడలెక్కించి సేతుపట్నంరేవున దిగి వుండమని పంపించి ఖండిరాజువారి శేఖరం ప్రధాని మంత్రులు దళవాయి అందరికిన్ని బుద్ధిమతులుచెప్పి వారి వారి యెదస్థానాను పొమ్మని అంపించి తాను దళ వాయి కేశవప్పనాయుడు రాజబంధువులు మొదలయి నకార్యస్థులు తనకు ప్రియముగావుండే పాళయపట్టు దొరకొడుకులు వారివారి పరిచారకులతోమాత్రం రమ్మని మితజనముతో వోడలెక్కి రామేశ్వరానికివచ్చి సేతు స్నానంచేసి సేతువులో గజదాన అశ్వదానం సహస్ర గోదానం భూదానం సహస్రకన్యకాదానం ద్విసహస్ర వృషభమనదానం అనేక భూరి మొదలయిన దాన ములు బ్రాహ్మలకిచ్చి రామనాథస్వామి దర్శనం అప్పటి తీర్థములన్నిటికిపోయి స్నానతర్పణతీర్థశ్రాద్ధము లన్నియుచేసి నగరకట్టడ కలగచేసి అందుకు అనేక గ్రామములు దానంచేసి రామనాథ పండారాన్ని నగరి కట్టడకున్ను ఆ స్థలానికిన్ని అధికారం యెన్నటికిన్ని మిరాశిగావుండమని నియమించి పెంచులక్షల వరహాలు పండారంచేతికి యిచ్చి ఆ స్వామికి మంటపగోపుర ప్రాకారాలకున్ను నగరికట్టడ గొప్పగా కట్టమనిన్ని అందుకు బంగారు వెండిపాత్రలు తక్కిన సామాను లన్నియు చేయించుకొమ్మని వరహాలు దానపూర్వక ముగా యిచ్చి పండారానికి పాలకీ మొదలయిన బహు మతులిచ్చి వారి మఠానికి పాలకీ సెల్వను ప్రత్యేకం గ్రామాలు యిచ్చి అనేకరత్నభూషణ దివ్యాంబర ములు స్వామికియిచ్చి ప్రయాణమై పామునేరుదాటి దర్భశయనానకువచ్చి అచ్చట సేతుస్నానం చక్రతీర్థ స్నానం తర్పణంచేసి సకలదానములున్ను విస్తారముగా చేసి స్వామిదర్శనంచేసి స్వామికి అనేకఅభిషేక నయివేద్యము చేయించి అనేకరత్నభూషణపీతాంబర ములు స్వర్ణరజితపాత్రలున్ను గ్రామాలున్ను విశేష గోపురప్రాకారమంటపాదులు కట్టించమని కొంత ద్రవ్యమున్ను యిచ్చి అప్పటినుంచి తిరువుత్తరకోశ మంగకువచ్చి అచ్చటి తీర్థములలో స్నానంచేసి స్వామి దర్శనంచేసి అనేకరత్నభూషణములున్ను గ్రామా లున్ను గోపురప్రాకారమంటపాలు విశేషముగా కట్ట మని కొంతద్రవ్యమున్ను యిచ్చి అచ్చటికి దేవీపట్నాన దిగివున్న పాళ్యమంతా రప్పించుకొని ఆదె ప్రయాణ

ముగా తిరక్కవల్లికివచ్చి పాళ్యం తాంబ్రపర్ణి శిద్ధువక్కొరై మొదలు తూర్పు కృష్ణాపురంవరకు దిగింది. ఖండి రాజును తనచేత చంపించినందుచేతనున్ను వారిజనం బహుశా మృతిబొందినారు గనుక ఆదోషపరిహారార్థంగా కడయా కృష్ణాపురంగ్రామాలు అగ్రహారంచేశి తామ్రపర్ణి పుణ్యనదిలో స్నానంచేశి బ్రాహ్మలును స్నానం చేశి తూర్పుపాళ్యం దిగివున్నతావున కృష్ణాపురముని తన పేరట విష్ణుగుడి శివునిగుడిన్ని తెప్పగుంటమంటపం అగ్రహారం పట్టమున్నుకట్టించి తిన్నక్కవల్లి ఆలోవారు తిరునగరి శ్రీవైకుంఠం తొమ్మిది తిరుపతులున్ను తిరుచ్చెందూరు వానమామలై తిరుక్కురుంగుడి మొదలయిన దివ్యదేశములన్ని సేవించి ఆ స్థలాలకంతా గ్రామాలు రత్నభూషణాలు పీతాంబరాలున్ను గోపురప్రాకారాలు మంటపాలు విశేషముగాకట్టను ద్రవ్యములిచ్చి అందుకంతా తగుమనుష్యులనేమించి ప్రయాణభేరి వేయించి దక్షిణాభిముఖంగా పాళ్యంసాగించుకొని కన్యాకుమారికి వచ్చి దరిశనంచేసుకొని అమ్మవారికి కావలశిన భూషణాదులున్ను దివ్యాంబరాలున్ను తిరుపణికి ద్రవ్యమున్ను గ్రామాలున్ను యిచ్చి సుచేంద్రానకు వచ్చి స్వామిదరిశనంచేశి ఆ స్థలానికిన్ని కావలశిన వస్త్రభూషణములున్ను యిప్పించి అచ్చటనుండి మలయాళం రామరాజును జెయించి కప్పంతీసుకొని అచ్చటనుండి కొచ్చిమీదికి పోయి ఆ రాజును జయించి కప్పంతీసుకొని అచ్చటనుండి కోళిక్కోటుకు పోయి ఆరాజును జెయించి కప్పంతీసుకొని అచ్చటినుండి పాలకాటిచెరికివచ్చి ఆరాజును జెయించి కప్పంతీసుకొని అచ్చటనుండి కోయంపుత్తూరికివచ్చి మయిసూరివారికిన్ని వీరికిన్ని వొడంబడికలు

**ఉషః**

౧

నిశ్శబ్దః పర్వతతుంగశృంగభాగః
నీరాగం వ్యోమ నిశ్చలాభూమిః
నిస్తబ్ధః పాదపరాజి రేష సాంద్రః
సంధ్యాకాలః కిముద్య సర్వేషాం?

౨

మధుర మధురానుగీతాః
ప్రాణిహృదానందజాతసంగీతాః
కిమివ మహీయతే తేజః
సూచిత మావిర్భవిష్య తీత్యాభిః!

౩

లలితమంగళ సువర్ణవృష్టిభిః
లలితలోకికత మోవిజృంభణః
అవిరతప్రకటితేశ్వరాకృతీ
రవిరుదేతి పరమార్థ దేశికః:

—మంచళ్ల సీతారామయ్య.

తీర్చి కొట్టంకింది సరహద్దు వ్యాజ్యములన్నియున్ను తీర్చుకొని జయస్థంభంవేశి దండుసాగించుకొని కనమ కింద పద్దెనిమిదిగెల్లున్ను కట్టి ముస్తీపురాయమని తగు మనుష్యులను నేమకంచేసి రాణాలకున్ను సరుదార్లను నిశ్చయించి రాజధానియయిన మధురకు విజయంచేసి మీనాక్షీసుందరేశ్వరుల దర్శనమున్ను చేశి సంతోష చిత్తులై రాజ్యపరిపాలనం చేస్తావుండిరి. తర్వాత మధుర చిరుతనాపల్యసముస్థానంవుండే పర్యంతరం ఖరారు చొప్పున ఖండిదేశంవారున్ను మలయాళ రామరాజున్ను నేమకప్పక నడుస్తావచ్చిరి. సముస్థానం మొత్తుపడ్డపిమ్మట శివగంగశీమలో వళ్ళికూవిక్క గ్రామములో నాలు నగరున్ను కట్టించి రామనాథపురంవారున్ను శివగంగవారున్ను గ్రామములున్నుయిచ్చి మాకు కావలశినదిన్నియిచ్చి నడిపించిరి గనుక యిల్లానుండగా ఖండిదేశంలో యిప్పటి రాజుకు ముందటి రాజుకు ముందటి రాజు మాతాతగారిదినాల్లో కొన్ని వస్త్రభూషణాదులున్ను అక్కడి అపూర్వపదార్థములున్ను యిచ్చి వారికార్యస్థులను పంపించి వారివారి ప్రాచారప్రకారం మరికూడలు తప్పకుండా నడుచుకొమ్మని చెప్పిపంపించి వార్లు అచ్చటికి వచ్చి కన్యకార్థముగా మనవి చేసుకొన్నప్పుడు మాతాత విజయరామముస్తి తిరుమలనాయనయ్యగారు చెప్పింది మీరాజు యిచ్చటికి వచ్చేదిలేదు. మేము అచ్చటికి వచ్చేదిలేదు గనక వివాహ మెట్లానడుచును సరిపడదు పొమ్మని వార్లుతెచ్చిన పదార్థములు చొప్పకొనక పంపించి విడిచిరి. అటుతర్వాత రుధిరోద్గారి సంవత్సరం యేస్థలసంఘట్టన్ సాయిపురామనాథపురానికి వచ్చివున్నప్పుడు యిప్పుడువుండేరాజు తనమామ అప్ప

సామినాయుడున్ను, వెంకటపెరుమాళ్ళునాయణ్ణిన్ని పంపించి వారివశాన కొంత వస్త్రభూషణములున్ను కొంతద్రవ్యమున్ను యిచ్చి పంపించి నజరుగాపెట్టి కనుక్కొమ్మనిన్ని ఆపించినందున వారువచ్చి తొండమానుడి శీమలోనుండి మారాజు తను సముఖానను కన్యకార్థముగానున్ను తమ భేటీకి కొంతనజరుసామగ్రియున్ను యిచ్చి పంపించినారు. మేము సముఖానను వచ్చేటందుకు ఉత్తరవుపంపించవలెనని వారి మనుష్యులను అంపించినయడల మాకు అన్నిసంగతులనున్ను తెలిసిన పెద్దైన మీనాక్షినాయుడు రామనాథపురానికి పోయివున్నారు గనుక వారికి వ్రాశిపంపించి బదులు తెప్పించుకొని మీకు చెప్పిపంపిస్తున్నామని వ్రాసి పంపిస్తిమి. యీ వర్తమానములన్నియు మీనాక్షినాయుడికి వ్రాశి పంపించినందున అతడు కుంపిణీవారికి హితుడో నేరస్థుడో కలక్టరును గుర్తెరుగజాయవలయును అని ఈవర్తమానములన్నియు పాళ్యములో కాకితం వ్రాశి సంగటకొసాయిపుకు యిచ్చి వారి చదువుకొని వీరిని రప్పించి ముందు వెనక నడుచుసంగతులు యావత్తు విచారించి తెలుసుకొని రక్షించుకొమ్మని వుత్తరవిచ్చి ఆమేరకు తొండమానుడి శీమలో వచ్చివున్న ఖండిరాజుమాసులను రమ్మని వ్రాశి పంపించినప్రకారం వారు తెచ్చిన పదార్థములన్నియున్ను యెత్తించుకొని మాస మీపం ఆయిదుఘడియలదూరం కోవాలాల్లో వచ్చిదిగి మేము తను సముఖానికివచ్చి భేటీచేసుకునేటప్పటికి మేము నడుచుకోగల మరియాదలు యేప్రకారం నడిచి వస్తున్నదో ఆప్రకారం నేవద్ద సంగతులకు వ్రాశి పంపించమని స్థానా ... — ముగిసినది.

సింహళద్వీపముపై ఆంధ్రులదైన ఈ దాడి మధుర ఆంధ్రనాయకసంస్థాపనాచార్యుడగు విశ్వనాథనాయకుని కుమారుడు కృష్ణప్పనాయకునికాలమున జరిగెను. ఇది బహుశః 1564-వ సంవత్సరమునకు పూర్వము జరిగియుండునని ఫాదరు హీరాసు అభిప్రాయము. ఆకాలమున ఆంధ్రశౌర్యము సముద్రముల నతిక్రమించినది. ఈసింహళద్వీపవిజయము ఆంధ్రులు గర్వపడవలసిన విషయములలో నొకటి. కృష్ణప్పనాయకుడు విజేత; చినకేశవప్పనాయకుడు సేనాని; విజయగోపాలనాయకుడు రాజప్రతినిధి. వీరు మువ్వురును కలసి ఆ దినములలో తెనుగుబావుటచే సింహళద్వీపపు గాలిలో రెపరెపలు పుట్టించిరి. వీరు ఆంధ్రులకు చిరస్మరణీయులు.



# ప్రకృతిగానము

౧

సృష్టిని గుఱించి పాటాలపించుకొనుచు
నాయనుఁగుదాది ప్రకృతికాంతలామ
తోడుగా వచ్చినది నాకు, వాడవాడ
లందు సర్భయంతం దిరుగాడినాను

౨

పాటలో నర్థమేమొ నాభావమునకుఁ
దోచనేలేదు కాని యేదో అనూన
సశ్వలానంద మనుభవించితిఁ నేను
తొణుకులేని యాగానమాధురిమలోన.

౩

కోకిలకంఠాన కొసరికొసరి పిల్వ
మోహనరాగంబు మొదలువెట్టె
ఉల్లముప్పొంగిపోఁ జల్లఁగా మెల్లగా
ఆలపించెను పైరగాలివోలె
జలజలప్రసవించు సెలయేటినృత్య మా
రోహావరోహాలలో తెనుల్చె
ఎండిపోయిన మ్రోడుటెడదలు చివురింప
జల్లుగురిసె సుధాస్వాదువృష్టి
ఆరఁబూచిన చిరుపూలసౌరభమయి
ప్రత్యణువునందు గానంబు వ్యాపృతంబు
ఆప్రకృతిగానమే నేననుకరింపఁ
దలచిపాడెద నొక్కొక్క కళయె తరము.

— పురాణం కుమారరాఘవశాస్త్రి, బి. ఏ.

[బరోడాసంస్థానగ్రంథాలయశాఖాధ్యక్షుమహాశయులగు శ్రీ న్యూటన్ మోహనదత్తుగారి ఆంగ్లవ్యాసమున కిది తెలుగుసేత]



# గ్రంథాలయోద్యమము.

## మహమ్మదీయ మహాయుగము: గ్రంథాలయములు

### ౧. భోజరాజు గ్రంథాలయము.

క్రీస్తుశకము పదునొకండవశతాబ్దికి చెందిన కవిపోషకుడగు భోజరాజు గ్రంథభాండారము రాజనిర్మితభాండాగారములలో మనకు తెలిసినవానిలో మొదటిది. కవిపోషకుడగుటయేగాక ఈ మహారాజు స్వయము కవి; పండితుడు. ఎంజనీరింగు, అర్కిటెక్చరు మున్నగు కళలను గూర్చినదగు 'సమరాంగణ' మనుపుస్తకము అతని రచనము గైక్వాడువారి ఓరియంటల్ సీరీసులో కొలది వత్సరములకు పూర్వము ప్రచురించుభాగ్యము నాకు గలిగెను. సిద్ధరాజను పేరుగల చాళుక్యరాజు ఈభోజరాజు రాజ్యమునుజయించి ఈతని గ్రంథాలయమునుతన రాజధానీనగరమగు అన్‌హిల్‌వాడునకు గొనిపోయి తన గ్రంథభాండాగారమున కలుపుకొనెను. ఈ అన్‌హిల్‌వాడు నేడు పేటన్ అను నామమున శ్రీగైక్వాడ్ మహారాజావారి సంస్థానమున ఒకనగరమైయున్నది.

### ౧. ముహమ్మదీయుల దండయాత్రలు.

గజనీమహమ్మదు దండయాత్రలతో హిందూదేశ చరిత్రమున హిందూమహాయుగమునకు అశాంతమైన దనవచ్చును. గజనీమహమ్మదు దేవాలయములను నాశనముచేసెను, అర్చకులను తన క్రూరఖడ్గమునకు బలియిచ్చెను. అట్టిస్థితిలో అర్చకులు, పండితులు తమకు సాధ్యమైనన్ని గ్రంథములను గైకొని టిబెట్టు, నేపాళము మొదలగు దూరదేశములకును, ఎడారినడుమ నుండి దుర్గమమైన జెసల్మియరు మొదలగు తావులకును, తదితర ప్రదేశములకు పారిపోయిరి.

ఇక ముహమ్మదీయయుగమునందలి భారతదేశగ్రంథాలయముల చరిత్రనుగూర్చి తెలిసికొనవలసియున్నది.

### ౧. ముహమ్మదీయులు:

#### హిందూసాహిత్యవిజ్ఞానము.

దండెత్తివచ్చిన ముహమ్మదీయులు క్రమముగ దేశపాలకులుగ నిచ్చట నిలిచిపోయిరి. పాలకులుగ పాదుకొనినపిదప వారికి సాహిత్యవిజ్ఞానాభివృద్ధివిషయమున శ్రద్ధవహించుటకు సావకాశము సమకూడెను. అపుడు వారు మసీదులను కట్టించిరి; ముహమ్మదీయమతవ్యాపకమునకై పాఠశాలలు పెట్టించిరి; ముహమ్మదీయవిజ్ఞానప్రచారపరిశోధనలకై కళాశాలల నిర్మించిరి. కాలక్రమమున వారిదృష్టి హిందువుల మతగ్రంథములపైగూడ ప్రసరింప నారంభించెను. హిందువుల ధర్మగ్రంథములు వారియాజమాన్యమున పారశీకభాషలోనికి అనువదింపబడుటకు శుభారంభము జరిగెను.

### ౧. ఢిల్లీనగరము.

బానిసరాజులకాలమున ఢిల్లీనగరము విద్యాశాలలకు విఖ్యాతిగాంచెను. పలువురు విద్యాంసులానగరమునకు చేరిరి. బానిసరాజులు విద్యాగోష్ఠియందు బహుప్రీతిని చూపిరి. కవులు, పండితులు తాము రచియించిన నూతనకావ్యములను, గ్రంథములను చదువుచుండ వినుటను ఆరాజులును, ప్రధానులును ఘనకార్యముగ భావించిరి. ఖిల్జిరాజ్యసంస్థాపనాచార్యుడగు జలాలుద్దీన్ పండిత

త్యమును, కవిరాజును అను అమీర్ ఖుస్రు అనువాని రాజభాండాగారపాలకునిగ నియమించి ఆతనికి కొరాన్ పరిరక్షకుడు అను బిరుదమిచ్చి అతని యుద్యోగమునకు మంచివేతనమును ఏర్పఱచెను. గ్రంథభాండాగార పాలకులలో ఈ అమీర్ ఖుస్రుకు జరిగినంత గౌరవము మఱియెవరికిని జరిగి యుండలేదనుట అతిశయోక్తిగాదు.

### ౬. చక్రవర్తి ఫిరోజ్ టూగ్లక్.

మొగలాయి చక్రవర్తులకు పూర్వులైన మహమ్మదీయచక్రవర్తులలో ఫిరోజ్ టూగ్లక్ నామము భారతదేశగ్రంథాలయోద్యమచరిత్రకారులకు పూజనీయమైనది. ఫిరోజ్ స్వయము పండితుడు; విశేషించి పండితపోషకుడు. విదేశములనుండి పండితులను రప్పించి వారితో సద్గోష్ఠులుపుటకు ఆతడు ముచ్చటపడువాడు. అట్లు వచ్చిన పండితుల ఆవాసమునకుగాను ఆతడు రాజభవనము నొకదానిని ప్రత్యేకించెను. విద్యావంతుడగు ఈ ప్రభువు హైందవపండితులను రాజసేవలో నియమించెను, హిందువుల సారస్వతముతో పరిచయమును సంపాదింప తన మతస్థులను హెచ్చరించెను. నాగర్కోట్ నందలి దేవాలయమున ఒక చక్కని సంస్కృత గ్రంథభాండాగారముండుటను ఆతడు తెలిసికొని పారశీకభాష నేర్చిన హిందూపండితుల నట కార్యస్థులుగ నియమించి అచ్చటి అపూర్వగ్రంథములను కొన్నిటిని పారశీకభాషలోనికి అనువదింపజేసెను. ఆతని మరణానంతరము భారతదేశగ్రంథాలయోద్యమము కొంతకాలముకుంటుపడినదని చెప్పవచ్చును. ఈ కాలమున తైమూరు హిందూదేశముపై ఎత్తివచ్చి ఢిల్లీనగరమును కొల్లగొట్టెను.

### ౭ మఱికొన్ని చిన్నరాజ్యములు.

మొగలులకాలమునాటి భారతదేశగ్రంథాలయోద్యమచరిత్రను వివరించుటకు పూర్వము ఈ కాలము నాటి మఱికొన్ని చిన్నరాజ్యములు గ్రంథాలయోద్యమ విషయమున ఎట్లు కృషిచేసినవో తెలిసికొనవలసియున్నది. అహమద్ నగరమున బహమనీ రాజులు ఒక చక్కని గ్రంథభాండారమును నిర్మించి క్రమముగ నిర్వహించిరని తెలిసికొనుట కానందముగ నున్నది. ఆ రాజులు దీనికి ఒసగిన పోషణము అనంతమును, అత్యంతశ్లాఘాపాత్రమును అయినదే అయినను పదునేనవశతాబ్దిలో వారికడ మంత్రిగనుండిన మహమ్మదు గవాను చేసినదానము ముందు అది డిందుపాటు నొందుచున్నది. దక్కనునందలి భాండాగారములందు అక్కడక్కడ ఆతని వ్యాసమాలికలు నేటికిగూడ మనకు దొరుకుచున్నవి. ఆతడు కోటికిపడగ ఎత్తినధనవంతుడయ్యు చేతికి ఎముకలేని నెఱదాతయగుటచే మరణకాలమునాటికి ఆతని బొక్కసమున రెక్కకాసులుమాత్రముండెను. ఉన్నతభావములుగల పోడిమి జీవితమున ఆతడు ఋషివలె దినములు గడపెను. ఆతని ధనమంతయు మసీదులు కట్టుటకు, పండితులను పోషించుటకు, గ్రంథభాండాగారములను నిర్మించుటకు వ్యయపఱుపబడెను. బిజాపురమున ఆదిల్ షాహీ వంశపురాజులుగూడ నొకచక్కని భాండాగారమును నిర్వహించిరి. ఆ గ్రంథాలయమునందలి పలుగ్రంథములను ఔరంగజేబు ఢిల్లీనగరమునకు గొనిపోయినను పందొమ్మిదవశతాబ్దిని ఆగ్రంథాలయమును సందర్శించిన డాక్టరు ఫర్గుసన్ దాని మంచిదినములలో ఆ గ్రంథాలయము బ్రహ్మాండమైనదైయుండవలెనని అభిప్రాయపడినాడు. వంగదేశమును పరిపాలించిన గౌరిజన్ము మహమ్మదీయప్రభువులలో క్రీస్తుశకము 1282 మొదలు 1325 వఱకు పరిపాలనముసాగించిన నాదిర్ షా భారతదేశగ్రంథాలయోద్యమచరిత్రకారుల ఎల్లరచే స్మరింపదగినవాడు. వంగభాషలోనికి మహాభారతము ప్రథమమున భాషాంతరీకరింపబడుటకు ఆతనిఆజ్ఞయే కారణము.

### ౮. మొగలాయి చక్రవర్తులకాలము.

మొగలాయి చక్రవర్తులకాలమున భారతదేశ గ్రంథాలయోద్యమము పల్లవించినలతలతో కొనలు సాగినదని చెప్పవచ్చును. మొగలాయి చక్రవర్తులు, రాణులు, రాజకుమారులు కళాసాహిత్యములందు మంచి అభిరుచిని, అభినివేశమును చూపిరి. మొగలాయీల మూలపురుషుడగు తైమూరు రచియించిన స్వీయచరిత్ర నేడును ఉపలబ్ధమగుచున్నది. ఈ తైమూరువలె నీతని వంశీయులును స్వయము గ్రంథకర్తలై విలసిల్లిరి. మొగలాయి రాజవంశసంస్థాపకుడగు బేబరు గొప్ప విద్వాంసుడు. 'బేబర్ నామా' అను పేరుగల ఆతని స్వీయ

చరిత్ర ఆతరగతివాఙ్మయములో ఎన్నదగినదై నేటికిని ప్రకాశించుచున్నది. పుస్తకములలో చిత్రములను రచియించు ఆచారమునకు బేబరు ఆద్యపురుషుడన వచ్చును. పుస్తకములు సచిత్రముగ ప్రచురించుపద్ధతి కనుగొనినది మొగలులకు కీర్తిదెచ్చిన విషయముగా నేటికిని మనము చెప్పుకొనుచున్నాము. బేబరు తన గ్రంథములయందన్నిటియందును చిత్రములను చేర్చువాడు. బేబరు అనంతరము మొగలాయిసామ్రాజ్యమును నియంతయైన ఆతని తనయుడు హుమాయూను తాను జైత్రయాత్రలకుపోవు నవసరమునగూడ కూడ నొకపుస్తకభాండాగారమును తరలించుకొని పోవువాడు. చరిత్రకు అందిన ప్రథమసంచారగ్రంథాలయము ఇదియేయని నిస్సంశయముగ చెప్పుకొనవచ్చును. ఈ సందర్భమున నెపోలియనునుగూర్చిన ఒకసంగతి సాదృశ్యనిబంధనమున జ్ఞప్తికి వచ్చుచున్నది. నెపోలియను పుస్తకములనిన చెవికోసికొనువాడు. మంచి పుస్తకములనెంచి ఆతడు అందు ఒక్కొక్కగ్రంథమును జేబునందిముడు చిన్నసైజున ముద్రింపించి సుందరముగ బైండు చేయించియుంచుకొని ఈ గ్రంథసంచయమును తాను ఎచ్చటికిపోయిన అచ్చటకు గొనిపోవువాడు. హుమాయూను గ్రంథాలయాభిమానము మిక్కిలి మెచ్చదగినది. ఆతడు తన విలాసమందిరమును ఒక గ్రంథాలయముగ మార్చివైచెను. గ్రంథాలయప్రియుడగు ఈ రాజొకసారి గ్రంథాలయమునందుండగా కాలుజారి మెట్లపైనుండిపడి అప్పుడు తగిలినదెబ్బలు కారణముగా మరణించెను. హుమాయూన్ తనయుడు అక్బరు పాదుషా ఒక గొప్పగ్రంథభాండాగారమును కూర్చెను. తాను జయించిన ఒక గుజరాతుదేశపురాజుయొక్క గ్రంథభాండాగారమునుగూడ నీతడు తన స్వాధీనములోనికి తెచ్చికొనెను. తనకడ మంత్రిత్వమువహించియున్న ఫైయిజీ అను వాని గ్రంథసముదాయమును సయితము అక్బరు తన సొంతగ్రంథసముచ్చయమున చేర్చికొనెను. ఈ పుస్తకములన్నియు మూడుభాగములుగ విభజింపబడెను. పద్యము, వైద్యము, జ్యోతిషము, సంగీతము అను విషయములకుచెందిన గ్రంథములన్నియు మొదటివిభాగమున చేర్పబడెను. భాషాతత్త్వము, వేదాంతము, మతము, ఖగోళశాస్త్రము, రేఖాగణితము అను విషయములకు చెందిన గ్రంథములన్నియు రెండవవిభాగమున చేర్పబడెను. వ్యాఖ్యానములు, వంశచరిత్రలు, న్యాయశాస్త్రము అను విషయములకుచెందిన పుస్తకములన్నియు మూడవవిభాగమున చేర్పబడెను. పుస్తకములలో చిత్రములనుచేర్చు ఆచారము ఈతనికాలమున బాగుగ పెంపొందెను. పుస్తకములను సుందరతరముగ బైండింగుచేయు విషయమున ఈచక్రవర్తి హయాములో అతిశ్రద్ధ చూపబడెను. మొగలాయిచక్రవర్తులు స్వయముగా గ్రంథములను ప్రోగుచేయుటయందు అత్యుత్సాహమును చూపుటయే గాక తమపూర్వులు ఏర్పఱచిన గ్రంథభాండారములను కంటకత్తికొని పరిరక్షించుటయందును విశేషాభిమానముచూపిరి. ఇంతటిదీక్షతో, ఇంతటిశ్రద్ధతో మొగలాయిచక్రవర్తులు సంతరించిన గ్రంథసముదాయమంతయు క్రీస్తుశకము 1739-వ సంవత్సరమున ఢిల్లీనగరముపై ఎత్తివచ్చి దానిని కొల్లగొట్టిన పారశీకుడు నాదిర్షా చేతులలో పడెను.

## ౯. ఇతరరాజుల గ్రంథభాండాగారములు.

దక్షిణభారతదేశపు సుప్రసిద్ధులగు రాజులలో నొకడగు టిప్పుసుల్తాను బహుళగ్రంథములను సేకరించెను. 1799-వ సంవత్సరమున శ్రీరంగపట్టణము పట్టుకొనబడినపుడు ఈగ్రంథసముచ్చయమంతయు నాశనము చేయబడెను. లక్నోపట్టణము పట్టుకొనబడినపుడు 1834-వ సంవత్సరమున అయోధ్యనబాబు గ్రంథాలయముకూడ నిశ్శేషయయ్యెను. కాని పలువురురాజుల భాండాగారములు కాలపురుషుని నాశనఖడ్గమునకు ఎదురొడ్డి నిలచినవి. నేపాళము, కాశ్మీరము, మైసూరు, జయపురము, జోధపురము, భోపాల్, ఆళ్వారు రాజ్యములందు పురాతనగ్రంథభాండాగారములు నేటికిని సుస్థితియందున్నవి. ఆయాభాండాగారములందలి గ్రంథములకు నేడు మంచిమంచి కేటలాగులు తయారు చేయబడియున్నవి. తంజావూరుప్రభువుల గ్రంథభాండారము మదరాసుప్రభుత్వమువారి పరిరక్షణమునందు ప్రయోపయోగకరమైన సంస్థయై ప్రకాశించుచున్నది.




దిగ్విజయీభవ

—చిత్రకారుడు: శ్రీపాద దుర్గారావుగారు, రామారావు ఆర్టు సొసైటి.



దుర్గపూజ

—చిత్రకారుడు: శ్రీపాద దుర్గారావుగారు, రామారావు ఆర్టు సొసైటి.



శ్రీ

౧

ఓ! ప్రణయినీ!
నిత్య
సీమంతినీ!
విశ్వమోహనజీవ
వేణుగానప్రభూ
తానందడోలాయ
మా యోగధారిణీ!
త్వామ్ శరణ్యం
దేవ
దేవి! రాధే!

౨

ఓ! గాయనీ!
నవ, ర
సోపాసినీ!
వివిధస్వరూపసం
వేద్యనత్యశ్లిష్ట
కావ్యగీతాప్రపం
చనక్తరూపిణీ!
త్వామ్ శరణ్యం
కలా
దాత్రి రాధే!

౩

ఓ! భామినీ!
నిత్య
నవయవ్వనీ!
ప్రణయప్రపంచస్ను
గన్నంజువల్లకీ
నాదప్రసిద్ధతా
నామృతాస్వాదినీ!
త్వామ్ శరణ్యం
అమృత
దాత్రి రాధే!

౪

ఓ! సుందరీ!
సర్వ
శోభాకరీ!
ఆత్మరాగ స్థలా
యుక్తనాటకళా
సౌందర్య భాసితే
చాపారూపధారిణీ!
త్వామ్ శరణ్యమ్
జగ
ద్ధాత్రి రాధే!

౫

ఓ! మోహినీ!
మహా
మాయావినీ!
కాలానలోజ్వలా
భీలదృశ్యాలావి
దారితానేకమి
థ్యాభేదభావినీ!

త్వామ్‌శరణ్యమ్
మహా
దేవి! రాధే!

౨

ఓ! ప్రాకృతీ!
స్వీయ
భావాకృతీ!
నిర్మలస్నేహాను
స్నిగ్ధ జీవితలతా
ప్రసవదళ నిభృతమధు
పరిమళామోదినీ!
త్వామ్ శరణ్యమ్
రూప
ధాత్రి! రాధే!

౩

ఓ! ధీమతీ!
దివ్య
సారస్వతీ!
శ్రీవసంతోద్యాన
సీమా విహారకో
కిల కలామాధుర్య
పులకితాంచిమతీ!
త్వామ్ శరణ్యమ్
జీవ
ధాత్రి! రాధే!


౪

ఓ! శ్రీమతీ!
జగ
ద్భాగ్యాకృతీ
స్వీయరూప ప్రభా
స్నిగ్ధసౌందర్యలీ
లాముగ్ధ యోగాభి
రామసుమనోరతీ!
త్వామ్ శరణ్యం
యోగ
ధాత్రి! రాధే!

౫

ఓ! రసవతీ!
పురుష
రాగా కృతీ!
రూప పాపాతీత
ధీపరీతాత్మక
ల్యాణయోగైకవే
ద్యానందరూపిణీ
త్వామ్ శరణ్యం
జగ
ద్దేవి! రాధే!

—తురగా వేంకటరామయ్య.



శ్రీ

ఎచ్చట పూజింపబడుదురో అచ్చట దేవతలు క్రీడింతురు.





# మహిళాలోకము

## స్త్రీలు వారి స్థానము

[పందొమ్మిదవ శతాబ్దమునబుట్టిన గొప్ప సంఘసంస్కర్తలలో జాన్ రస్కిన్ యొకడు. ఈతడు ఇంగ్లాండులో జన్మించెను. విద్యా విధానములో ననేకసంస్కరణములు గావించెను. స్త్రీవిద్యనుగురించియు, స్త్రీస్థానమును గురించియు నీ మహనీయుడు వెలిబుచ్చిన ఉపన్యాసము పాశ్చాత్యవిద్యాలోకము నాకర్షించినది. అట్టి యుపన్యాససారాంశములను సంక్షిప్తముగా నాంధ్రలోకమున కర్పించినచో ఆంధ్రస్త్రీసంఘమునకు ప్రయోజనకారి యగునని తలంచి యీ వ్యాసము వ్రాయుచున్నాను.]

రాజరికమన నేమి? బహుయోజనవిస్తీర్ణమయిన భూమినేలుటగాదు. రత్నఖచితమైన సింహాసన మెక్కుటయుగాదు. సత్యాన్వేషియై, విద్యనభ్యసించి తత్ఫలితముగా నీతివంతుడై, ఇతరులనుకూడ ధర్మవర్తనులుగా చేయుటయే పవిత్రమయిన రాజరికము--స్థిరమయిన రాజరికము. ఇట్టిరాజరికమును స్థాపింపగలిగినప్పుడే విద్య విద్యయనిపించుకొనును. అది సత్యవిద్య. పురుషునితోబాటు స్త్రీకూడ నిట్టి విద్యవలన కలిగెడు సత్యరాజ్యములో నెంతవరకు భాగస్థురాలు కావచ్చును?

ప్రస్తుతము స్త్రీలయొక్క హక్కు బాధ్యతల విషయమై పెక్కుభిన్నాభిప్రాయములు గలవు. అందు రెండుముఖ్యముగ గమనింపదగినవి. (1) స్త్రీ సంపూర్ణస్వాతంత్ర్యము గలిగియుండవలెను. అన్నిహక్కులు పొందవలెను. పురుషునియెడ నెట్టిబాధ్యతనుగలిగి యుండరాదు. (2) స్త్రీ, పురుషునికి కేవలము దానిసగా నుండవలెను. ఆమెకుగల వ్యక్తిత్వమును నశింపు జేసుకోవలయును.

ఈ రెండభిప్రాయములును తప్పుడు త్రోవద్రొక్కినవి. సంఘములో స్త్రీకుండవలసిన నిజస్థానమును, పదవిని, హక్కులు తేల్పవలెనంటే మహనీయు లేమిచెప్పిరో చూడవలెను. మహనీయులనగా జ్ఞానవంతులును, అనుభవవేత్తలును, పండితులును అగువారు. వారు రచియించిన మహాగ్రంథములు మనకు సాక్ష్యములు. వారి సాక్ష్యములను గైకొని వాటినాధారముగ జేసికొని నిర్ణయించవలెను.

గ్రంథకర్తలగు మహనీయుల సాక్ష్యములు:—షేక్స్పియరు మహాకవి రచియించిన గ్రంథములలో వీరపురుషులు లేనే లేరు. అందరు వీరవనితలే. అయిదవహెన్రీ, వాలెంటైన్, ఒథెలో వీరు ముగ్గురు మాత్రమే వీరపురుషపదవికి సమీపమున నున్నవారు. హామ్లెట్ శుష్కవేదాంతి. జూలియటును వరించిన రోమియో ఓర్పులేనికుర్రవాడు. సీజరు, అంటోనీ, కారియోలీనసు మిగుడంబముచే నశించిరి. షేక్స్పి

యరు రచియించిన కావ్యములలో, ధైర్యము, పట్టుదల, స్థితప్రజ్ఞత, సమయానుకూలజ్ఞానముగల వీరవనిత లేని కావ్యమొక్కటియిన లేదు. కార్డిలియా, డెస్‌డెమోనా ఇసబెల్లా, హెర్మోయినీ రాణి, కాథరీన్ రాణి, పర్డితా సిల్వియా, ఎమీలియా, రోజలెండ్, హెలీనా ఈనాయికలందరూ మేటి వనితలు, ఉత్తమతరగతికి చెందినవారు. అసామాన ప్రజ్ఞాదురంధరలు. కార్యశౌర్యముగల వారలు. వీరు తమపురుషుల నడవడి మాంద్యముచేతను, అవివేకముచేతను కలిగిన యుపద్రవములను, క్లిష్టపరిస్థితులను తమ కుశాగ్రబుద్ధిచేతను, నేర్పరితనము వల్లను గడపగల్గి భర్తలనుకూడ రక్షించగల్గిరి. ఆకావ్యములన్నిటిని శ్రద్ధగా చదివినచో తెలియగలదు. షేక్స్పియరుయొక్క స్త్రీలు విశ్వాసమునకు పెట్టినదిపేరు. సంహాసిచ్చటలో చాణక్యునిమించిన మంత్రులు. కుశాగ్రబుద్ధిగలవారు. ఓర్పునకు పుట్టినిండ్లు. స్కాటు మహాకవికూడా పైవారివలెనే స్త్రీలయౌన్నత్యమును చాటినాడు. డేంటి - యిటలీదేశపుమహాత్ముడు - మహాకవి. స్త్రీలకు దైవత్వమొసంగినాడు. ఇటులే రాసెట్టి, స్పెన్సరుకవి, చాసరు మహాకవులు స్త్రీల యౌన్నత్యమును ప్రశంసించిరి. మోసెస్‌ను గొప్ప ప్రవక్తగా జేసినది యీజిప్టుదేశమొసగినవిద్యయే. నాగరకతలో పేరు బొందిన యీజిప్టువారు జ్ఞానదేవతను స్త్రీరూపమున బూజింతురు. పైదృష్టాంతములు, మహనీయులనుభవముచే చిత్రించిన కావ్యములు, స్త్రీలవిషయమయి పై నుదాహరించిన రెండు అభిప్రాయములకు దూరములు. మనబోటి సామాన్యుల యభిప్రాయములకు వ్యతిరేకములు. మహనీయులు పొరబడిరా లేక మనము తప్పుత్రోవను పోవుచున్నామా? మనమే తెలియక తప్పుగా భావించుచున్నాము. మహాత్ములు కాలమును దుర్వినియోగముజేయరు. సత్యమును, అనుభవమును ప్రపంచమునకు జాటుదురు. జనులనడవడికి యాచారములను కావ్యములద్వారా చిత్రింతురు. అట్టివారి గ్రంథములైన కావ్యములు గాక మరియేవి యగును! పైవారి వాక్యములవలన, పురుషజ్ఞానముకంటె స్త్రీజ్ఞానమె యుత్తమ మని బోధించుచున్నది. కనుక వానిఆధారమున స్త్రీకుండవలసిన అధికార స్థానములను నిర్ణయించవలెను.

స్త్రీకంటె పురుషుడెక్కువయనిగాని, పురుషునికంటె స్త్రీయెక్కువయనిగాని తలచుట గొప్పతప్పిదము. స్త్రీకున్నగుణములు పురుషునకు లేవు. పురుషునకుగలగుణములు స్త్రీలకు లేవు కనుక హెచ్చుతగ్గు లెట్లుపోల్చగలము. ఒకేగుణములో నెచ్చుతగ్గులు పోల్చగలము. భిన్నగుణములలో పొసగదు. వీ రిరువురిగుణములు భేదములయ్యును అన్యోన్యసహాయకారులు. స్త్రీవిధులు, పురుషునివిధులును కలిసి అన్యోన్యసౌఖ్యమునకు, పరిపూర్ణతకు పనిచేయును.

కార్యశూరత, అభివృద్ధి, రక్షణ ఈ మూడును పురుషుడు నిర్వహించవలసిన ధర్మములు. స్త్రీ నిరక్షించుటయు, కర్మవీరుడగుటయు నతనివిధి. అతని శక్తిసామర్థ్యములు యుద్ధముచేయుటకు, జయము బొందుటకును. స్త్రీయొక్క అధికారము, తెలివితేటలు గృహమును విమర్శగా పరిపాలించుచూ సౌఖ్యమున కునికిపట్టుగా మార్చుటకు వినియోగించవలెను. ఆమెను, గృహమునకు వెలుపల జరిగెడు విపత్తులనుండియు భయములనుండి తొలగించుట పురుషులవిధి. నిజ

గృహము శాంతి మయమయి యుండవలెను. విచారమునకు తావుండరాదు. భయమునకు స్థానముండరాదు. గృహమునగా, విశేష జ్ఞానముగల స్త్రీచే కాపాడబడుచూ అందలలో నున్నవారి క్షేమము నెపుడు రక్షించు నది. ఎచ్చట సత్యమయిన భార్యయుండునో అచ్చట ఆదర్శప్రాయమయిన గృహముండును. ఆమె గృహమునకు అధికారిణి, రాణి. అది ఆమెకుండవలసిన స్థానము. ఆస్థానమును నిర్వహించుటకు ఆమె సుగుణవతియై రాణియై యుండవలెను. ఆత్మనిగ్రహమునకు, త్యాగమునకును, జ్ఞానమునకును అధిదేవతయై యుండవలెను. ఆమె జ్ఞానమే సదా భర్తకు మంత్రియై యుండవలెను. ఆమె కార్యదర్శిని. ఇది ఆమె అధికారము, స్థానము.

[రచయిత ఈవిధముగా స్త్రీకుండవలసిన బాధ్యతలు, అధికారమును, స్థానమును నిర్ణయించినాడు. తరువాత స్త్రీవిద్యావిధానమును చూపించుచు, రాజకీయములలో స్త్రీలకెట్టి హక్కులుండవలసినవియు నిర్ణయించినాడు.]

— నల్లనిదాసు రాజగోపాలరావు, బి. ఏ.



## మంచి తలపులు.

కాలదియు గొప్పయుఁ - గూర్మిఁ జేయుచు
హా దేవ యీశ్వరా - మా నాయకా,
మనలఁ బ్రేమించెడి - ఘనుఁడీశ్వరుండె
నిఖిలంబు సృష్టించి - నేమముతోఁ గాచు.
పరుషవాక్యంబుల - దొరలఁగానీక
పేదవారలతోడఁ - బ్రియములాడుచును,
నిర్దయవాక్యముల్ - నెగడనీయక
గడగండ్లవారికిఁ - గలవెన్నొ యోర్పు.

ఇతరుల శ్రేయంబు - నింపుతోఁ గాంచి,
పరుల దుఃఖాలఁ - గరఁగి నీరగుచు
రక్షించవలెనె - సాయంబు చేయు
జ్ఞానిగ నను దిద్ది - వరమిమ్ము దేవ!
వేరొక్క దినమిదే - వేగుచునుండె
తప్పుము! ఊరక - దరలిపోనిత్తె ?

# విడ్డూరములు

## కే. పుట్టుటతోడనే నడచినబిడ్డ.

మెస్సినాలో ఒకస్త్రీ స్త్రీశిశువును ప్రసవించెను. ఆ ఆడబిడ్డకు పుట్టుసరికే దంతములు వచ్చియుండెను. పుట్టినతోడనే ఆశిశువు నడుచుటకు ఆరంభించెను. ఆశిశువుయొక్క కాళ్ళును, చేతులును బాగుగ ఎదిగియుండెను. తల్లి ఆరోగ్యముగనున్నది. ఇది ఆ మెకు మూడవకాన్పు. తొలి రెండుకాన్పులబిడ్డలును పుట్టినతోడనే చనిపోయిరి.

## కే. ఒకేకాన్పున అయిదుగురు బిడ్డలు.

ఢిల్లీచెంతగల నర్వానా అను గ్రామమున ఒకస్త్రీ ఒకేకాన్పున అయిదుగురుబిడ్డలను ప్రసవించెను. ఈ అయిదుగురుబిడ్డలలో ముగ్గురు మగబిడ్డలు, ఇద్దరు ఆడుబిడ్డలు. మాతా శిశువులు సురక్షితముగా నున్నారు.

## కే. భగవద్గీతవినుచు అదృశ్యమైన పాము.


టైమ్స్ ఆఫ్ ఇండియాపత్రిక ఈ వార్తను ప్రచురించుచున్నది. "గాల్వియర్ సంస్థానమునకు చెందిన షోలాపూరుజిల్లాయందలి చతుర్భుజదాసు - దేవాలయములోనికి ఈనడుమ ఒకబ్రహ్మాండమైన పామువచ్చెను. దాని నిడివి 15 అడుగులుండెను. దాని లావు ఒక అడుగుఉండెను. ఈ కాలసర్పము రాకనుచూచి గుడిలోనివారందఱును కాలుసేతులాడని కంగారులోనైరి. ఆదేవాలయమున-నివసించుచున్న జనార్దనపంత్ అను సన్యాసి అపుడు సర్పమును కొద్దిగసమీపించి 'స్వామీ! భగవద్గీత వినదలచితిరేని స్వాస్థ్యమున చుట్టచుట్టుకొని ఆశీనులుగండు. మీకొఱకుగాను మీ యీ సేవకుడు భగవద్గీతను బిగ్గరగ చదువును' అని చెప్పెను. అందుమీద దీనికి అంగీకరించినట్లుగ ఆపాము నెమ్మదిగ చుట్టచుట్టుకొనెను. జనార్దనపంతుగీతాపఠనము ప్రారంభించెను. నాలుగు అధ్యాయములు చదువువఱకు సర్పము అట్లేఉండెను. కాని ఇంతలో ఉన్నట్లుండి అది అదృశ్యమయ్యెను. ఆ గుడిపూజారియు ఇతరులును ఆపాముకొఱకు ఆగుడిఅంతయు గాలించిరి. కాని పాము జాడ ఎచ్చటను పొడగానరాదయ్యెను.

## కే. ఒక గ్రుక్కలో ఇరువదియేడుమాటలు

శాస్త్రవేత్తలు పరిశోధనలుసాగించి పురుషులఊపిరితిత్తులకంటె స్త్రీలఊపిరితిత్తులు బాగుగ పెద్దవైయుండునని కనుగొనియున్నారు. ఒకేగ్రుక్కలో స్త్రీ ఇరువదియైదుమాటలు పలుకగలదు, పురుషుడు ఎనిమిదిమాటలు మాత్రము పలుకగలడు.

## కే. చంద్రలోకమునకు ప్రయాణము.

అమెరికాసంయుక్తరాష్ట్రముల నేవల్ ఎకాడమీయందు గణితశాస్త్రోపాధ్యాయుడుగనున్న డబ్ల్యు. ఎ. కాక్రాడ్ అనునతడు ఒకపెద్ద ఆకాశబాణము (రాకెట్) లో మానవుడు చంద్రలోకమునకు పోవచ్చునని తెలుపుచున్నాడు. ఒక ప్రయాణమునకు సుమారు రెండుకోట్లపౌనులు అగునని అంచనావేయుచున్నాడు. అతడింకను ఇట్లు చెప్పుచున్నాడు. "ఫ్యూయల్ సమస్యయే దీనికి ప్రబలప్రతిరోధము. ఇచ్చటనుండి చంద్రలోకమునకు పదిటన్నులతూకముగల ప్రయాణీకులతో గూడిన ఒక రాకెట్టుపోవుటకు ఆరువేలటన్నుల జలవాయువు ప్రాణవాయువుగాని, సారాయి ప్రాణవాయువుగాని కావలసియుండును. ఇవిగాక చిన్నవియగు మఱికొన్ని ప్రతిరోధములుకూడ గలవు. ప్రయాణించు రాకెట్టు పతనమునొందుచుండెడు నక్షత్రములను తప్పించుకొనవలసియుండును; ఆకాశగంగలో దారితప్పకుండ నుండవలయును. భూమినివదలిన మొదటి నూటఇరువదియైదుమైళ్ళను ప్రయాణముచేయుటయే కష్టతరముగా నుండును. ఇట్లు రాకెట్టులో వెడలిన ప్రయాణికులు చంద్రలోకమునుచేరి అచట అటునిటు తిరిగికొన్నిఫోటోలనెత్తికొని తిరుగుప్రయాణమును గావింప వచ్చును.




ఆంధ్రము మాతృభాషగాగల వారిసంఖ్య 2,19,67,860. మదరాసురాష్ట్రమునందలి గంజాము, విశాఖపట్టణము, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణ, గుంటూరు, నెల్లూరు, కడప, కర్నూలు, బళ్ళారి, అనంతపురము, చిత్తూరుజిల్లాలను; హైదరాబాదునందలి తెలింగనాభాగమును ఆంధ్రుల స్వరాష్ట్రమనవచ్చును. మిగిలినప్రదేశములందున్న వారిని రాష్ట్రేతరాంధ్రులుగనే భావింపవలసివచ్చును. స్వరాష్ట్రమునందు నివసించు ఆంధ్రులసంఖ్య 1,86 75 586. రాష్ట్రేతరాంధ్రులసంఖ్య 20,16 974. వివిధరాష్ట్రములయందు వలస నెలకొనిన ఆంధ్రులనుగూర్చిన వివరములను సంఖ్యలు సర్ జార్జి గ్రియర్‌సన్ గారు లింగ్విస్టిక్ సర్వే ఆఫ్ ఇండియాలో ఇచ్చియున్నారు. వాని నిట నుదహరించుచున్నాము.

| | | |
|---|---|---|
| ఆస్సాము | ... | 5,259 |
| అండమాను నికోబారుద్వీపములు | ... | 212 |
| బెలూచిస్థానము | ... | 36 |
| (అమరావతి, అకోల, ఎల్చిపూర్, బేసిం, బుల్డానాగల) బిరారు | ... | 23 000 |
| బోంబాయిరాజధాని | ... | 1,09 908 |
| బర్మా | ... | 6 60 601 |
| మధ్యపరగణాలు | ... | 22 654 |
| కూర్గ (కొడగు) | ... | 2 974 |
| పశ్చిమోత్తరపరగణాలు | ... | 212 |
| పంజాబు | ... | 7 |
| సంయుక్తపరగణాలు | ... | 640 |
| బరోడా | ... | 862 |
| మధ్యఇండియా | ... | 777 |
| రాజపుత్రస్థానము | ... | 61 |
| మదరాసు రాజధానియందలి ఇతరజిల్లాలలో అనగా చెంగల్పట్టు, ఉత్తరఆర్కాటు, మదరాసు, కోయంబత్తూరు, నీలగిరి, దక్షిణఆర్కాటు, తంజావూరు, సేలము, తిరుచనాపల్లి, మలబారు, దక్షిణకనడా, పుదుకోట, కొచ్చిన్, తిరువాన్కూరు మొదలగు తావులయందు | | 1,76 086 |

ఈ ప్రదేశములందుగాక మధ్య పరగణాలయందలి చాందా, బస్తరుజిల్లాలయందును; ఒరిస్సాయందలి జగన్నాథము, కటకము జిల్లాయందును; బంగనపల్లి, సాండూరుసంస్థానములందును ఆంధ్రులు విశేషించి యున్నారు.

ఇంతవరకు భారతదేశమున రాష్ట్రేతరభాగములందు గల వారిసంఖ్యమాత్రము తెలుపబడినది. ఆంధ్రులు ఖండాంతరములందును నివసించుచున్నారు. ఇట్లు ఖండాంతరములయందు నివసించు ఆంధ్రులలో విద్య మొదలగు తాత్కాలికమైన అవసరములకే గాక స్థిరముగ నివాసము ఏర్పఱచుకొనినవారునుగలరు. తూర్పు ఆఫ్రికా, దక్షిణ ఆఫ్రికా, ఆస్ట్రేలియా, ఫిజీ, ఫిలిప్పైన్ దీవులు, ఇంగ్లాండు, జర్మనీ, గియానా, అమెరికా మున్నగు విదేశములందును ఆంధ్రులుగలరు.



# ఇన్స్యూరెన్సు విధానము

ప్రజా ప్రభుత్వము ఆదర్శముగగొన్న, యీకాలమున మనమెచట జూచినను 'ఆర్థిక' కారణములు, 'ఆర్థిక' తలంపులు, 'ఆర్థిక' సూచనలగూర్చి వినుచున్నాము. ఆర్థికవిధానమన నేమి, ఆర్థికవిధానమునకును యిన్స్యూరెన్సునకును గల సంబంధబాంధవ్యము లేవి, ఆర్థికపద్ధతులు చక్కగ నిర్వహింపబడుటకు యిన్స్యూరెన్సు వ్యాపారమెట్లు సహకారి యగుచున్నది అను విషయములాలోచింపదగినవి.

ఆర్థికమను పదమునకు సరియగు అర్థము తీయలేము. ఈపదమును వినగానే కొందరు నాణెములను తలంతురు; కొందరు బ్యాంకులెక్కలను జ్ఞాపకమునకు దెచ్చుకొందురు; కొందరు పాడిపంటలను స్ఫురణకు దెచ్చుకొందురు. ద్రవ్యమునకు సంబంధించిన మానవ వర్తనకు ఆర్థికశాస్త్రమను పేరిడుటకు సాహసింపవచ్చును. మానవుడేవిధముగ ద్రవ్యమార్జించి వినియోగించుచున్నాడను విషయమును అర్థికశాస్త్రము చర్చించును.

మానవుడు తోడిమానవులకు సహకారియై జీవించుచున్నాడు. ఆధునికయుగమున యీ సహకారము సర్వవ్యాపకము. తనకు కావలసినవాట్లకేకాక యితరుల ఉపయోగమునకునైతము మానవుడు వస్తువులను తయారుచేయుచున్నాడు. ఇతడు నిర్మాత; యితను నిర్మించువస్తువులు, చేయుసహకారము ఐశ్వర్యము లేక ద్రవ్యమనబడును.

ఆర్థికవిధానము చాల కష్టమైనది. వస్త్రముల నుదాహరణముగ తీసికొందము. పత్తియొకచోట పెరుగును. దానిని తీసి, విత్తులనుండి వేరుజేసి, యితరదేశములకు పంపుదురు. అచటివారు, నూలువడికి, యంత్రసహాయమున చక్కని వస్త్రములనేసి, రైళ్ళు, ఓడలు, తదితర మార్గముల దేశదేశములకు యెగుమతి చేయుదురు. తుదకవి దుకాణములను అమ్మకమునకువచ్చును. ఎవరైనను ఆవస్త్రములనుచూచి, వారివద్దనుండు కాసులకంటెను వస్త్రములవిలువయే హెచ్చని గ్రహించి వాటినికొనవలెను. వస్త్రములను తయారుచేయుటలో కాలవ్యవధియు, వేలకొలది పనివారు నియమింపబడుటయు, లక్షలకొలది పెట్టుబడితో కర్మాగారముల నిర్మించుటయు, యంత్రముల స్థాపనచేయుటయు, అందరికి బత్తెములిచ్చుటయు, సర్వమును సక్రమముగ జరుగుచున్నదా లేదా అని గమనించుటకొరకు అధికారియు గణనీయాంశములు. ఇందువలన ఆర్థికవిధాన మెంతకష్టమైనదో గ్రహింపవచ్చును.

ఆర్థికవిధానమున నాలుగు అంశము లిమిడియున్నవి. ఈ నాలుగు అంశములు పరస్పర సంబంధముగలవిగనున్నవి. అవి: (1) వస్తునిర్మాణము, (2) మార్పుకోలు, (3) విభాగము (4) వినియోగము. వస్తువులను తయారుచేయుట నిర్మాణము. నిర్మింపబడిన వస్తువులను యితర వస్తువులకు బదులుగనిచ్చుట మార్పుకోలు. ఈమార్పుకోలు వ్యాపారమూలకముగ, ద్రవ్యరూపమున, ఒక మానవుడు మరొకమానవుడితోను, ఒకదేశము మరొక దేశముతోను సాగించుచున్నది. మానవుడు తనకుకావలసిన వస్తువులనన్నిటిని తానే చేయుటలేదు కాన,కావలసిన యితరవస్తువులకు బదులు తనవస్తువుల నిచ్చుచున్నాడు. మానవుడుచేయు కృషికి యెంతద్రవ్యము లాభకరముగ పొందవచ్చునను శాస్త్రీయసూత్రములను

చర్చించునది విభాగము. మనకోర్కెలను దీర్చుకొనుటకు మనముపయోగించుద్రవ్యము వినియోగమునబడును.

ఐశ్వర్యనిర్మాణము:—

మార్చుకొనుటకు యోగ్యములైన వస్తువులను సంపాదించుటచేతను, యితరులకు సహాయముచేయుటచేతను, మానవుడు తనకోర్కెలను దీర్చికొనుచున్నాడు. వీటినే ఆశయముగగొని స్త్రీపురుషులు కృషి సల్పుచున్నారు. ఇదియే నిర్మాణము. వస్తువుల రూపుమార్చి కొత్తవిలువను కల్గించుటయే ఐశ్వర్యనిర్మాణమగును. వస్తువును మానవుడు నిర్మింపజాలడు. మనవస్త్రమే యిందులకుదాహరణము. ఇతరులకు మానవులుచేయు సహకారమువలన లాభము పొందినచో అదియు ఐశ్వర్యనిర్మాణముక్రింద పరిగణింపబడును. ఉదాహరణము. వైద్యులు, వకీళ్ళు. వస్తునిర్మాణమున వేనకువేలు ప్రజలు పనిచేసెదరు. కార్మికసంస్థలు స్థాపింపబడుచున్నవి; ప్రయాణవసతులు ఏర్పడుచున్నవి; మూలధనమపారముగ కావలెను; ప్రభుత్వము జోక్యము కలుగజేసుకొనుటయు గలదు. ఇవన్నియు వుత్పత్తియొక్క వైశాల్యమును, కాలవ్యవధియు సూచించుచున్నవి.

వస్తునిర్మాణమునకు వుపకరణములు నాలుగు:— ప్రకృతిసహాయము, కృషి లేకపని, మూలధనము, వ్యవస్థాపన. ప్రకృతి మనకెన్నో అమూల్యములగు వస్తువులను, శక్తులను ప్రసాదించుచున్నది. అడవులలో, గనులలో, పొలములలో, సముద్రములో దొరకువస్తువులు; పనిచేయుటకు, కార్మికాగారములు స్థాపించుటకు నేల, ఆవిరి, నీరు, విద్యుచ్ఛక్తి, స్వాభావికమైన వాయువులు, శీతోష్ణస్థితులు, నదులు, రేవులు, మొదలగునవి ఉదాహరణములు. ఈ సదుపాయములన్నియు ప్రజాసౌకర్యమునకు వినియోగపరచుటకు మానవుడు తనబుద్ధి బలమువలన వాటిసహాయమును పూర్తిగ ఉపయోగింపవలెను. అపుడపుడు నూతనముగ కనిపెట్టబడువస్తుసముచయమును చేయూతగగొని రెట్టింపు నుత్సాహముతో కృషిసల్పినగాని మానవుడు పొందులాభములు వృద్ధికానేరవు. ఆర్థికవిధానమీవిధముగ మారుచుండును.

ప్రకృతి ప్రసాదించుశక్తులను, వస్తువులను మానవుడు గుర్తించివాటిని వాడినగాని ఫలితమునొందలేడు. ఇట్లు చేయు పరిశ్రమ లేక కృషి, మానసికమైనను సరే శరీరసంబంధమైననుసరే - పనియగును. ఈ పని లాభము పొందు నుద్దేశముతో చేయబడును. కూలిగడించువారు మాత్రమేగాక, వ్యాపారము, ప్రజాసేవ, ఉద్యోగము, శాస్త్రపరిశోధన, విద్యాశాఖలందు పనిచేయువారు సైతము కార్మికులక్రింద పరిగణింపబడుదురు.

పనిఅనగానే పనిచేయువాడును జ్ఞాపకమువచ్చును. ఈ రెంటిని వేరుపరచజాలము. కాబట్టి కార్మికవృత్తికి సంబంధించిన విషయములను చర్చించునపుడు, కార్మికులక్షేమములను సైతము విచారింపవలసియున్నది. కాబట్టి కార్మికుల మనోవికాసమునకును, సంఘపరిస్థితులను చక్కబరచుటకును, వారి జీవితము చక్కనిమార్గముల నడుపుటకును తగుచర్య తీసుకొనవలెను. వారి పరిసరములు బాగుండవలెను. యజమానులకు పనివారికి ఐకమత్యముండవలెను. పనివారికి యెక్కువ వ్యవధియుండవలెను. అట్లున్నగాని వారు చేయుపని ఉత్కృష్టముగ నుండజాలదు.

వస్తునిర్మాణమునకు మూలధన మత్యావశ్యకము. పెట్టుబడిచేతనే మానవుడు లాభమునుపొందగలడు. మూలధనము, తోడనే మనసౌకర్యార్థము ఖర్చుపెట్టక, ఐశ్వర్యమును పెంపొందించుటకు వినియోగించుచున్నాము. ఈ కూడబెట్టబడుద్రవ్యము, బ్యాంకులు, ఆర్థికసంస్థలమూలకముగ ఆర్థికసంపత్తికి తోడ్పడుచున్నది. నూతనముగ కార్మికాగారముల స్థాపించి, యంత్రములనుగొని, కార్మికుల నియమించి, మంచి లాభములు పొందుటకు శక్తిగలధీమంతులు, బ్యాంకులకు నచ్చజెప్పి ద్రవ్యసహాయముపొందవచ్చును. సంఘము ఆర్థికముగ అభివృద్ధిపొందవలెనన్న మూలధనమును వృద్ధిచేయవలెను. ఇది ద్రవ్యమునుకూడబెట్టుటవలననే జరుగును. వ్యయముకంటె యుత్పత్తి హెచ్చుగ నుండవలెను వ్యాపారము, కార్మికసంస్థలు వృద్ధియగుటకు, త్వరితముగ, చౌకగ, వస్తువులనుపంపుటకు వసతులుండవలెను. వాయువిమానములు, ఓడలు, రైళ్ళు పేటికిసహకారులైనవి.

ఆదికాలమున మానవుడు స్వంతద్రవ్యమును వెచ్చించి, వస్తువులను తయారుచేసి, తనయూరనే అమ్ముచుండెడివాడు. ఇపుడన్ననో, వస్తునిర్మాతలు, వాటిని తమ ఉపయోగమునకుమాత్రమే గాక లోకములోని ప్రజల అందరి ఉపయోగార్థము సైతము తయారుచేసి, యితర దేశములను ఆ వస్తువులను యెగుమతిచేయుచున్నారు. అదే వస్తువులను యితరులెవరైనను తయారుచేసియున్నచో వారితో పోటీలు సల్పెదరు. ప్రజల అవసరము బట్టి వస్తువులను తయారుచేయుదురు. వేనకువేలు పనివాండ్రనియమించి, లక్షలకొలది మూలధనము ప్రోగుచేసి, కర్మాగారములస్థాపించి, యంత్రసహాయమును, ప్రకృతిసహాయమును గొన్ని పనులను నిరాటంకముగ జరుపుచున్నారు. ఇంతటి బాధ్యతనువహించుట సామాన్యముకాదు. ఇందువలన నష్టమును హానియు కలుగవచ్చును. కాబట్టి దూరదృష్టి, ధైర్యస్థైర్యములు, కుశాగ్రబుద్ధిగల వ్యవస్థాపకులే వీటిని సమర్థింపగలరు. ఈ నాలుగు ఉపకరణసహాయమును సమముగ ఉపయోగించువాడే వ్యవస్థాపకుడగును.

ప్రకృతిసహాయమును సరియైనమార్గమునపొందుట మొదటిపని. రెండవదిమానవకృషి. మానవుడు జీవింపవలెనన్న ఏదో ఒకపనిచేయవలెను. లేదా పస్తుండవలెను. కాబట్టి స్వలాభమునకైనను మానవుడు పనిచేయును. కుశాగ్రబుద్ధులగువారు, వారు చేయుపనులందు నిపుణత్వము సంపాదించి, తమ క్లిష్టమైన పనులను చేయుచు, సరియగు వేతనములను సంపాదించుచు, స్వలాభమును పొందు యెన్నికలతో, తమకును, యితరులకును కావలసిన వస్తుసామగ్రిని సృష్టించుచున్నారు. ఇట్టిపనివారికి వారిని నియమించు యజమానులకు కంట్రాక్టులుగలవు. ఈవిధముగ కార్మికసంస్థలు కార్మికులసహాయముపొందుచున్నవి. నూతన కార్మికసంస్థలస్థాపించుటకు, అదివరకే వుండువాటిని విశాలముచేయుటకు కావలసిన మూలధనము, ప్రజలచే నిలువయుంచబడి, బ్యాంకులమూలకముగ, ఆర్థికసంస్థలమూలకముగ పొందనగును ఆర్థికసంస్థలు శాశ్వతసహాయమును, బ్యాంకులు తాత్కాలికసహాయమును చేయును. ఒకవస్తువు తయారుచేయుటకు, అది అమ్ముడుబోవుటకు చాలకాలముపట్టును. అంతవరకు జీతములు, యితర ఖర్చులు బ్యాంకులిచ్చును. ప్రజలు నిలువయుంచిన ధనమునంతయు ఒక్కసారిగ బ్యాంకులనుండి తీసికొనరు కాబట్టి కొద్దిరొక్కముతో, పలుకుబడితో బ్యాంకులు నడువగలవు.

ఆధునిక కార్మికసంస్థలభావములారు:—

(1) ఆస్తులు వారివారి అధీనములోనేయుండుహక్కు. సోవియటు రష్యాలో ఆస్తిఅంతయు సంఘముది. నష్టమువచ్చినను సంఘముదే. కాబట్టి రష్యాకు యిన్సూరెన్సు సహాయమక్కరలేదు.

(2) ప్రతివాడును ఏ వస్తువునో ఒకదానినిగాని, ఆ వస్తువులో ఒకభాగముగాని తయారుచేయుటలో ప్రత్యేకపరిశ్రమవలన నైపుణ్యము సంపాదించుచున్నాడు. ఇందువలన పని విభాగింపబడి చక్కగ జరుగును.

(3) యంత్రములు విరివిగ నుపయోగింపబడుటచే, వస్తువు లోకవేతీరుగను, ఖరీదు తక్కువగను, హెచ్చుగ తయారగుటకును వసతులేర్పడుచున్నవి.

(4) ఆయా దేశములందుగల ప్రకృతిలాభములు, వ్యాపారవసతులు, శీతోష్ణస్థితుల ననుసరించి కార్మికసంస్థలేర్పడును.

(5) ఒకేవిధమగు వస్తువులను తయారుచేయు సంస్థలన్నియు, ఒకరి యాజమాన్యముక్రిందనే పరస్పరసంబంధములుగల్గి వృద్ధిపొందుట. ఇందువలన ఉత్పత్తి పెరుగును; వెలతగ్గును.

(6) వస్తువులను తయారుచేయువారే, ఆవస్తువులకు కావలసిన పరికరములను తయారుచేయుట వస్త్రములు తయారుచేయువారే పత్తిపెరుగు నేలలుగాని, పత్తినివిడదీసి, నూలువడికి, వస్త్రములు యంత్రసహాయమున నేసి, ఎగుమతివలసిన రైళ్ళు, ఓడలు మొదలగు పరికరములను స్వాధీనమునందుంచుకొనవచ్చును. హెన్రీఫోర్డు యింధుల కుదాహరణము.

ప్రతివాడును ఒక్కవస్తువు తయారుచేయునుగాన, దాని నితరులకిచ్చి వారివద్దనుండి తనకు తన కుటుంబము నకువలసిన యితరపరికరములను పొందవలెను. దీనికిగాను వ్యాపారస్థలములేర్పడెను. ఇచట సరకులు అమ్మువారు,

కొనువారు గుమిగూడి, ద్రవ్యరూపమున మార్పిళ్లు జరిగించుచున్నారు. పల్లెటూళ్లలో సంతలుయిప్పటికిని గలవు. సామానులు ఒకదేశమునుండి మరొకదేశమున కతిసులభముగపోవుటకు వీలున్నదిగాన, వ్యాపారము వృద్ధియై లోకమంతటను వ్యాపించినది. ఇందువలన వస్తువుల విలువ స్థిరస్వభావముపొందుట కవకాశము కల్గినది.

వస్తువిక్రేత ఒక్కడే ఆవస్తువును తయారుచేయలేదుగాన, అమ్మగా వచ్చినపైకమును, ఆ వస్తునిర్మాణమునకు తోడ్పడినవారందరికి క్రమముగ పంచిపెట్టవలెను. భూస్వామికి బాడుగయు, పనివానికిజీతమును, ధనసహాయముచేసినవానికి వడ్డీయు, కార్యనిర్వాహకునకు లాభమును యివ్వవలెను. లాభములు పంచిపెట్టుతీరు అందరికి నచ్చకపోవచ్చును. అందువలననే వ్యాపార ఐకమత్యసంఘములును, యజమానుల సంఘములును, మధ్యస్థసంఘములును యేర్పడినవి.

వస్తునిర్మాత తనభాగముగొని, తన కుటుంబసౌకర్యార్థము తన వసతులకును, ఆ ద్రవ్యమునంతటిని ఖర్చుపెట్టినను పెట్టవచ్చును; లేక ఒకింతకూడబెట్టినను పెట్టవచ్చును. ఈ విధముగమాత్రమే అతడు వస్తునిర్మాణపోకడను అరికట్టగలడు.


ప్రభుత్వము పన్నులు విధించి ఆర్థికవిధానమునకు తోడ్పడుచున్నది. పన్నులచే రాబడినధనము, ప్రజాసౌకర్యార్థము వినియోగింపబడుచున్నది. పోస్టాఫీసు, విద్యుచ్ఛక్తి, రోడ్లు, వంతెనలు మొదలగునవి ఉదాహరణములు. ప్రభుత్వమునకు రెండు బాధ్యతలుగలవు. (1) ప్రజల హక్కులను కాపాడుట; అందులకుగాను చట్టములనేర్పరచి, ఉద్యోగుల నియమించి, దేశమందు శాంతి నెలకొల్పుట. (2) వ్యాపారాభివృద్ధికిగాను, ధనమునకు స్థిరమైనవిలువను కల్గించుట. ఆర్థికవిధానమన నేమో వివరింపబడినది. ఆర్థికవిధానమున ప్రతిశాఖతోను యిన్సూరెన్సుకు సంబంధముకల్గియున్నది. ఈవిషయము గమనింపదగినది.

—ఆలూరు రామచంద్రయ్య, బి. ఏ.

## భీమా—రైతు.

భారతదేశపుభాగ్యము వ్యవసాయదారుని క్షేమము మీదనే ఆధారపడియున్నది. వ్యవసాయదారుని క్షేమమాలోచించినపిదపనే ఎవరిక్షేమమయినను ఆలోచించవలెను. ప్రస్తుతమున్న, భీమారేట్లు, భీమాపద్ధతులు రైతునకు లాభకరముగాలేవని చెప్పుటకు ఎడమున్నది. నా ఎఱిగినంతవఱకు నూతనముగా స్థాపింపబడిన దక్కన్ ఇన్సూరెన్సు కంపెనీలో రు 511 లకు, రు 1000 లకు ఎక్కువ మొత్తాలకు భీమాచేసికొను పద్ధతిగలదు. ఇది రైతులకు మిక్కిలి అందుబాటులో నున్నది. రైతులకు అన్నిఖర్చులుపోను నికరాదాయము బహు స్వల్పముగానే వుంటుంది. ఆ స్వల్పాదాయమయినను మోతుబరీ రైతులకేగాని, సామాన్య రైతులకులేదు. సాధారణముగా భీమాకంపెనీల దృష్టిలో కేవలము, ఉద్యోగస్థులు, ప్లీడర్లు, డాక్టర్లు, వర్తకులుమాత్రమే కనుబడుతున్నారుగాని, రైతుబొత్తిగా కనుబడుటలేదు. రైతుస్థితిగతులనుగురించి కంపెనీ డైరక్టర్లు ఏమీ ఆలోచించుటలేదు. పెద్దమొత్తానికి, భీమాచేయుటకు రైతుకు శక్తిలేదు. భీమాకంపెనీలు, ఈ విషయము గమనించి రైతునకు ప్రత్యేకసౌకర్యాలు కల్పించాలి. తక్కువ మొత్తాలకు, రు 200 లు, రు 300, రు 400, రు 500, రు 600, రు 800 లకు భీమాచేసికొన్నచో రైతునకు క్షేమకరముగా నుండును. ప్రస్తుతము రష్యావారు తమ నూతనపరిపాలనావిధానములో, కార్మికులకు కృషీవలులకు, ఏర్పరిచిన భీమాసౌకర్యములను గమనించినచో, మన భారతదేశపు భీమాకంపెనీలు తద్విషయమై సహస్రాంశములు వెనుకబడియున్నవని చెప్పకతప్పదు. మనదేశపు భీమాకంపెనీలు ఈవిషయమై తగినంతశ్రద్ధ చూపవలసియున్నది.

—వల్లభదాసు రాజగోపాలరావు, బి. ఏ.




## ఆగష్టు, ౩౩.

౨౦:—ఏలూరు. తాలూకాబోర్డునకు శ్రీ, వేగుంటపుల్లయ్యగారు తత్కాలికాధ్యక్షులుగ నియమింపబడిరి.

:—శ్రీ కందుకూరి వీరేశలింగము పంతులుగారి 14-వ వర్ధంతి.

౨౨:—తెనాలి. తాలూకాబోర్డు సమావేశము. ప్రత్యేకఆంధ్రరాష్ట్ర తీర్మానము ఆమోదింపబడుట.

౨౩:—బరంపురము. ఇండియా సెక్రటరీగారి సమక్షమున ఒరిస్సాసరిహద్దుల విషయమై బరంపురము మ్యునిసిపాలిటీ తరఫునసాక్ష్యము ఇచ్చుటకువెళ్ళి మూడు నెలలపైగా ఉండిపోవుటవలన పురపాలక సంఘాధ్యక్ష పదవిని గోలుపోయిన శ్రీ పాకనాటి నారాయణరావుగారే తిరిగి ఏకగ్రీవముగా ఉపాధ్యక్షులుగ ఎన్నుకొనబడిరి.

:—బెజవాడ. గురుమహాంతు అప్పలస్వామి పాత్రుడుగారి మరణము.

౨౪:—వాత్తేరు. ఆంధ్రవిశ్వకళా పరిషత్తు కళాశాల 5-వ హానర్సు విద్యార్థి శ్రీ దివాకర్ల వేంకటావధానిగారు అష్టావధాన మొనర్చిరి.

౨౫:—ఒరిస్సా సరిహద్దుల విషయమున పర్లాకిమిడి ఆంధ్రుల తరఫునలండను జాయింటు కమిటీ వారికి విన్నవించుటకు వెడలిన శ్రీగిడుగు సీతాపతిగారు బొంబాయిలో ఓడదిగుట.

౨౬:—ఏలూరు. ద్వితీయ పశ్చిమగోదావరిజిల్లా జమీందారీరైతు మహాసభ. శ్రీయుతకటికినేని వేంకటరామారావుగారు అధ్యక్షులు.

:—తెనాలి. సుప్రసిద్ధాంధ్ర నటులలో నొకరగు తాళ్ళూరి నరసింగరావుగారు మరణించిరి.

౨౮:—ఏలూరు. ద్వితీయ ఆంధ్రరాష్ట్ర జమీందారీ రైతుమహాజనసభ శ్రీఆచార్యగోగినేని రంగనాయకులుగారి అధ్యక్షతను జరుపబడుట. ప్రత్యేకాంధ్రరాష్ట్ర నిర్మాణమును కోరుచు తీర్మానించుట.

:—ఏలూరు. పురపాలకసంఘ సమావేశమున ప్రత్యేకాంధ్రరాష్ట్ర తీర్మానము ఏకగ్రీవముగా ఆమోదింపబడుట.

౩౦:—రంగూను. రంగూను ఆంధ్రులలో పెద్దలు, బర్మాశాసనసభ్యులు, గౌరవ మేజస్ట్రేటు కార్మిక కంట్రాక్టరు దొమ్మేటి వేంకటస్వామిగారు చనిపోయిరి.

౩౧:—జమ్షెడ్పూరు. ఆంధ్రులు ప్రత్యేకాంధ్రరాష్ట్ర నిర్మాణమునుగూర్చియు, గంజాం ఆంధ్రప్రాంతములను ఒరిస్సాలో చేర్పరాదనియు తీర్మానించిరి.

## సెప్టెంబరు, ౩౩.

౧:—సేలం. విక్టోరియా మార్కెట్టు మైదానమునందు భారతఖద్దరు స్వదేశప్రదర్శన ప్రారంభోత్సవమును బొబ్బిలిరాజాగారు జరిపిరి.

౨:—ముట్నూరు కృష్ణరావుగారు (కృష్ణాపత్రికా సంపాదకులు) వేలూరుజయిలునుండి విడుదలయి మదరాసు చేరిరి.

౪:—పూనా. శ్రీ ప్రకాశంపంతులుగారు గాంధిమహాత్ముని గలసికొని చాలసేపు వారితో సంప్రదించిరి.

:—పర్లాకిమిడి. పర్లాకిమిడి ఆంధ్రుల తరఫున లండను పోయివచ్చిన శ్రీ గిడుగు సీతాపతి గారికి గొప్పసన్మానము.

౫:—ఆంధ్రవిశ్వవిద్యాలయ సిండికేటు సమావేశమునందు ఒరిస్సారాష్ట్రమునగల కాలేజీలన్నియు ఆంధ్ర విశ్వవిద్యాలయమునందు జేర్చికొనవలెనను సూచన అంగీకరింపబడెను.

౬:—గోదావరి, కృష్ణాజిల్లాలలో కంపపైరునకు నీటి పన్నుతీసి వేయబడినట్లు ప్రభుత్వప్రకటన.

౭:—మచిలీపట్నం. చల్లపల్లిరాజాగారు బందరుకాస్త్రపాలిటను క్లబ్బునకు రూ. 5000-లు దానమిచ్చిరి.

:—ఏలూరు. పశ్చిమగోదావరిజిల్లా ఎడ్యుకేషనల్ కౌన్సిలుకు శ్రీయుతదామరాజు వేంకటరావు గారు అధ్యక్షులుగ ఎన్నుకొనబడిరి

:—తాడేపల్లిగూడెం. తాలూకా హరిజనమహాసభ కాశీనాధుని నాగేశ్వరరావు పంతులుగారి అధ్యక్షతను జరిగెను.

౯:—మద్రాసు. వెంకటగిరి క్రొత్తదివానుగా నియమింపబడిన దివాన్ బహదూర్ కె. వెంకటనారాయణ నాయడుగారి గౌరవార్థము భారతచిత్రకళా సంఘమువారు విందుగావించిరి.

౧౦:—కాకినాడ బాంబుకేసు ముద్దాయి అయిన శ్రీ భయంకరాచారి 6 మాసములనుండి పరారి అయియుండి ఖాజీపేటలో సి. ఐ. డి పోలీసు వారిచే అరెస్టుచేయబడెను.

:—జంషెడ్‌పూర్. ఎల్ టవునులో మహారాజశ్రీ నూకూరు రామారావు పంతులుగారి ఇంటిలో బ్రహ్మశ్రీ వద్దాది సీతారామాంజనేయులు గారు అష్టావధాన మొనర్చిరి.

౧౧:—కాకినాడ. తూర్పుగోదావరిజిల్లా యెడ్యుకేషనల్ కౌన్సిలు అధ్యక్షులుగా పెద్దాపురము హైస్కూలు హెడ్ మాస్టరు వి. సి. హెచ్ జాన్ బి. ఏ. యల్. టి గారు యెన్నుకొనబడిరి.

:—తాడేపల్లి గూడెము. విదేశవస్త్ర విక్రయనిరోధ ప్రచార నేరమునకు శ్రీవిఠల వీరభద్రరావు గారికి 6 మాసముల కఠినశిక్ష.

౧౨:—ఒంగోలు. ప్రొఫెసరు కె. ఆంజనేయ సిద్ధాంతి రత్నగారి సంపాదకత్వమున 'త్యాగభూమి' అను నామమున నూతనాంధ్రవారపత్రిక వెలువడెను.

౧౪:—నంద్యాల విదేశవస్త్రదు కాణములవద్ద పికెటింగు చేయుచుండిన స్వామి నారాయణానందుగారు అరెస్టుచేయబడిరి.

౧౫:—వేలూరు. డాక్టరు పట్టాభిసీతారామయ్యగారి విడుదల.

:—బెజవాడ. కృష్ణాజిల్లా బోర్డులో ప్రత్యేకాంధ్ర రాష్ట్ర తీర్మానము ఆమోదింపబడెను.

:—గుంటూరు. శ్రీనడింపల్లి వేంకటలక్ష్మీ నరసింహారావు పంతులుగారి అధ్యక్షతను జరిగిన పురపాలక సంఘసభలో ప్రత్యేకాంధ్రరాష్ట్ర తీర్మానము ఆమోదింపబడెను.

౧౬:—ఏలూరు. శ్రీమతి ముళ్ళపూడి చుక్కమ్మ, సత్తిరాజు రామమూర్తిగారు, వారిభార్య బహిష్కార కరపత్రములను పంచిపెట్టుచుండగా అరెస్టుచేయబడుట.



# సంపాదకీయ సమాలోచన

**ఆంధ్రరాష్ట్రనిర్మాణము: రాయలసీమ:—**

మదనపల్లి వాస్తవ్యులును, ఆంధ్రరాష్ట్ర నిర్మాణవిషయమున శ్రద్ధపెట్టుచున్న రాయలసీమ నాయకులలో నొకరును అగు శ్రీయుత పి. యస్. వాసుదేవరావు(ఎం.ఏ) గారు పుంగనూరు పౌరుల బహిరంగసభలో ప్రత్యేకాంధ్రరాష్ట్రావశ్యకతనుగురించి విపులముగ నుపన్యసించుచు నిట్లు చెప్పిరి: "ప్రత్యేకాంధ్రరాష్ట్రమునకుగల ఆక్షేపణలు అంత గణనీయములుకావు. రాయలసీమవారికిని, సర్కారులవారికిని ఎన్నియాంతరంగిక భేదములున్నను రాష్ట్రముపట్లమాత్రము ఏకీభవించి యాందోళన చేయవలయును" ఈ హెచ్చరికకు పుంగనూరు పురప్రముఖులు సమాధానమిచ్చుచు ఆంధ్రరాష్ట్రనిర్మాణముపట్ల సుముఖతను చూపిరి. దీనినిబట్టి తగు ప్రచారముసల్పుచో రాయలసీమవారుకూడ ఆంధ్రరాష్ట్రనిర్మాణమునకై సర్కారు ఆంధ్రులతో కూడిరాగలరని సులభముగ నిర్ణయింపవచ్చును. బాధ్యతగల నాయకులు పూని రాయలసీమయందు సంచారముసల్పి అర్హమగు ప్రచారముగావించి అచటి ఆంధ్రుల మనములందుగల అనుమానమేఘములను దవ్వుగజోపుట అత్యవసరకర్తవ్యము.

**శ్రీ వేంకటగిరి కుమారరాజావారు:**

**ఆంధ్రరాష్ట్రము.**

శ్రీ బొబ్బిలిరాజావారు ప్రాతికూల్యము వహించుటతో, వారు నాయకులైన జస్టిసు పక్షమునందలి ఇతర ఆంధ్రసభ్యులుకూడ ఆంధ్రరాష్ట్రమువిషయమై ప్రతికూలముగా నుందురని భయపడితిమి. ఈ భయమునకు కారణములేదని చెప్పగలుగుటకు ఆనందమగుచున్నది. జస్టిసుపక్షప్రముఖులలో నొకరగు శ్రీ వేంకటగిరి కుమారరాజాగారు మొన్న ఆంధ్రరాష్ట్రవిషయమై ఇట్లు చెప్పిరి. "ఆంధ్రప్రముఖులు వెంటనే సమావేశమై ఆంధ్రరాష్ట్రమునుగూర్చి చర్చించి అనుకూలనిర్ణయముగావించి దానిని జాయింటుకమిటీవారికి తెలుపుటభావ్యము. ఇపుడు దీనివిషయమై శ్రద్ధపెట్టనిచో ఈప్రశ్నను చర్చించుటకు అమూల్యావకాశము తొలగును." లండనునందు మొన్నను ఆంధ్రసభ్యులు రాయబారమునకు వెడలినపుడు శ్రీ రాజావారు లండనునందుండియు అనారోగ్యకారణమున ఆంధ్ర రాయబారవర్గమువారితో చేతులుకలిపి కృషిసల్పజాలకపోయిరి. దేశమునకు తిరిగివచ్చినపిమ్మటనైనను శ్రీ వారు తమదృష్టిని ఆంధ్రరాష్ట్ర నిర్మాణ విషయమై ప్రసరింపజేయుట కొంతవఱకు మన యదృష్టమే. నెల్లూరు పట్టణమున కూడునని ప్రచురింపబడిన అవసరాంధ్రమహా సభ శ్రీ జోగయ్య పంతులుగారి ఫర్మానావలన వాయిదాపడినది. వాయిదాపడియు చాలరోజులయినది. ఆసభను కూర్చు ప్రయత్నములిపుడైనను చేయబడుచున్నట్లు వినము. శ్రీ వేంకటగిరి కుమారరాజావారి హెచ్చరిక ఆలించినపిమ్మటనైన ఆంధ్రులు సభాసమావేశము విషయమై శ్రద్ధవహింపక అలసత్వమునను౦డుచో క్షమింపరాని అపరాధము గావించినవారగుదురు. అనుకున్న సభకు వాయిదా వేయుచు తాఖీదుపంపిన శ్రీ జోగయ్య పంతులుగారిపై ఇపుడు సభకూడు

నటులు గావింపవలసిన బాధ్యత హెచ్చుగ నిలచియున్నది. ఆంధ్రసమస్య విషయమున లండను గూడబోవుటకు వెనుకాడకుండిన శ్రీ జోగయ్యపంతులుగారి విషయమున తమ బాధ్యతను గుర్తించి మెలంగెదరని నమ్ముచున్నాము.

రాజమండ్రి కళాశాల: స్థలసంకోచము :—

ప్రపంచావృతమైన ఆర్థిక మాంద్యము వలన ఇతర దేశములందువలెనే ఆంధ్ర దేశమునందును కళాశాల విద్యార్థుల సంఖ్యలో తగ్గుదల చూపట్టెను. పలువత్సరములుగ రాజమహేంద్రవర కళాశాలను స్థలసంకోచ సమస్య పీడించుచున్నది. పలు కళాశాలలలో విద్యార్థుల సంఖ్యలో తగ్గుదల చూపట్టిన ఈ వత్సరమునగూడ రాజమండ్రి కళాశాలకు స్థలసంకోచపీడ వదలలేదని కళాశాల నివేదిక తెలుపుచున్నది. దీనిచే కళాశాలను విశాలపఱుపవలసిన అవసరము ఎంత అత్యవసరమైనదో సువిదితమగుచున్నది. ఈ కళాశాలను ఎత్తివేయుటకే లోగడ ప్రయత్నములు సాగినవి ఆగండము మెట్లో తప్పినది. కళాశాలను నిలుపుకొనుటకు తరుణమున ఆంధ్రులు తగిన ఆందోళనము జరిపిరి. కృతకృత్యులైరి. నిలుపుకొనిన కళాశాలవలన పూర్తి ఉపయోగమును పొందవలెననిన దానికి ఇప్పట్టునగల స్థల సంకోచపీడను సత్వరముగ తొలగించుకొనవలెను. శాసనసభయందలి ఆంధ్రసభ్యులు, అందు ముఖ్యముగ తూర్పుగోదావరి మండల ప్రతినిధులు ప్రత్యేకశ్రద్ధను చూపవలసియున్నది.

ఆంధ్ర విశ్వవిద్యాలయములో
అనాంధ్రము ఘనీభవించుచున్నది:—

ఆంధ్ర విశ్వవిద్యాలయము ఏర్పడిన పిమ్మట ఉన్నతవిద్య ఆంధ్రభాషలో గఱుపబడునని ఉవ్విళ్లూరిన వారుగలరు. ఆఉవ్విళ్లూరుట చందమామను ఘటికలగుట ఆంధ్ర విశ్వవిద్యాలయ మేర్పడిన కొలదిగడియలలోనే జరిగెను. ప్రాచ్యభాషా బిరుద పరీక్షలలో మాత్రము ఆంధ్రమునకు ప్రాధాన్యమిచ్చుచు నొకశాఖను విశ్వవిద్యాలయమువారు ఏర్పఱచిరి. ఆ ఏర్పాటును సయితము ఇపుడు విచ్ఛేదించుటకు ప్రయత్నములు సాగుచున్నవి. ఆంధ్రసాహిత్య పరిషత్తును స్థాపించి ఆంధ్రభాషకు మహోపకారము గావించిన శ్రీజయంతి రామయ్యపంతులు గారు ఈ ప్రయత్నమున చేతులు గలుపుటను వినుటకు వింతగ నున్నది. ఉత్తర రామచరితమును ఆంధ్రీకరించినపిమ్మట పంతులుగారికి గీర్వాణముపై క్రొత్త మోజు కుదిరిన దేమో! ఆంధ్రవిశ్వవిద్యాలయము సామాన్య విద్యావిధానమున ఆంధ్రభాష ప్రాధాన్యమును అంగీకరింపకున్నను ప్రాచ్య పరీక్షలలో నొకశాఖలోనైన ఇంతవఱకు కొంత ప్రాధాన్యమిచ్చి ఇపుడు దానినికూడ తొలగింప తలపెట్టి తల్లికిక్కొట్టరా వసంతము అను మోటు సామెతను జ్ఞప్తికి తెచ్చుచున్నది. ఆంధ్రవిశ్వవిద్యాలయాభిదానము 'నేతిబీరకాయయు బోలె నయదార్థగాధదాల్చ చూచుట పాడిగాదని విశ్వవిద్యాలయాధికారులు గుర్తించుట లెస్స మదరాసు విశ్వవిద్యాలయము తెనుగుభాషయెడ సవతితల్లి ప్రేమనైన చూపుచున్నది. ఆంధ్ర విశ్వవిద్యాలయము ఆమాత్రమైన చూపుట లేదని వ్రాయవలసి వచ్చినందుకు విచారమగుచున్నది. లోగడ ఆంధ్ర విశ్వవిద్యాలయమువారు ఆంధ్రమున కొన్ని తాళపత్ర గ్రంథములను సేకరించియున్నారు. వాని పరిరక్షణమునకు ప్రత్యేకమొక ఉద్యోగిని నియమించుపాటి ఆంధ్రాభిమానమునకైన ఆంధ్రవిశ్వవిద్యాలయము

నోచుకొనదని తెలియుచున్నది. ఏమనగలము ?

**ఆంధ్రదేశము: దేశీయపరిశ్రమలు:—**

శ్రీ దిగుమర్తి రామారావుగారు ఇట్లు వ్రాయుచున్నారు: "ఇప్పుడు మన దేశములో స్వదేశీ ప్రచారము బాగాజరుగుచున్నది. సాధారణముగా రోజువాడుకొనే స్టేషనరీ సామానులు, టాయిలెటు సరుకులు మొదలగునవి హిందూదేశమునందే తయారగుచున్నవి. కాని అదేమి ఆశ్చర్యమోకాని ఇన్నిసరకులలోను ఆంధ్రదేశములో తయారైంది ఒకటీ కనిపించదు. మనదురదృష్టం ఏమిటోకాని మనకుచెప్పుకోదగ్గ పరిశ్రమ ఒకటీలేదు. రాజమండ్రీపేపరు మిల్లేకాదు, బెజవాడ బట్టలమిల్లు, బందరు పంచదార మిల్లు, రాజమండ్రి సబ్బుపరిశ్రమ అన్నీ కూడ ఒకటేవిషాదమైనకథ చెపుతాయి. ఇవన్నీ నాణ్యమైనసరకు చవుకధరలో తయారుచేసినవే వీటిలో బెజవాడ బట్టలమిల్లు, రాజమండ్రి పేపరుమిల్లు ఆంధ్రుల చెయిదాటి వెళ్లిపోయినవి. మిగిలినవైనా మనకట్టే ఉపకరింపలేదు. ఇవికాక కెమికల్ వర్కున్సు, టాయిలెటువర్కున్సు దేశంలో అమితంగా బయలుదేరుతున్నాయి కాని ఆంధ్ర రాష్ట్రంమాత్రం ఈ విషయంలో బొత్తిగా వెనకబడి పోయింది. అంటే ప్రతిచిన్నవస్తువుకీ బొంబాయి, కలకత్తాలమీద ఆధార పడడమే కాకుండా ఆవస్తువు విలువకంటె మూడునాలుగు రెట్లు అధికముగానే డబ్బు కూడా వాళ్లకి పంపేస్తున్నామన్నమాట. ఇదే విధంగా ఒక్కటైనా ఫిలుముస్టూడియో ఆంధ్రదేశములో లేకపోవడాన్ని తెలుగుఫిలుము తయారైనపుడల్లా అమితంగా డబ్బు ఆయాప్రాంతాల ఫిలుముస్టూడియో స్థాపకులకు పోతుందన్నమాట." పరిశ్రమల విషయమున ఆంధ్రులెంతటి శోచనీయస్థితి యందున్నారో పైపంక్తులు విశదము చేయుచున్నవి. ఇకనైన మననాయకులు మేల్కొని ఆంధ్రపరిశ్రమల స్థాపనమునకు, క్రమనిర్వహణమునకు పూనుకొందురు గాక!

**రాష్ట్రేతరాంధ్రులు: ఆంధ్రభాషాసేవ:—**

రాష్ట్రేతరాంధ్రులలో ఖరగపురమున వలసనెలకొననివారు ఆంధ్రభాషాసేవ చేయుటలో ఆదర్శప్రాయులై యున్నారు. మూడు సంవత్సరములు 'రాష్ట్రేతరాంధ్రులు' అను నామమున ఒకమాసపత్రికను నడపి రాష్ట్రేతరాంధ్రులలో ఐక్యతను పెంపొందించిరి. కారణాంతరములచే ఆపత్రిక ఇపుడు నిలచిపోయినది. ప్రస్తుతము ఖరగపురమున శ్రీయుత దువ్వూరి వేంకట నారాయణగారి ప్రోత్సాహమువలన ఆధునికాంధ్రకవివిరచిత అముద్రితాంధ్ర గ్రంథములను ప్రచురించు సంకల్పముతో ఆంధ్రగ్రంథమాలయను సంస్థను స్థాపించిరి. ఉదరపోషణార్థము దేశమును విడచినను భాషను మఱువనొల్లని ఈ ఉచితజ్ఞుల ఈపవిత్రప్రయత్నము జయమునందుగాకయని మనఃపూర్వకముగ గోరెదము.



## నకలు మందులనుచూచి మోసపోకుడు!!!



# అమృతాంజనము.

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

అన్ని చోట్లయందును [illegible] సీసాలు వెలబోవుచున్నవి.


[illegible] ఏజెంట్లు:

[illegible] మదరాసు.

## అమృతాంజనము డిపో

మదరాసు. బొంబాయి. కలకత్తా.



If your Children
suffer from
LIVER & SPLEEN COMPLAINTS
start giving them to-day

JAMMI VENKATARAMANAYYA'S

FAMOUS LIVER & SPLEEN SPECIFICS

8 SALAI STREET
MYLAPORE
MADRAS